


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 1 డిసెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 41

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం శుద్ధ ఏకాదశి మ.2.18, రేవతి రా.7.49, వర్జ్యం ఉ.8.24 నుంచి 9.55 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.10 నుంచి 12.54 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

## అంగారకుడి తరహా వాతావరణంలోనూ
# డ్రోన్లను ఎగరేశారు

- యువత శక్తిపై మోడీ ప్రశంసలు ● పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్ 2 గుర్తుకొచ్చిందని వెల్లడి ● హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం ● 'ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది' ● మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

వివరాలు-6లో

అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు.



## నేటి నుంచి పార్లమెంటు శీతాకాల
# సమావేశాలు




6లో

- సర్, ఢిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్ ● దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీ వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ నిలదీత

## తెలుగు తమ్ముళ్లకు
# సీఎం కీలక ఆదేశాలు

- పేదల సేవే ప్రధాన ధ్యేయం ● టెలీకాన్ఫరెన్స్‌లో పలు సూచనలు ● నేడు ఏలూరులో ఫించన్ల పంపిణీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రజల మధ్య మరింత చురుకుగా వ్యవహరించాలని, పేదల సేవను రాజకీయ జీవితంలో అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలతో నేరుగా సంభాషించే ధోరణి అలవరచుకోవాలని, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అవసరాలు, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని సూచించారు. ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే వారికి నిజమైన ఉపశమనాన్ని అందించగలమని, మంచి ప్రజానాయకులుగా ఎదగగలమని ఆయన పేర్కొన్నారు.



2లో

## సీఎం మార్పు లేనట్టే
# కలిసిపోయిన నేతలు



6లో

కర్ణాటక రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న అస్థిరతకు ఎట్టకేలకు విరామం లభించింది. సీఎం మార్పు ఊహాగానాలు, అంతర్గత విభేదాల ప్రచారంతో వేడెక్కిన వాతావరణాన్ని చల్లార్చుతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య జరిగిన బ్రేక్ఫాస్ట్ భేటీ రాజకీయ వర్గాల్లో కీలక చర్చకు దారి తీసింది. బెంగళూరులో చోటు చేసుకున్న ఈ భేటీ అనంతరం ఇద్దరు నేతలు మీడియా ముందుకు రావడం, తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 2080కల్లా భారత్‌లో జనాభా
# పెరుగుదల ఆగిపోద్ది

- 190 కోట్లకు మించి జనాభా పెరగకపోవచ్చు
- గత రెండు దశాబ్దాలుగా సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం ● ప్రస్తుతం సగటు సంతానోత్పత్తి రేటు 1.9 : ఐఏఎస్‌పీ సర్వే



6లో

భారత్లో జనాభా పెరుగుదల క్రమంపై కీలక అప్డేట్ వచ్చింది. 2080 సంవత్సరం నాటికి 180 కోట్ల నుంచి 190 కోట్ల రేంజులో దేశ జనాభా స్థిరీకరణ జరగొచ్చు. ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు.

## దిత్వా తుఫాను పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

- అధికారులతో అత్యవసర సమావేశం
- హోంమంత్రి అనిత ఆదేశాలు



2లో

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉన్న దిత్వా తుపాను నేపథ్యంలో అన్ని శాఖలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలోని ఆర్ టీ జీఎస్ స్టేట్ సెంటర్‌లో ఆదివారం ఆమె అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు.

## హెచ్ఐవీ నియంత్రణలో
# ఏపీ ప్రథమ స్థానం


- గణనీయంగా తగ్గుతున్న పాజిటివ్ రేటు ● ప్రభుత్వ పర్యవేక్షణ, క్రమబద్ధమైన పరీక్షలు, సమయానుకూల చికిత్స ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హెచ్ఐవీ నియంత్రణలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (న్యాకో) నిర్ణయించిన ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. 2015-16లో రాష్ట్రంలో సాధారణ జనాభాలో హెచ్ఐవీ పాజిటివిటీ రేటు 2.34 శాతంగా ఉండగా, ప్రభుత్వం తీసుకున్న చొరవ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, సురక్షిత సంబంధాల ప్రోత్సాహం, వైద్య సేవల విస్తరణ కారణంగా 2024-25 నాటికి ఈ రేటు 0.58 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.



2లో

## అంతా ఇంతే!




ఇందిరమ్మ చీరేమో...

## దేశవ్యాప్తంగా స్లీపర్ బస్సుల
# భద్రతపై కీలక ఆదేశాలు

- ఆ బస్సులను నిలిపివేయండి ● జరిగిన ప్రమాదాల నేపథ్యంలో నిర్ణయం ● ఏపీలో 361 కేసులు నమోదు, 40 బస్‌ల స్వాధీనం



2లో

దేశంలో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు, ముఖ్యంగా ప్రైవేటు స్లీపర్ కోచ్‌లలో ప్రయాణికులు సజీవదహనం అవుతున్న ఘటనలు జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను తీవ్రంగా కలవరపరిచాయి. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కమిషన్ అత్యవసర ఆదేశాలు జారీ చేస్తూ, నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులను వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేసింది.

## ఏపీలో సినిమా, పర్యాటక రంగాల
# అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి

- నేడు, రేపు ముంబయిలో జరిగే 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో పాల్గొననున్న మంత్రి ● ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై కీలకోపన్యాసం చేసి పెట్టుబడులను ఆహ్వానించనున్న మంత్రి కందుల దుర్గేష్



వివరాలు-2లో

ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా "ది ఏఐ ఎరా బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్" థీమ్ తో డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో జరగనున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ - 2025' లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరారు.

## సర్ గడువు పెంపు



6లో

- వారం పాటు పొడిగిస్తూ ఈసీ ప్రకటన ● తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ ● ఈ నెల 11 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన ఈసీ

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వారం పాటు కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది.



"ఎవరూ చూడని క్షణాల్లో విజయం నిశ్శబ్దంగా పెరుగుతుంది."
- అమిత్ శర్మ



"మీరు మీ జీవితాన్ని మార్చుకోవాలనుకుంటే, మీ ఆలోచనలను మార్చుకోవడం ద్వారా ప్రారంభించండి."
- రోహిత్ వర్మ




"దయ అనేది నిశ్శబ్దం కూడా అర్థం చేసుకునే భాష."
- ప్రియా సింగ్



# తెలుగు తమ్ముళ్లకు సీఎం కీలక ఆదేశాలు

**● పేదల సేవే ప్రధాన ధ్యేయం ● టెలీకాన్ఫరెన్స్‌లో పలు సూచనలు**

**● నేడు ఏలూరులో ఫించన్ల పంపిణీ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రజల మధ్య మరింత చురుకుగా వ్యవహరించాలని, పేదల సేవను రాజకీయ జీవితంలో అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబు మాట్లాడుతూ**

పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలతో నేరుగా సంభాషించే ధోరణి అలవరచుకోవాలని, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అవసరాలు, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని సూచించారు. ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే వారికి నిజమైన ఉపశమనాన్ని అందించగలమని, మంచి ప్రజానాయకులుగా ఎదగగలమని ఆయన పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత గౌరవంతో నిర్వహించాలని, ప్రతి నాయకుడు తప్పనిసరిగా పాల్గొనాలని స్పష్టం చేశారు. "పింఛను అందుకోవడానికి ఎదురుచూస్తున్న వృద్ధులు, వికలాంగులు, అతి పేదలువారి కోసం ఇది అత్యంత ముఖ్యమైన రోజు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సేవకే సంకేతం. ఇది రాజకీయ ప్రదర్శన కాదు, మన హృదయపూర్వక సేవ" అని అన్నారు. పింఛన్ల పంపిణీలో నాయకులు స్థానిక ప్రజలను ప్రోత్సహించాలి, సమస్యలను విని వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సరిగా అవగాహన కల్పించడంలో పార్టీ శ్రేణులు ముందుండాలని ఆయన సూచించారు.

**ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు సోమవారం పర్యటన**

సీఎం చంద్రబాబు నాయుడు రేపు (సోమవారం) ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునే వీలుంది. తదుపరి, గొల్లగూడెంలోనే పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యక్రమాల అమలు, శ్రేణుల బాధ్యతలు వంటి వివిధ అంశాలపై ఆయన సూచనలు ఇవ్వనున్నారు. కార్యకర్తలతో ముఖాముఖి చర్చల్లో స్థానిక అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు పరిస్థితులపై విశదీకరించనున్నారు.

## ఏపీలో సినిమా, పర్యాటక రంగాల
# అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి

**● నేడు, రేపు ముంబయిలో జరిగే 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025'లో పాల్గొననున్న మంత్రి ● ఫిల్మ్, టూరిజం రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై కీలకోపన్యాసం చేసి పెట్టుబడులను ఆహ్వానించనున్న మంత్రి కందుల దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌ను సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా "ది ఏఐ ఎరా %-% బ్రిడ్జింగ్ క్రియేటివిటీ అండ్ కామర్స్" థీమ్ తో డిసెంబర్ 1, 2 తేదీల్లో ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హొటల్ లో జరగనున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ – 2025' లో పాల్గొనేందుకు ఆయన ఆదివారం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ)సభ్యులు, దేశ విదేశాలకు చెందిన మీడియా, ఎంటర్టైన్మెంట్ రంగ ప్రముఖులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్ లో ఏపీలో సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ' గురించి మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు మరియు పోస్ట్-ప్రొడక్షన్ యూనిట్ల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపి పెట్టుబడిదారులను ఆహ్వానించనున్నారు. అంతేగాక పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు,రాయితీలను వివరించి వారికి భరోసా కల్పించనున్నారు. సినిమాల ద్వారా పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయవచ్చో మంత్రి దుర్గేష్ ప్రసంగించనున్నారు.

ఏపీలోని చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను వెండితెరపై చూపించడం ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తేవచ్చని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భారతీయ మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ రంగాన్ని %వి%100 బిలియన్ల స్థాయికి చేర్చడంలో ఏపీ తన వంతు సహకారం అందిస్తుందని, రాష్ట్రాన్ని సృజనాత్మక రంగానికి కేంద్రంగా మారుస్తూ 'ఆంధ్రా వ్యాలీ' గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# దేశవ్యాప్తంగా స్లీపర్ బస్సుల భద్రతపై కీలక ఆదేశాలు

**● ఆ బస్సులను నిలిపివేయండి ● జరిగిన ప్రమాదాల నేపథ్యంలో నిర్ణయం**

**● ఏపీలో 361 కేసులు నమోదు, 40 బస్‌ల స్వాధీనం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు, ముఖ్యంగా ప్రైవేటు స్లీపర్ కోచ్‌లలో ప్రయాణికులు సజీవదహనం అవుతున్న ఘటనలు జాతీయ మానవ హక్కుల కమిషన్ (%చీఎ=జ%)ను తీవ్రంగా కలవరపరిచాయి. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కమిషన్ అత్యవసర ఆదేశాలు జారీ చేస్తూ, నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులను వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేసింది.

**తాజా ఘోర ప్రమాదాల నేపథ్యం**

తెలంగాణలో పత్తంజెర వద్ద జరిగిన భయంకర ప్రమాదంలో స్లీపర్ బస్సు లారీని ఢీకొనడంతో మంటల్లో చిక్కుకుని 12 మంది ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. డ్రైవర్ బయటపడగలిగినా, బెర్త్ కంపార్ట్‌మెంట్‌లో చిక్కుకున్న ప్రయాణికులకు బయటపడే అవకాశం లేకపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లా మూడుకూరు వద్ద జరిగిన ప్రమాదంలో బస్సు మంటల్లో ఆవిరైపోవడంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్ర మాలేగావ్ ప్రమాదంలో 25 మంది వరకు మృతి, రాజస్థాన్ బీల్‌వారాలో 12 మంది సజీవదహనం వంటి ఘటనలు దేశాన్ని కుదిపేశాయి. ఈ ప్రమాదాల్లో చాలావరకు స్లీపర్ బస్సులే ఉండటం గమనార్హం.

**స్లీపర్ బస్సుల డిజైన్‌లో తీవ్ర లోపాలు**

ఎన్‌హెచ్ఆర్సీ దృష్టికి వచ్చిన పిటిషన్‌లో చాలా ప్రైవేట్ స్లీపర్ బస్సుల రూపకల్పన ప్రమాదకరం అని పేర్కొన్నారు. డ్రైవర్ కేబిన్‌ను ప్రయాణికుల విభాగం నుంచి పూర్తిగా వేరుచేయడం, పూర్తిగా మూసిన కంపార్ట్‌మెంట్‌లు, అత్యవసర ద్వారాలు లేకపోవడం, పనిచేయని ఎమర్జెన్సీ సదుపాయాలు ప్రమాదాలను మరింత ప్రాణాంతకంగా మారుస్తున్నాయని నివేదించారు. ఈ లోపాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం "జీవించే హక్కు"ను ఉల్లంఘిస్తున్నాయని పిటిషనర్ స్పష్టం చేశారు.

**కమిషన్ చేపట్టిన విచారణ**

మానవ హక్కుల రక్షణ చట్టం%-%1993 సెక్షన్ 12 ప్రకారం సభ్యుడు ప్రియాంక్ కనూంగో నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది. రాష్ట్రాల నుంచి పూర్తి వివరాలు, ట్రాన్స్‌పోర్ట్ శాఖల ఫిట్‌నెస్ జారీ విధానం, ప్రయివేటు బస్సుల భద్రతా ప్రమాణాల అమలు వంటి అంశాలపై నివేదికలను కమిషన్ కోరింది.

**రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్ హెచ్ ఆర్ సీ ఆదేశాలు**

ఎన్‌హెచ్ఆర్సీ అన్ని రాష్ట్రాలకు నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులను తక్షణమే రోడ్ల నుంచి తొలగించాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఎలా జారీ అవుతున్నాయో పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆదేశించింది. భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేయాలని, మరణాలకు కారణమైన నిర్లక్ష్యంపై సంబంధిత ట్రావెల్స్ యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచించింది.

**ప్రజల నుంచి హర్షం**

దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎన్‌హెచ్ఆర్సీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రయాణికులు, ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు కఠినంగా అమలు చేస్తే భవిష్యత్తులో ఇటువంటి విషాదాలు నివారించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**ఏపీలోని పరిస్థితులు**

ఆంధ్రప్రదేశ్‌లో స్లీపర్ బస్సులు పూర్తిగా ఆపలేదు. కానీ నిబంధనలు ఉల్లంఘిస్తున్న, భద్రతా ప్రమాణాలు పాటించని స్లీపర్ బస్సులను మాత్రం ఆపుతున్నారు / సీజ్ చేస్తున్నారు.

**ఏపీ పరిస్థితి క్లియర్‌గా ఇలా ఉంది :**

ప్రభుత్వం లేదా %=గూ% ఎక్కడా "స్లీపర్ బస్సులపై సంపూర్ణ నిషేధం" జారీ చేసినట్లు అధికారిక ఆర్డర్ లేదు. అంటే అన్ని స్లీపర్ బస్సులను ఒకేసారి ఆపలేదు. నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను మాత్రమే ఆపుతున్నారు. కర్నూలు, ప్రకాశం జిల్లాలలో జరిగిన ఘోర ప్రమాదాల తర్వాత ఏపీ ట్రాన్స్‌పోర్ట్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా భారీ సేఫ్టీ డ్రైవ్ ప్రారంభించింది.

**ఈ డ్రైవ్‌లో:**

361 కేసులు నమోదు
40 ప్రైవేట్ బస్సులను సీజ్
ముఖ్యంగా అనుమతి లేకుండా సీటింగ్ నుంచి స్లీపర్‌గా మార్చిన బస్సులు
ఫిట్‌నెస్ లేని బస్సులు
ఫైర్ సేఫ్టీ లేకపోవడం
ఎమర్జెన్సీ ఎగ్జిట్లు లేకపోవడం
లాంటివి ఉన్న బస్సులను తక్షణమే రోడ్డు మీద నుంచి తొలగించారు.
కేవలం నిబంధనలు పాటించని బస్సులు మాత్రమే నిలిపివేశారు.
సర్టిఫైడ్‌గా, రూల్స్ పాటిస్తూ నడిచే స్లీపర్ బస్సులు మాత్రం ఇంకా నడుస్తున్నాయి.

**ఎన్ హెచ్ ఆర్ సీ ఆదేశాలు**


జాతీయ మానవ హక్కుల కమిషన్ తాజాగా రాష్ట్రాలకు ఇచ్చిన ఆదేశాలు:
నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులను తక్షణమే నిలిపివేయాలి భద్రతా ప్రమాణాలు తప్పనిసరి
ఫిట్‌నెస్, మార్పులు, ఎమర్జెన్సీ సేఫ్టీ పూర్తిగా చెక్ చేయాలి కానీ ఇది దేశవ్యాప్త మార్గదర్శకం మాత్రమే, అమలు అక్కడి పరిస్థితులను బట్టి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటున్నాయి.

# హెచ్‌ఐవీ నియంత్రణలో ఏపీ ప్రథమ స్థానం

**● గణనీయంగా తగ్గుతున్న పాజిటివ్ రేటు ● ప్రభుత్వ పర్యవేక్షణ, క్రమబద్ధమైన పరీక్షలు, సమయానుకూల చికిత్స ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హెచ్‌ఐవీ నియంత్రణలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (న్యాకో) నిర్ణయించిన ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. 2015-16లో రాష్ట్రంలో సాధారణ జనాభాలో హెచ్‌ఐవీ పాజిటివిటీ రేటు 2.34 శాతంగా ఉండగా, ప్రభుత్వం తీసుకున్న చొరవ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, సురక్షిత సంబంధాల ప్రోత్సాహం, వైద్య సేవల విస్తరణ కారణంగా 2024-25 నాటికి ఈ రేటు 0.58 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. హెచ్‌ఐవీ సంబంధిత మరణాలు కూడా 2010తో పోల్చితే 88.72 శాతం తగ్గినట్లు న్యాకో తాజా అంచనాలు వెల్లడించాయని తెలిపారు. గర్భిణీ స్త్రీల్లో హెచ్‌ఐవీ పాజిటివిటీ రేటు 2015-16లో 0.10 శాతం ఉండగా, ప్రభుత్వ పర్యవేక్షణ, క్రమబద్ధమైన పరీక్షలు, సమయానుకూల చికిత్స కారణంగా ఇది 2024-25లో 0.04 శాతానికి పడిపోయిందని మంత్రి వివరించారు. 2015-16లో 24,957 కొత్త కేసులు నమోదవగా, 2024-25లో ఈ సంఖ్య 13,383 కు తగ్గిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరగడం, ఉచిత మందుల పంపిణీ, వైద్య పర్యవేక్షణ, కౌన్సెలింగ్ సేవలు అందించడం వంటి చర్యలు ఈ తగ్గుదలకు ప్రధాన కారణమన్నారు.

దేశవ్యాప్తంగా హెచ్‌ఐవీ కేసుల సంఖ్యలో మహారాష్ట్ర తర్వాత రెండోస్థానంలో ఉన్నప్పటికీ, కొత్త కేసుల పెరుగుదలను అరికట్టడంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ఫలితాలు సాధించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 42,008 మంది హెచ్‌ఐవీ బాధితులు ప్రభుత్వ పింఛన్లు పొందుతున్నారని, మరికొందరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధనలో కూడా రాష్ట్రం ముందంజలో ఉందని పేర్కొన్నారు. బాధితుల గుర్తింపులో 86 శాతం, వారికి మందులు అందించడంలో 87 శాతం, వైరల్ లోడ్ తగ్గుదలలో 95 శాతం సాధించడం రాష్ట్రం సాధించిన ప్రధాన విజయమని మంత్రి వివరించారు. హెచ్‌ఐవీ పేషెంట్ల చికిత్సపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఒక్కొక్కరిపై సగటున రూ.35 వేల నుంచి రూ.40 వేల వరకు వ్యయం చేస్తోందని తెలిపారు. కేంద్రంలోని న్యాకో ద్వారా ఉచితంగా అందే యాంటీ రిట్రోవైరల్ థెరపీ మందులు, వైరల్ లోడ్ పరీక్షలు, వైద్య పర్యవేక్షణ, కౌన్సెలింగ్ సేవలు%ఖశ్రీశ్రీ% కలిసి ప్రతినెలా ఒక్కో రోగిపై సుమారు రూ.3,000 నుండి రూ.3,500 వరకు ఖర్చు అవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 59 కేంద్రాల ద్వారా ప్రస్తుతం 2,38,760 మంది హెచ్‌ఐవీ బాధితులు ప్రతినెలా ఉచిత మందులు పొందుతున్నారని వివరించారు. 2004లో గుంటూరులో నమోదైన తొలి హెచ్‌ఐవీ కేసు వ్యక్తి, క్రమం తప్పకుండా మందులు వాడుతూ ఇప్పటికీ ఆరోగ్యంగా ఉన్నారు అని మంత్రి ఉదాహరణగా చెప్పారు. హైరిస్క్ గ్రూపుల్లో ఉన్న వ్యక్తులకు అవగాహన, కౌన్సెలింగ్, స్థిరమైన పర్యవేక్షణ అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 13 'సంపూర్ణ సురక్ష కేంద్రాలు'



పైలట్ ప్రాజెక్టుగా నడుస్తున్నాయని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 35 వేల మందికి పరీక్షలు, సేవలు అందించాయని చెప్పారు. సెక్సువల్ హైరిస్క్ గ్రూపులు, ట్రాన్స్‌జెండర్లు, డ్రగ్ యూజర్లు, మైగ్రంట్లు, ట్రక్కర్లు వంటి వర్గాల్లో ఏడాదికి రెండు సార్లు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో రాష్ట్రవ్యాప్తంగా 109 ఎన్‌జీఓలు పాలుపంచుకుంటున్నాయని తెలిపారు. హెచ్‌ఐవీ నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ పురోగతి, ప్రభుత్వం అమలు చేస్తున్న సుదీర్ఘ చర్యలు, నిరంతర వైద్య సేవలు, ప్రజల్లో పెరిగిన అవగాహన ఫలితమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రం సాధించిన ఈ విజయాలను ప్రజలకు వివరించారు.

## ప్రధాన నగరాల్లో మల్టీ లెవల్
# కార్ పార్కింగ్ సెంటర్లు



సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలోని ప్రధాన నగరాల్లో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్లు అందుబాటులోక వస్తున్నాయి. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ముఖ్యంగా విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండటంతో పలు సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయి. నగర పాలక సంస్థలు వీటి నిర్మాణ కార్యక్రమాలు చేపడు తున్నాయి. విశాజగదాంబ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో వాహనదారులు ఎదుర్కొ ంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొ రేషన్ చేపట్టిన మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టు ఇప్పుడు ప్రజల వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. రూ.11 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ సదుపాయం, నగరంలో ట్రాఫిక్ భారం తగ్గించడంలో కీలకపాత్ర పోషించనుంది.

**విశాఖ ట్రాఫిక్ నియంత్రణకు కీలక మౌలిక వసతి :** విశాఖ తూర్పు తీరంపై వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటి. అనకాపల్లి నుంచి భోగాపురం వరకు నగరం విస్తరిస్తోన్న వేళ, ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. నగరంలోని ఇరుకైన రహదారులు, భారీ వాహనాల రాకపోకలు, పోర్టు ప్రాంతం చుట్టూ ట్రక్కులు తిరుగుతుండటం, సిగ్నల్ సమన్వయం సమస్యలు ఇవన్నీ కలిసి నగర ట్రాఫిక్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అస్త్రం యాప్ వంటి సాంకేతిక పద్ధతుల వినియోగం, కొత్త ఫ్లైఓవర్లు, రోడ్డు విస్తరణలు చేపట్టడం జరుగుతున్నప్పటికీ ముఖ్యమైన ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం లేకపోవడం పెద్ద సమస్యగానే నిలిచింది.

**జగదాంబ జంక్షన్ వద్ద ఐదు అంతస్తుల కార్ పార్కింగ్ ప్రారంభం**

జగదాంబ కూడలిలో అత్యాధునిక సాంకేతికతతో ఐదు అంతస్తుల మల్టీ లెవల్ కార్ పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. స్టీల్ గ్రిడ్ నిర్మాణంతో రూపొందించిన ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో వాహనాలను హైడ్రాలిక్ సిస్టమ్ ద్వారా సులభంగా ఎత్తి నిల్వ చేసే విధానం ఏర్పాటు చేశారు. ఇది సమయాన్ని ఆదా చేయడంతో పాటు స్థల వినియో గాన్ని గణనీయంగా పెంచుతుంది. వీఎంఆర్‌డీఏ భవనం సమీపంలో కూడా మరో ఇలాంటి పార్కింగ్ నిర్మాణం జరుగుతోంది.

**వాహనదారుల కోసం సౌకర్యవంతమైన అద్దె ధరలు :** ఈ మల్టీ లెవల్ పార్కింగ్‌లో వాహన అద్దె ధరలను అందరికీ అందుబాటులో ఉండేలా నిర్ణయించారు. మొదటి గంటకు 40 రూపాయలు, ఆ తర్వాత ప్రతి గంటకు 20 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. రోజువారీగా పార్కింగ్ అవసరం ఉన్న ఉద్యోగులు, వ్యాపా రులు, ఇతర వాహనదారుల కోసం నెలవారీ పార్కింగ్ పాస్‌ను 3,500 రూపా యలకే అందుబాటులోకి తీసుకొస్తున్నారు. దీని ద్వారా నగరంలోని గవర్నమెంట్ ఆఫీసులు, ఆసుపత్రులు, వ్యాపార కేంద్రాల్లో పార్కింగ్ ఇబ్బందులు తగ్గనున్నాయి.

**నగర అభివృద్ధి దిశగా ముందడుగు :** విశాఖపట్నం నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఒక ప్రధాన మౌలిక వసతి ప్రాజెక్టుగా నిలుస్తుంది. జగదాంబ జంక్షన్‌లో పార్కింగ్ సదుపాయం అందు బాటు లోకి రావడంతో నగరంలో ముఖ్య కేంద్రాల్లో ట్రాఫిక్ తగ్గి, వాహన రాకపోకలు క్రమబద్ధీకరించబడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. విశాఖలోని సిరిపురం ప్రాంతంలో ఉడా ఆధ్వర్యంలో ఒక నిర్మాణం సిద్ధమవుతున్నది. 11 అంతస్తులగా ఏర్పాటుచేస్తు న్నారు. ఇందులో 5 అంతస్తులు పార్కింగ్‌కి, మిగతా అంతస్తులు వాణిజ్య / కార్యాలయ అవసరాల కోసం కేటాయించబడ్డాయి. ఇది సుమారు 500 కార్లు ం 600 బైకులకు పార్కింగ్ వసూచి ఉండగలదు. విజయవాడకు సమీపంలో యనమలకుదురులో మూడు ఫ్లోర్లతో కూడిన మల్టీ-లెవెల్ పార్కింగ్ భవనం కొత్తగా ఏర్పాటైంది. ఒకేసారి 500 కార్లను, 2,000 బైకులను పార్క్ చేయగల సామర్థ్యం ఉంది. ఇది వాహనదారులకు, ప్రత్యేకించి ఆలయానికి వచ్చేవారికి, మంచి సదుపాయం అవుతుంది. తిరుపతి ఏపీలో ప్రధానంగా మౌలిక అభివృద్ధి ప్రాజెక్టులలో పార్కింగ్ నిర్మాణాన్ని అంగీకరించారు. ఈ పార్కింగ్ ం మల్టీప్లెక్స్ నిర్మాణం ప్రాజెక్ట్ ప్రత్యేకంగా ఉందిబీ ఈ ప్రాజెక్టు బేస్‌మెంట్ ం 7 అంతస్తుల నిర్మాణంగా ఉండగా, స్థానం ప్రధానంగా రైల్వే స్టేషన్ సమీపంలో కు దగ్గరగా నిర్ణయించారు.

## దిత్వా తుఫాను పట్ల
# అప్రమత్తంగా ఉండాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉన్న దిత్వా తుపాను నేపథ్యంలో అన్ని శాఖలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలోని ఆర్ టీ జీఎస్ స్టేట్ సెంటర్‌లో ఆదివారం ఆమె అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ హెచ్చరికలు, తుపాను దిశ, వర్షపాతం అంచనాలు, గాలివేగం తీరప్రాంతాలపై చూపే ప్రభావం వంటి అంశాలపై ఉన్నతాధికారులతో మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏ చిన్న నిర్లక్ష్యానికీ తావులేకుండా ముందస్తు చర్యలు ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ, నేడు నుంచి రేపటి వరకు అధికారులు పూర్తిగా ఫీల్డ్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలోని తీర జిల్లాలు ు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి ు వంటి ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. మండల, జిల్లా స్థాయి యంత్రాంగాలు 24 గంటల కంట్రోల్ రూమ్‌లను అలర్ట్‌లో ఉంచాలని చెప్పింది. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక పోలీసు, రెవెన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తీరప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని మళ్లీ హెచ్చరించారు. గాలివేగం పెరగడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోవడాన్ని దృష్టిలో పెట్టుకొని ఎనర్జీ శాఖ ప్రత్యేక పహారా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే తక్కువ ఎత్తైన ప్రాంతాల్లోని కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. రోడ్లపై ట్రాఫిక్ అడ్డంకులు, నీటి నిల్వలు, ముంపు అవకాశాలపై పోలీస్ శాఖ తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పిల్లర్లు, హోర్డింగ్లు, నిర్మాణ పనుల్లో ఉన్న అస్థిర నిర్మాణాలు ప్రజలకు ప్రమాదం కలిగించకుండా మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. %=ు+గూ% ద్వారా వర్షపాతం మానిటరింగ్, గాలి వేగం, ప్రమాద సూచనల సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి ??ల్‌టైమ్‌లో పంపాలని, గ్రౌండ్ లెవెల్‌లో అధికారులు వెంటనే స్పందించాలని ఆమె పేర్కొన్నారు. %ాణ=ఖీ, చీణ=ఖీ% బృందాలు అన్ని రకాల అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే వెంటనే అలర్ట్ చేసి ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. మంత్రివర్యులు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల్లో భయం లేకుండా, సమాచారం సరైన సమయానికి చేరేలా చూడాలని చెప్పారు. గతంలో వచ్చిన తుపాన్ల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత తుపాను నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ముందే చర్యలు తీసుకుంటోందని హోంమంత్రి అనిత వెల్లడించారు.



"నాయకత్వం అంటే దృష్టిని వాస్తవంలోకి అనువదించగల సామర్థ్యం."
- ఎంఎస్ ధోని



విజయ సాధనలో పట్టుదల, అంకితభావం మరియు కృషి విలువ గురించి ఒక బలమైన సందేశం.
- విరాట్ కోహ్లీ



ప్రతి ఒక్కరికి వారి స్వంతం, కానీ నా సన్నాహక ప్రక్రియ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది, వ్యతిరేకతపై కాదు.
- రోహిత్ శర్మ

# అన్నా క్యాంటీన్లకు కమిటీలు

**● లోపాల నివారణ, నాణ్యమైన ఆహారం సరఫరా ● మున్సిపల్ శాఖ ఉత్తర్వులు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో పేదలు, కూలీలు, నిరుపేద ఉద్యోగస్తుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన అన్నా క్యాంటీన్ పథకానికి మరింత పారదర్శకత, నాణ్యత, బాధ్యత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం పనిచేస్తున్న అన్నా క్యాంటీన్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రతి అన్నా క్యాంటీన్ పరిధిలో అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అన్నా క్యాంటీన్ పథకం రాష్ట్రంలో 2016లో అమలు ప్రారంభమైంది. ప్రారంభ దశలో కొద్దిపాటి క్యాంటీన్లతో మొదలైన ఈ పథకం 2018 నాటికి వేగంగా విస్తరించి మొత్తం 203 అన్నా క్యాంటీన్లు కార్యకలాపాలు నిర్వహించే స్థాయికి చేరుకుంది. రోజూ సుమారు 2.5 లక్షల మంది పేదలకు కేవలం రూ.5 చొప్పున ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందించే ఈ పథకం రాష్ట్రంలోని అత్యంత ప్రజాదరణ పొందిన సంక్షేమ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. 2019లో ప్రభుత్వ మార్పు తరువాత క్యాంటీన్ల నిర్వహణ దెబ్బతిని అనేక కేంద్రాలు మూసివేయబడగా, 2024లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరించింది. క్యాంటీన్లను పునర్నిర్మాణం చేసి, నాణ్యత నియంత్రణ చర్యలు చేపట్టి, రిపేర్ పనులు పూర్తి చేసి మళ్లీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం పనిచేస్తున్న 203 క్యాంటీన్లతో పాటు సాలూరు, కురుపాం, సీతంపేట ప్రాంతాలకు కూడా కొత్త అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవి నిర్మాణ దశలో ఉండగా మరికొద్ది నెలల్లో ప్రజలకు సేవలు అందించనున్నాయి. క్యాంటీన్ల నిర్వహణలో పారదర్శకత, నాణ్యత పెంపు దృష్ట్యా ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం కమిటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ లేదా కౌన్సిలర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్, వార్డు మహిళా కార్మికుల విభాగానికి చెందిన అధికారులు, ఎన్జీవోలు, ఎస్‌హెచ్‌జీ సంఘాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. సంబంధిత క్యాంటీన్ నోడల్ ఆఫీసర్ కమిటీ కన్వీనర్‌గా నియమించబడతారు. ఈ కమిటీలు రోజువారీ ఆహార నాణ్యత పరీక్షలు, టేస్ట్ రికార్డుల నమోదు, సరుకుల నాణ్యత పరిశీలన, వారాంతపు రిపోర్టుల సిద్ధం, సీసీటీవీ, ఎఫ్ఆర్ఎస్ వంటి పర్యవేక్షణ వ్యవస్థల పరిశీలన, లబ్ధిదారుల ఫీడ్‌బ్యాక్ సేకరణ వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించాలి. క్యాంటీన్ నిర్వహణలో ఏ చిన్న లోపం తలెత్తినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టం



చేస్తున్నాయి. అన్నా క్యాంటీన్లను ప్రజలకు మరింత దగ్గర చేసి, పథక నిబద్ధతను నిలబెట్టాలని, పేదల ఆకలి నివారణలో ప్రభుత్వ వాగ్దానాన్ని మరింత బలపర్చాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయాలతో క్యాంటీన్ వ్యవస్థ మరింత పారదర్శకంగా, నమ్మకంగా పనిచేస్తుందనే నమ్మకం అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

**తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం! :** తిరుమల: దిత్వా తుపాను ప్రభావంతో తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. దీంతో శ్రీవారి భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వసతి గదులను చేరుకోవడంలోనూ ఇక్కట్లు తప్పడం లేదు. వర్షాల కారణంగా పాపవినాశనం, శ్రీవారి పాదాల మార్గాలను తితిదే అధికారులు మూసివేశారు. ఘాట్ రోడ్డులో ప్రయాణించే వాహన చోదకులను అలిపిరి వద్ద తితిదే భద్రతా సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు. తితిదే ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తుపాను ప్రభావాన్ని అంచనా వేస్తూ ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

## ఉద్భవ్-2025కు ఆతిథ్యానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధం

**● శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**ఏర్పాట్లను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం మల్లికార్జున నాయక్ ● నిర్వహణ కమిటీలతో సమీక్ష, కీలక ఆదేశాలు జారీ ● ఉద్భవ్-2025 ప్రోమో విడుదల**

గుంటూరు : ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ జాతీయ సాంస్కృతిక, సాహిత్య మరియు కళా ఉత్సవ్.. ఉద్భవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీలకు వేదికైన గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఏర్పాట్లను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మల్లికార్జున నాయక్ , గురుకులం కార్యదర్శి .గౌతమి,తో కలిసి పరిశీలించారు. ప్రారంభ, ముగింపు వేడుకలు జరిగే వేదికల పనులతో పాటు పోటీలు జరిగే ఆడిటోరియంలు, విద్యార్థులకు వసతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

**నిర్వహణ కమిటీలకు కీలక ఆదేశాలు :** వేదికలను పరిశీలించిన అనంతరం కే.ఎల్ యూనివర్సిటీ ప్రాగంణంలోని జాస్మిన్ ఆడిటోరియంలో విద్యార్థులు, అధికారులకు కల్పించే వసతి, రవాణా, పోటీల నిర్వహణ, ప్రోటోకాల్, మీడియా కమిటీలతో చర్చించి ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఉద్భవ్-2025లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు, అధికారులు వస్తున్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు జరకుండా పనిచేయాలని ఆయన ఆదేశించారు. అన్ని కమిటీలు పూర్తి సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.
**ఉద్భవ్‌2025 ప్రోమో విడుదల :** సమీక్షా సమావేశం అనంతరం ఉద్భవ్-2025కి సంబంధించిన ప్రోమోను మల్లికార్జున నాయక్.. విడుదల చేశారు. భారతీయ కళావైవిద్యం, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థుల నైపుణ్యాలను తెలియజేస్తూ.. ఉద్భవ్-2025 పోటీల ప్రాముఖ్యతను తెలియజెప్పేలా ప్రోమో ఉందని ఆయన కొనియాడారు.
ఈ సమావేశంలో నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్.కుమది కష్వాహా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**AU SMALL FINANCE BANK LIMITED**
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001

**సవరణ ప్రకటన**

"AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" ద్వారా 30-నవంబర్-2025న సూర్య తెలుగు వార్తాపత్రికలో ఆల్ ఆంధ్రప్రదేశ్ ఎడిషన్‌లో పేజీ నం. 03లో ప్రచురించబడిన అనుబంధం IV [నియమం 8(I) చూడండి] స్వాధీనం నోటీసును ప్రజలకు తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది. దీనిలో షరతులు పట్టిక క్రింద తప్పుగా ముద్రించబడ్డాయి.
దయచేసి రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారని చదవండి, కాబట్టి పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని నిబంధన 8తో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి, నియమం 8 (6)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానిస్తున్నాము."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి మరియు మిగిలినవి అలాగే ఉంటాయి.
సం/-
అధీకృత అధికారి, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ అండ్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: నెం.24-బి, గాంధీ నగర్, కుంబకోనం - 612 001. E-Mail id : crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, Fax : 0435-2431746

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకం చేసిన వ్యక్తి సిటీ **యూనియన్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, దాని **పరిపాలనా కార్యాలయం నెం.24-B, గాంధీ నగర్, కుంభకోనం - 612001**లో మరియు బ్రాంచ్ ఆఫీసులలో ఒకటి **నెం.79/1a, ESI హాస్పిటల్ రోడ్, NTR విగ్రహం వెనుక, ఆదోని, కర్నూలు -518301, ఆదోని బ్రాంచ్**లో ఉంది. సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(2) మరియు (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీతలను కోరుతూ **04-08-2025** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. **1) M/s. విశ్వచైతన్య ట్రేడర్స్, గోడౌన్ నెం.141, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఆదోని - 518301. నం.2) శ్రీమతి పి. సరళ, W/o. పి.శ్రీనివాస్, డోర్ నెం.9/145-1, మరాఠి వీధి, మస్తాన్‌వలి దర్గా దగ్గర, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఆదోని - 518301. నం.3) శ్రీ పి.శ్రీనివాస్, S/o పి. వెంకోబా, డోర్ నెం.9/145-1, మరాఠి వీధి, మస్తాన్వలి దర్గా దగ్గర, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఆదోని - 518301 కు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.18,01,877/- (పద్దెనిమిది లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** నోటీసు తేదీ నుండి **60 రోజులలోపు** తిరిగి చెల్లించాలి. దానిపై తదుపరి వడ్డీ **31-07-2025** నుండి నెలవారీ విశ్రాంతితో పాటు చెల్లించాలి.

**పైన పేర్కొన్న చట్టబద్ధమైన నోటీసు అందినప్పటికీ, పైన పేర్కొన్న రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న రుణగ్రహీతలకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడుతోంది, ఈ కింద సంతకం చేసిన వ్యక్తి నవంబర్ 27, 2025న పేర్కొన్న నిబంధనలలోని నిబంధన 8తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నాడు.**

ముఖ్యంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తులతో ఏవైనా లావాదేవీలు సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నుండి **రూ.18,65,652/- (పద్దెనిమిది లక్షల అరవై ఐదు వేల ఆరు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీకి **21-10-2025** నుండి మొత్తం బకాయిలు తిరిగి చెల్లించే వరకు ఛార్జీకి లోబడి ఉంటాయి.

**సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీతల దృష్టిని ఆకర్షించడం జరిగింది.**

**మా బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తి**
**షెడ్యూల్ - ఎ**
**ఆస్తి -1 : (శ్రీ పి. శ్రీనివాసులు, S/o పి. వెంకోబా యాజమాన్యంలోని ఆస్తి)**
ఇంటి తలుపు సంఖ్య పాతది: XI-123, ప్రస్తుతం కొత్తది: IX-145, తూర్పు ముఖంగా ఉన్న తలుపు ఇల్లు మరియు పైన పేర్కొన్న ఇంటి ముందు లోపలి భాగంలో కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆదోని సబ్-రిజిస్ట్రేషన్ జిల్లాలోని ఆదోని పట్టణం మరియు మునిసిపాలిటీలోని మారట్గేరి వీధిలో ఉన్న బహిరంగ స్థలం ఈ క్రింది వివరాలతో: సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ డ్రైనేజీ తర్వాత రోడ్డు, పశ్చిమం: చెప్పబడిన పార్వతమ్మ తన చివరి కుమారుడు తిమ్మప్పకు కొంత భాగాన్ని బహుమతిగా ఇచ్చింది, ఉత్తరం: ఇల్లు నరసమ్మకు చెందినది, దక్షిణం: ఇంటి ఖాళీ స్థలం జి. ఖాజా హుస్సేన్‌కు చెందినది. కొలతలు: తూర్పు - పడమర: 29 1/4 అడుగులు లేదా 8.92 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 17 1/2 అడుగులు లేదా 5.33 మీటర్లు. మొత్తం వైశాల్యం: 56.88 చదరపు గజాలు. సర్వే నం.82.

**స్థలం: ఆదోని, తేదీ : 27-11-2025** **అధీకృత అధికారి**

**నమోదిత కార్యాలయం:** 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోనం, తంజావూరు జిల్లా, తమిళ్‌నాడు - 612 001, **CIN - L65110TN1904PLC001287,**
**టెలిఫోన్ నెం.**0435-2402322,**ఫ్యాక్స్:** 0435-2431746, **వెబ్‌సైట్:** www.cityunionbank.com

**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
AU SMALL FINANCE BANK – A SCHEDULED COMMERCIAL BANK
**నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)**

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000767155, గొల్లపల్లి వెంకటేష్, నదగన ఈశ్వరప్రసన్న | 23-Sep-24 Rs. 10,60,006/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల అరవై వేల ఆరు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 48.63 చదరపు గజాల విస్తీర్ణంలో ప్రాపర్టీ బేరింగ్ Rcc స్లాబ్ బిల్డింగ్, 437.75 చదరపు అడుగుల డోర్ నెం-1-33, అసెస్‌మెంట్ నెం-56 సర్వే నెం-59-3, కురాకుల వీధి, చిలకలపల్లి గ్రామం, బలిజిపేట మండలం, ఈస్ట్ గొల్లిపురం, మన్యంపి. థాచడ్ హౌస్, వెస్ట్: రెల్లు చంటి Rcc స్లాబ్ హౌస్, ఉత్తరం: పంచాయితి Acc రోడ్, దక్షిణం: పంచాయితీ Acc రోడ్ | | |
| (Loan A/C No.) 23660000868315, వరద పోలిరాజు, వరద సింహాచలం | 04-Apr-25 Rs. 15,56,795/- 26-మార్చి25 నాటికి పదిహేను లక్షల యాభై ఆరు వేల ఏడు వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 101.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం, ఆర్‌సిసి ప్లింత్ అరియా 912 చదరపు అడుగుల ఆర్‌సిసి ఇల్లు కలిసి ఉన్న ఆర్‌సిసి ఇల్లు డి.నెం.50-36, 50-40 అసిస్ట్ నంబర్ 1090009303, 1090009305 కవర్డ్ సర్వే నెం. 299 ఆఫ్ గొల్లపల్లి రెవెన్యూ, వార్డ్ నెం. 17, బ్లాక్ నెం. 50, వంతారం రోడ్, బొబ్బిలి మండలం, బొబ్బిలి సబ్ రిజిస్టర్, విజయనగరం జిల్లా. తూర్పు: గుసిడి సత్యం మరియు ఆర్‌సిసి నివాసం, దమలపాటి జోగారావు నివాసం, పశ్చిమం: మండల రాము మరియు గోపాలం నివాసం నివాసం స్లాబ్ హౌస్, ఉత్తరం: మున్సిపల్ సిసి రోడ్, డ్రైనేజీ, దక్షిణం: 10 అడుగుల రాస్తా | | |
| (Loan A/C No.) 23660002291925, రౌతు పుణ్యవతి, రౌతు సువర్ణ | 31-Dec-24 Rs. 14,02,088/- 12-డిసెంబర్-24 నాటికి పద్నాలుగు లక్షల రెండు వేల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** విజయనగరం జిల్లా పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం సరో పార్వతీపురం మునిసిపాలిటీ ఏరియా కొత్తవలస గ్రామం సర్వే నెం. 210/2 పార్ట్ వర్వార్డ్ నెం. 11 బ్లాక్ నెం. 19 కొత్తవలస గ్రామం మాడ సూర్యనారాయణ మిల్లుకు దారితీసే విధంగా ఉంది. ఎగ్జిక్యూటర్లు వేసే దగ్గర ప్లాన్ ప్లాట్ నెం. 51 ఖాళీ స్థలం తూర్పు నుండి పడమర వరకు 60 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 36 అడుగులు మొత్తం విస్తీర్ణం 240 యూనిట్లు తూర్పున సరిహద్దులుగా ఉన్నాయి: రోడ్డు, పడమర: అమలు స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అమలు స్థలం. | | |
| (Loan A/C No.) 23660000015332 & 23660002168648, మ్రపు మహేశ్వర రావు, మ్రపు కృష్ణ మూర్తి, మ్రపు శ్రీదేవి | 29-Apr-25 Rs. 14,19,967/- 25-ఏప్రియల్-25 నాటికి పద్నాలుగు లక్షల పంతొనిమిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 105.875 చదరపు గజాల విస్తీర్ణం ప్లాట్ నెం 3 దక్షిణ భాగం దగ్గర డోర్ నెం 20-80 రోడ్డు బొబ్బిలి నుండి పార్వతీపురం పశ్చిమ వైపు S నెం 115/5 పాతబొబ్బిలి గ్రామ రెవెన్యూ బ్లాక్ నెం 20 వార్డ్ నెం 7 బొబ్బిలి మున్సిపాలిటీ విజయనగరం జిల్లా అన్ని సౌలభ్య హక్కులతో తూర్పు: రోడ్డు బొబ్బిలి నుండి పార్వతీపురం వరకు, పశ్చిమం: వాటర్ ఛానల్, ఉత్తరం: ప్లాట్ నెం 3 ఖాళీ స్థలం ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం 3 సుగంధం సతీష్ కుమార్ కు చెందినది మరియు 2 అడుగుల వెడల్పు ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 23660002069934, మిరియాల కామరాజు, మిరియాల శోభ | 08-May-25 Rs. 8,10,263/- 08-మే-25 నాటికి ఎనిమిది లక్షల పది వేల రెండు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు Sro మక్కువ మండలం కన్నమపేట పంచాయతీ కన్నమపేట గ్రామ గ్రామ కంఠం ఎస్ నెం 266 అసెస్‌మెంట్ నెం 357, డి నెం 2-111 ఎలక్ట్రికల్ సర్వీస్ నెం 000433 ఖాళీగా ఉన్న స్థల విస్తీర్ణం 111.11 చదరపు గజాలలో 5 చదరపు గజాలలో 5 చదరపు గజాల స్థలం తూర్పు: మిరియాల సుధాకర్ యొక్క ఖాళీ స్థలం, పశ్చిమం: మిరియాల లచ్చుమ్మ యొక్క Rcc హౌస్, ఉత్తరం: Rcc హౌస్ ఆఫ్ మండల బలరాం, దక్షిణం: పంచాయితీ రోడ్డు ద్వారా అన్ని సౌలభ్య హక్కులతో సరిహద్దు చేయబడింది. | | |
| (Loan A/C No.) 23660001099164, పెంట రామి నాయుడు, పెంట సింహాచలం | 28-May-25 Rs. 6,60,331/- 27-మే-25 నాటికి ఆరు లక్షల అరవై వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 144 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC ఇల్లు, D.No.1-91, అసిస్టెంట్ నంబర్ 105, ఆర్. వెంకంపేట రెవెన్యూ గ్రామం, సీతానగరం మండలం, బొబ్బిలి సబ్ రిజిస్టర్, పార్వతీపురం మన్యం జిల్లా, R.C.C స్లాబ్ యొక్క సర్వే నెం.112-3తో కప్పబడి ఉంది. తూర్పు: పెంట సింహాచలం టైల్డ్ హౌస్, పశ్చిమం: వెన్నల సత్యవతి యొక్క R.C.C ఇల్లు, ఉత్తరం: పంచాయితీ C.C.C రోడ్, సైడ్ డ్రైనేజీ, దక్షిణం: పంచాయితీ C.C రోడ్, సైడ్ డ్రైనేజీ | | |
| (Loan A/C No.) 23660002188450, బంకుపల్లి గణపతి, బంకుపల్లి రమ్య | 31-Dec-24 Rs. 6,84,189/- 12-డిసెంబర్-24 నాటికి ఆరు లక్షల ఎనభై నాలుగు వేల నూట ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆర్‌సిసి స్లాబ్ భవనం విజలనగరం జిల్లా బాబిల్ సరో, బొబ్బిలి మండలం, కృష్ణపురం గ్రామ పంచాయతీ, కృష్ణపురం గ్రామం, పెద్ద వీధి రోడ్డు ఉత్తర వరుస దగ్గర, సర్వే నెం. 79, పంచాయతీ అసెస్‌మెంట్ నెం. 136 డోర్ నెం. 1-136, ఎలక్ట్రికల్ అటాచ్‌మెంట్‌లు ఆర్‌సిసి స్లాబ్ హౌస్‌లో పత్రం ప్రకారం ఉంది. కొలతలు ఖాళీ స్థలం :: తూర్పు నుండి పడమర :: 11 అడుగులు, దక్షిణం నుండి నం. మొత్తం విస్తీర్ణం - 60 అడుగులు, 73.33 సిస్, ఆర్‌సిసి స్లాబ్ హౌస్ :: తూర్పు నుండి పడమర :: 11 అడుగులు, దక్షిణం నుండి నం. 30 అడుగులు, మొత్తం విస్తీర్ణం: 330 చదరపు అడుగులు తూర్పు: చొక్కపు లక్ష్మణరావు ఆర్‌సిసి స్లాబ్ హౌస్, పశ్చిమం: కొప్పర సి రినివాసరావు స్లాబ్ హౌస్ నివాసాలు, ఉత్తరం: అన్ని సౌలభ్య హక్కులతో నీరు ప్రవహించే కాలువ., దక్షిణం: పంచాయతీ రోడ్డు. | | |
| (Loan A/C No.) 24660000629684, బమ్మిడి భారతి, బమ్మిడి కన్నయ్య | 08-Jul-25 Rs. 5,23,543/- 08-జూలై-25 నాటికి ఐదు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** మొత్తం 58.55 చదరపు గజాల స్థలం RCC ఇంటి బేరింగ్ డోర్ నం 4-135 అసిస్టెంట్ నంబర్ నం 627 కవర్డ్ సర్వే నం 32-3 కరాడ రెవెన్యూ గ్రామం కరాడ గ్రామం బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్ విజయనగరం జిల్లా మొత్తం విస్తీర్ణం 58.55 చదరపు గజాలు స్తంభం ప్రాంతం 527 చదరపు అడుగులు తూర్పు: RCC స్లాబ్డ్ హౌస్ బామిడి సత్యం, పశ్చిమం: RCC స్లాబ్డ్ హౌస్ బమ్మిడి గోవింద, ఉత్తరం: పంచాయతీ సిసి రోడ్, దక్షిణం: కాలువ | | |
| (Loan A/C No.) 24660001342156, కావటి చంద్రయ్య, కావటి వెంకట రమణమ్మ | 11-Jun-25 Rs. 6,23,615/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ప్రాపర్టీ బేరింగ్ నెం. 4567/2024 పార్వతీపురం మన్యం (కంబైన్డ్ విజయనగరం జిల్లా) చినబొండపల్లి గ్రామం పార్వతీపురం స్రో చినబొండపల్లి పంచాయితీ ప్రాంతం సర్వే నం. 30-12, 52 చ. పార్వతీపురం Sro గజాలు ఇక్కడ పేర్కొన్న ఆస్తిగా సూచించబడ్డాయి. తూర్పు నుండి పడమర వరకు 52 చ.మీ. ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు గజాలు. తూర్పు: కవిటి కృష్ణ S/O బలరాం స్లాబ్ హౌస్, పశ్చిమం: కవిటి పైడితల్లి S/O నాగేశ్వరరావు హౌస్, ఉత్తరం: Cc రోడ్, దక్షిణం: డ్రైనేజీ కెనాల్ | | |
| (Loan A/C No.) 23630000096637, అలజంగి అనిల్ కుమార్, అలజంగి శారద | 11-Jun-25 Rs. 6,86,665/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పార్వతీపురం మన్యం జిల్లా, బల్లిజ్‌పేట మండలం చిలకలపల్లి గ్రామ పంచాయతీ చిలకలపల్లి గ్రామ రెవెన్యూ గ్రామకంతం సర్వే నం. 78-4 చిలకలపల్లి గ్రామం ఖాళీ స్థల కొలతలు ఖాళీ స్థలానికి తూర్పు నుండి పడమర వరకు 10 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 60 అడుగులు మొత్తం విస్తీర్ణం 66.66 వ్యవస్థలు అన్ని సౌకర్యాలతో కూడిన హక్కులు తూర్పు: సిసి కెనాల్, పశ్చిమం: అంజంగి రవికుమార్ స్లాబ్ హౌస్, ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: సిసి కెనాల్ | | |
| (Loan A/C No.) 23660001501790, చింతడ గౌరమ్మ, చింతడ మహేష్ | 11-Jun-25 Rs. 8,29,100/- 04-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల వంద రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పార్వతీపురం మన్యం జిల్లా., పార్వతీపురం Sro, పార్వతీపురం మున్సిపల్ ఏరియా, కొత్తవలస గ్రామం, కొత్తవలస గ్రామం సర్వే నెం. 260/2, వార్డ్ నెం. 11, బ్లాక్ నెం. 19 ఉత్తరం వైపు, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1091013917/A సర్వీస్ నెం. 9. 9. 122214A001022508 ఖాళీ స్థలం 58 S.Y.S. Rcc స్లాబ్ హౌస్ 420.5.5 అడుగులు. తూర్పు: బావి పడమర: బలగ వీర్రాజు ఖాళీ స్థలర ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఎద్దుల రాములమ్మ ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 24660001498002, పైల ఈశ్వరరాదు పైల శశికళ | 11-Jun-25 Rs. 10,49,540/- 04-జూన్-25 నాటికి పది లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల నలభై రూపాయలు మాత్రమే | 25-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం 206-1 గ్రామకంతం అలజంగి గ్రామం బొబ్బిలి మండలం విజయనగరం జిల్లా Ap ఖాళీ స్థలం 62.22 చదరపు గజాలు మరియు తూర్పున సరిహద్దు: పైలా అనంత్ నాయుడు స్లాబ్ హౌస్, పశ్చిమం: పైలా గోపాల్ ఖాళీ స్థలం, ఉత్తరం: పాత్‌వే, దక్షిణం: పంచాయతీ | | |
| (Loan A/C No.) 24660000112727, గంటన లక్ష్మీ, గంటన మదనకామరాజు, గంటన ప్రవీణ్ గంటన ఈశ్వర రావు | 25-Feb-25 Rs. 10,52,150/- 24-ఫిబ్రవరి-25 నాటికి పది లక్షల యాభై రెండు వేల నూట యాభై రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 134.44 చదరపు గజాలు లేదా 112.40 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మరియు 396 చదరపు అడుగుల భూమి మరియు భవనంలో ఇల్లు నిర్మించబడింది. సర్వే నంబర్ 64/10 డోర్ నంబర్ 1/2 అసెస్‌మెంట్ నంబర్ 2 సర్వే నం. 0325 సోలిపిసోమరాజుపేట, సోలిపిసోమరాజుపేట, గుర్ల, నెల్లిమర్ల Sro, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ 535217 లో ఉన్న అన్ని మెరుగుదలలు ఈ క్రింది సరిహద్దులలో ఉన్నాయి. (ఇది రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నంబర్ 6239/2022 షెడ్యూల్‌లో పూర్తిగా వివరించబడింది) ఆస్తి నెల్లిమర్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా విజయనగరం రిజిస్ట్రేషన్ జిల్లా పరిమితుల్లో ఉంది. రుణగ్రహీత ఎక్కడ ఉన్నాడనే దాని సాక్షి, మొదటి భాగం యొక్క పార్టీ ఈ రోజు, నెల మరియు సంవత్సరం పైన మొదట వ్రాయబడింది. తూర్పు: రాస్తా, పడమర: దేబార్కియాధిలక్ష్మి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 22630000021402 & 22630000035595, కొల్లా లక్ష్మణ, కోల సూర్యనారాయణ | 18-Jul-24 Rs. 25,78,940/- 17-జూలై-24 నాటికి ఇరవై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 168.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ మొత్తం భూమి అంతస్తు భవనం 1350 చదరపు అడుగుల సర్వే నెం. 49/1 పి.లో నిర్మించబడింది, గొల్ల వీధి, వార్డ్ నెం. 3, బ్లాక్‌బీ 6 నెల్లిమర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు ఈ క్రింది సరిహద్దులు, డి నెం. 99 తూర్పు: సిసి రోడ్డు, పడమర: పిహెచ్‌సి కాంపౌండ్ వాల్, ఉత్తరం: కొండ్రు చిన్న ఇల్లు, దక్షిణం: ఆయల దాలయ్య ఇల్లు | | |
| (Loan A/C No.) 22660001222636, గుండ్ర వివి సత్యనారాయణ, కలగర్ల కరుణ | 16-Aug-24 Rs. 8,04,721/- 14-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల నాలుగు ఏడు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే | 27-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 73 చదరపు గజాల విస్తీర్ణంలో Rcc స్లాబ్డ్ హౌస్, డోర్ నెం.1-180, అసెస్‌మెంట్ నెం. 236, Ele.సర్వే నెం.28/6 భాగం, చోడమ్మ అగ్రహారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, పుసపాటిరేగ మండలం, విజయనగరం జిల్లా. ఆర్ . సి. సి. స్లాబ్ ప్లింత్ ఏరియా 650 చ॥ అ॥ తూర్పు: రాస్తా , పడమర: మచ్చ గవర రాజు ఖాళీగా ఉన్న స్థలం, ఉత్తరం: Rcc స్లాబెడ్ హౌస్ ఆఫ్ గుడివాడ తవిటినాయుడు, దక్షిణం: దరి గట్టు | | |
| (Loan A/C No.) 22660001285726 & 24660000756234, పొట్నూరు దుర్గారావు, పొట్నూరు అనిత | 24-Sep-24 Rs. 10,13,148/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల పదమూడు వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 104/2 పార్ట్ డి నెం. 3-109 అసెస్‌మెంట్ నెం. 1135006196 ఎలక్ట్రికల్ సర్వీస్ నెం. 6539 యాత వీధి వార్డ్ నెం. 2, బ్లాక్ నెం. 3, నెల్లిమర్ల గ్రామం మరియు నగర పంచాయతీ నెల్లిమర్ల మండలం విజయనగరం జిల్లా నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్ విజయనగరం జిల్లా మొత్తం విస్తీర్ణం 52.77 చదరపు గజాలు ఆర్‌సిసి స్లాబ్ ప్లింత్ ఏరియా 475 చదరపు అడుగులు తూర్పు: జమ్మూ బంగారాజు స్లాబ్డ్ హౌస్, పశ్చిమం: వనపల్లి దాసు ఖాళీ స్థలం, ఉత్తరం: కాలువ మరియు సిసి రోడ్, దక్షిణం: కాలువ మరియు ఇతరుల ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 22660001441293, కెల్ల రాజు, కెల్ల రాకేష్ | 23-Sep-24 Rs. 10,31,577/- 13-సెప్టెంబర్-24 నాటికి పది లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** Rcc. రూఫ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం దక్షిణ వరుసలో, టూన్ సర్వే నెం.1215, డోర్ నెం.27-4-34, అసెస్‌మెంట్ నెం.1093025474, కాపు వీధి, దాసన్నపేట, మహారాజుపేట సౌత్ వార్డ్, విజయనగరం పట్టణం మరియు మున్సిపల్ కార్పొరేషన్, విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా వద్ద ఉంది. మొత్తం విస్తీర్ణం: 72 చదరపు గజాలు. గ్రౌండ్ ఫ్లోర్ Rcc స్లాబ్ ప్లింత్ ఏరియా: 648 చదరపు అడుగులు. మొదటి అంతస్తు Rcc స్లాబ్ ప్లింత్ ఏరియా: 648 చదరపు అడుగులు. మొత్తం స్థల సరిహద్దులు తూర్పు: మారమ్మతల్లి ఆలయం, పశ్చిమం: స్లాబ్డ్ ఇల్లు ఎజ్జిరోతు మహాలక్ష్మికి చెందినది, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: స్లాబ్డ్ ఇల్లు జామి నారాయణ మూర్తికి చెందినది. | | |
| (Loan A/C No.) 23660000170058, కరిమజ్జి గౌరీనాయుడు, కరిమజ్జి నాగమణి | 28-Feb-25 Rs. 9,55,045/- 24-ఫిబ్రవరి-25 నాటికి తొమ్మిది లక్షల యాభై ఐదు వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 62.22 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, డోర్ నెం.1-53, అసెస్‌మెంట్ నెం.82 చదరపు గజాల విస్తీర్ణంలో గోషాడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ గుర్ల మండలం విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం మొత్తం విస్తీర్ణం 62.22 చదరపు గజాల విస్తీర్ణం ఆర్‌సిసి స్లాబ్ ప్లింత్ ఏరియా 500 చదరపు అడుగులు తూర్పు: మీసాల అప్పల నాయుడు స్లాబ్ హౌస్, పశ్చిమం: మీసాల రమణ స్లాబ్ హౌస్, ఉత్తరం: మీసాల బంగారి స్లాబ్ హౌస్, దక్షిణం: సిసి రోడ్ | | |
| "(Loan A/C No.) 23660000364403, కిల్లంశెట్టి జగదీష్ విజయనగరం, కిల్లంశెట్టి కళ్యాణి" | 15-May-24 Rs. 15,21,518/- 02-మే-24 నాటికి పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీనివాస టాకీస్ నుండి అంజనేయ థియేటర్ సర్వే నెం. 108/1 మరియు 2 కి వెళ్ళే రోడ్డు తూర్పు వరుసలో ఖాళీ స్థలం ఉంది. సర్వే నెం. 14-121 బ్లాక్ నెం. 14 చీపురపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ చీపురపల్లి మండలం విజయనగరం జిల్లా చీపురపల్లి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా. మొత్తం విస్తీర్ణం 240 చదరపు గజాలు ఐటెమ్ నెం. 2) Rcc నివాస ఫ్లాట్ నెం. F-2 మొదటి అంతస్తులో విభజించబడని మరియు పేర్కొనబడని మొత్తం విస్తీర్ణంలో 40 చదరపు గజాలు కొలత 630 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతాలతో సహా) విభజించబడని మరియు పేర్కొనబడని 40 చదరపు గజాలు ఫ్లాట్ ప్లాట్ ఏరియా 630 చదరపు అడుగులు. తూర్పు: 1) చీపురపల్లి నుండి శివరాం వెళ్ళే రోడ్డు 2) ఓపెన్ స్కై, పశ్చిమం: 1) పంచాయతీ సిసి రోడ్ 2) ఓపెన్ స్కై, ఉత్తరం: 1) ఇతర 2) ఓపెన్ స్కై, దక్షిణం: 1) సాలూరు జయమ్మ వరకు ఖాళీగా ఉన్న సిట్ బెలోన్స్ 2) కామన్ కారిడార్ మరియు ఆ తరువాత ఫ్లాట్ నెం. F -1 | | |
| (Loan A/C No.) 23660000595358 & 24660001326977, బడ్డి దీపిక్, బడ్డి లక్ష్మీ, బడ్డి శంకర్ | 21-Jan-25 Rs. 8,51,108/- 16-జనవరి-25 నాటికి ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నూట ఎనిమిది రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** గ్రామకంతం సర్వే నెం.-63/1 పార్ట్, డోర్ నెం.-52, అసెస్‌మెంట్ నెం.-152లో 28.11 చదరపు గజాలు విస్తీర్ణంలో RCC స్లాబ్ భవనం ఉంది. సోలిపిసోమరాజుపేట గ్రామం మరియు గుర్ల గ్రామ పంచాయతీ మండలం, విజయనగరం జిల్లా, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మొత్తం విస్తీర్ణం 28.11 చదరపు గజాలు RCC ప్లింత్ ఏరియా -253 చదరపు అడుగులు తూర్పు: స్లాబ్ ఇల్లు బోనెల రాములప్పాడుకు చెందినది, పశ్చిమం: స్లాబ్డ్ ఇల్లు బంకపల్లి గణేష్‌కు చెందినది, ఉత్తరం: ఖాళీ స్థలం బోనెల మహాలక్ష్మికి చెందినది, దక్షిణం: C.C. రోడ్ | | |
| (Loan A/C No.) 23660001915381, శ్రీమల్లి విజయలక్ష్మీ, సిరిమల్లి సత్యనారాయణ, సిరిమల్లి సాయి కృష్ణ | 27-Aug-24 Rs. 9,00,910/-19-ఆగస్టు-24 నాటికి తొమ్మిది లక్షల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఖాళీ స్థలంతో పాటు RCC స్లాబ్ భవనం గ్రామకాంతం సర్వే నెం.114 పార్ట్, అసెస్‌మెంట్ నెం.234లో 50 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది, రావివలస గ్రామం మరియు గ్రామ పంసియాట్, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా- తూర్పు: గంట బంగారయ్య ఖాళీ స్థలం, పశ్చిమం: రంగై రాంబాబు ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: సిసి రోడ్ | | |
| (Loan A/C No.) 22660001089505, రౌతు శ్రీనివాస రావు, రౌతు సుధారాణి | 27-May-25 Rs. 7,91,372/- 26-మే-25 నాటికి ఏడు లక్షల తొంబై ఒక్క వేల మూడు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 26-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఐటెమ్ నెం.1 Rcc 133.33 చదరపు గజాల విస్తీర్ణంలో స్లాబ్డ్ హౌస్, డోర్ నెం.3-112. అసెస్‌మెంట్ నం. 271, Sc. నెం.139, విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, గుషిని గ్రామం మరియు గ్రామ పంచాయితీలోని గ్రామకాంతం సర్వే నెం.93/2లో భాగం. శ్రీమతి రౌతు సుధారాణి W/O శ్రీనివాసరావు. అంశం సంఖ్య 2: 60 చదరపు గజాల విస్తీర్ణంలో ఖాళీ స్థలం, అసెస్‌మెంట్ నెం.271, గుషిని గ్రామం మరియు గ్రామ పంచాయతీ, నెల్లిమర్ల మండలం, గ్రామపంచాయతీలోని గ్రామకంటం సర్వే నెం.93/2లో అసెస్‌మెంట్ నెం.139. శ్రీమతి రౌతు సుధారాణి W/O శ్రీనివాసరావు. తూర్పు: I) సిసి రోడ్ ii) గోర్లె అసిరినాయుడు యొక్క Rcc స్లాబ్డ్ హౌస్, పశ్చిమం: i) కొరాడ తవిడినాయుడు యొక్క Rcc స్లాబ్డ్ హౌస్ ii) రౌతు రమణమ్మ యొక్క తోక ఇల్లు, ఉత్తరం: I) కిలారి పైడైతల్లి యొక్క Rcc స్లాబ్డ్ హౌస్ ii) బిటి రోడ్, దక్షిణం: 1) జమ్మూ సత్యవతి మరియు ఇతరుల ఇల్లు ii) చందక నారాయణప్పుడు యొక్క టైల్డ్ హౌస్ | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.
సం/-
**తేది : 29/11/2025** స్థలం : ఆంధ్రప్రదేశ్ **అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**


'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 1 డిసెంబర్ 2025

suryaeditpage@gmail.com

## చలిపులి



అమానుషంగా గాయపరిచి
భయ వాతావరణం సృష్టిస్తే పారిపోవడమా
బీభత్సం తలచుకొని
చాటుమాటులో తలదాచుకోవడమా
మఫ్లర్ స్వెట్టర్ శాలువ ఏవీ లేవు
ఒకే ఒక మానం కాపాడే గోచి
బయపడ్డవానికే గజగజ
దాక్కున్నవాడికే వజవజ
బతుకుబాటలో నిత్యం
ఎదురయ్యే ఘర్షణల ముంగిట
ఏ పాటి ఈ చలిముల్లు
మెతుకువేటలో అనునిత్యం
ఎదురొచ్చే సంఘర్షణల
వాకిటజి
ఏ మేటి ఈ చలివిల్లు

వాసంత హేమంత ప్రళయ మారుత
ఝూంజా శశిర రుతుచక్రం
కాసుల తిరకాసుల హేళల కాలనాగుల
కామలీలల కలబోసిన కాలచక్రం
నుతించిన రచించిన సృష్టించిన
ప్రాణికి పరమపద
సోపాన మార్గమే ధర్మచక్రం

**కోటం చంద్రశేఖర్**
**9492043348**

## తెలుగు తల్లి



తెలుగు తల్లి
ప్రపంచానికి తల్లి
ప్రపంచాన్ని పాలించే
పరిపాలించే తల్లి
తారా లోక కల్పవల్లి
మధురములు చెల్లి
చందనాలు చల్లి
ఆకాశంలో పాలవెల్లి
నింగిన జాబిలి
అరవిరిసిన గులాబీ
తియ తియ్యని జిలాబీ
అందాల వాకిలి
ఆనందాల లోగిలి
పసిపాపల కౌగిలి
పడుచు ఎదల గిలి
వైషమ్యాలు వదిలి
అభ్యుదయాన కదిలి
సంస్కృతి సంప్రదాయాల చెలి
సాహిత్య పురి

ఉన్నత స్థానాల గురి
సంగీత ఝురి
సర్వ ప్రాణి జీవిత మాధురి
నవ య యవ్వన తొలకరి
హాస్యపు కిరి కిరి
విలువల గిరి
ఆధ్యాత్మిక సొగబుల చోరీ
మందార మకరందాల వారీ
భవిష్యత్ ప్రపంచ సవ్వారీ
మా"నవులు"ఈ నేల ఏరి కోరి
మానవత్వం కోరి కోరి
కలహాలకు ఆమడ దూరం దరి
తియ తియ్యని నీళ్ళున్న
నదీ(ధీ)మా తల్లి
బంగరు పంటల పుడమి
కవుల కావ్య కహాళి
రస జ్ఞుల రవళి
పుణ్య పురాణ పురుషుల అవని
కమ్మని ఆశయాలు నిజం కాని
ప్రపంచపు ప్రేమా రాణి
యువ రాణి నవ బాణి
తెలుగు తల్లి జై తెలుగు తల్లి
జై జై తెలుగు తల్లి
వందనం అభినవ వందనం

**రాళ్లబండి సంగం నాయుడు,**
**:9490935258**

## " భూపతి చంద్ర " స్మారక కథానికల పోటీ - 2026

సమకాలీన సామాజిక సమస్యలు, మానవీయ విలువ లు, శిల్ప వైవిధ్యం గల కథానికల పోటికి రచనలను ఆహ్వానిస్తున్నాం . ప్రథమ బహుమతి పదివేలు, ద్వితీయ ఎనిమిది వేలు, తృతీయ ఆరువేలు మరియు ప్రోత్సాహక బహుమతులు అయిదు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు. కథానికలు చేరవలసిన చివరి తేది: జనవరి 1, 2026. కథానిక డి. టి. పి. లో A4 సైజ్ నాలుగు పేజీలకు మించరాదు.
మీ కథానికను మెయిల్ ఐడి : bcmkantha@gmail. com లేదా వాట్సప్ నం: 9959020513 లేదా పోస్ట్, కొరియర్ ద్వారా క్రింది చిరునామాకు కూడ పంపవచ్చును. సమన్వయకర్త , " భూపతి చంద్ర "స్మారక కథానికల పోటి-2026, ఆనందనిలయం, ఇం. నం.1-5-1020/4, బి.ఆర్.రావు నగర్, ఓల్డ్ అల్వాల్, సికింద్రాబాద్, తెలంగాణ. ఫిన్ కోడ్: 500 010. మిగతా వివరాలకు ఫోన్: 9963616999 సంప్రదించగలరు. -

## అంపశయ్య

ఞుఞుఞుఞుఞుఞుఞు పనులు పనితనాలు జీవన్మరణ సూత్రానికి
తులాదండంలా అటూ ఇటూ ఊగటం చూస్తున్నా/ పట్టెడ చప్పుళ్ళ పనివృత్తి కాలంగీసిన గీతలకు
వర్తమానాన్ని కోల్పోయి గతంలోకి జారిపోవటం చూస్తున్నా
మెరుపుతగ్గిన నగకు వనమ పెట్టినట్టు / మసిబారుతున్న జీవితాలకు మెరుగెట్లా అద్దేది!?
సిరాకు మంటకు సింధువై కష్టాల కొలిమికి బంధువై
గజ్జె గజ్జెను అతికినట్టు పుస్తెలతాడును పేనినట్టు / చిరుగుతున్న బతుకు బట్టను అతికేదెట్లా..అల్లేదెట్లా!?/ బెత్తెడు తీగను కమ్మెచ్చుతో బారెడు సాగదీసినట్టు
కుంచించుకు పోయిన కులవృత్తిని పొడుగుచేసేదెట్లా!?
యంత్రం మంత్రం చేసినట్టు వస్తువుల్ని సృష్టిస్తుంటేచేతివృత్తుల చేవచచ్చి మనుగడ కుంపటో మసైపోతుండే
ఊపిర్నిగొట్టంతో ఎంత ఊదినా ఊహలే మిగులుతుండే
వెలుగు జిలుగుల మధ్య నగలు వగలు పోతుంటే
షోకేసుల్లో బంగారం నాజుగ్గా సింగారం అవుతుంటే
మనసు పారేసుకునే మాయాజగత్తులోకి జారిపోతిమి
వృత్తిని నమ్ముకున్న కర్మచారి బోరుమంటుంటే
కంసాలి కన్నీటి బరువు ఏ త్రాసు తూస్తుంది
పెట్టుబడులు రాబడులు అంతా మాయాబజారై
మార్కెట్లో మంత్ర దండాన్ని తిప్పుతుంట
కులవృత్తికి సాటిలేదు గువ్వల చెన్నా..ఒట్టిమాటే పాటే
ఆకళ్లతో కేకళ్లతో కళ్లతో కన్నీళ్లతో మెదళ్లతో చూస్తే
కుమ్మరి సారే సాలెల మగ్గం/ కమ్మరి కొలిమి కంసాలి కుంపటి అన్నీ...
అన్నీ ఇప్పుడు "అంపశయ్య"పైనే...!

డా.కటుకోఝ్వల రమేష్
సెల్:9949083327

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అక్రూరుడితో శ్రీకృష్ణుడు మథురకు ప్రయాణం

## శ్రీ మహాభాగవత కథ-63





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం|| చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి**
**పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**

కంసుడి ఆజ్ఞానుసారం అక్రూరుడు రథం ఎక్కి వ్రేపల్లెకు పయనమయ్యాడు. ఈ లోపున కేశి అనే రాక్షసుడు కూడా అశ్వరూపంలో, వాయువేగంతో వ్రేపల్లెకు బయల్దేరాడు. వాడు వ్రేపల్లెకు రాగానే అతడి భయంకరమైన సకిలింపుల వల్ల వెలువడిన ధ్వనికి గోవులు, ఆడవారు, మగవారు, పసిబిడ్డలు భయభ్రాంతులయ్యారు. ఆ మందలో కృష్ణుడు ఎక్కడున్నాడా అని వెతికాడు రాక్షసుడు. అతడిని చూసి గుర్తించిన కృష్ణుడు వాడిని యుద్ధానికి పిలిచాడు. ఇద్దరి మధ్య యుద్ధం జరిగింది. కృష్ణుడు తన చేతిని వాడి నోట్లోకి చొప్పించి, వాడి పండ్లన్నీ రాలిపోయేట్లు చేశాడు. చివరకు వాడు తన మాయారూపాన్ని వదిలి తన్నుకుంటూ, అరుస్తూ, నేలకూలాడు. వాడి దేహం రెండుగా చీలిపోయింది. అలా కృష్ణుడు కేశి అనే ఆ రాక్షసుడిని సంహరించాడు.

అప్పుడక్కడికి నారద మహర్షి వచ్చాడు. భూభారాన్ని తగ్గించడానికి అవతరించాడు కృష్ణుడని స్తుతించాడు. ఇంకా ఆయన చేతుల్లో చావడానికి చాణూరుడు, ముష్టికుడు, కువలయాపీడమనే ఏనుగు, కంసుడు, శంఖుడు, కాలయవనుడు, మురాసురుడు, నరకాసురుడు, పౌండ్రక వాసుదేవుడు, శిశుపాలుడు, దంతవక్త్రుడు, సాల్వుడు మొదలైన వారున్నారని అన్నాడు. ఇంకా ఆయన చేయాల్సిన పనులు అనేకం వున్నాయని, అవన్నీ లెక్కపెట్టడం ఎవరి తరం కాదని అన్నాడు నారదుడు. ఇలా చెప్పి నారదుడు కృష్ణుడిని స్తోత్రం చేసుకుంటూ వెళ్లిపోయాడు.

ఒకనాడు గోపబాలురు కృష్ణుడితో కలిసి అడవికి పోయి పశువులను మేపుతుంటే మయుడనే రాక్షసుడి కొడుకు వ్యోముడు ఒక గొల్ల పిల్లవాడిలాగా వచ్చి వారిలో కలిశాడు. పిల్లలు ఆడుకునే దొంగాటలో చేరి, నలుగురైదుగురిని తప్ప మిగతా పిల్లలను కొండగుహాలోకి తీసుకుపోయాడు. వారందరినీ దాంట్లో వుంచి పెద్ద బండతో ద్వారాన్ని కప్పేసి ఏమీ తెలియనివాడిలాగా వెనక్కు వచ్చాడు. ఇది గ్రహించిన శ్రీకృష్ణుడు వాడిని ఒడిసి పట్టాడు. విడిపించుకోవడానికి వాడికి బలం సరిపోలేదు. కృష్ణుడు వ్యోమాసురుడిని చంపాడు. తరువాత పర్వత గుహ దగ్గరికి వెళ్లి బండను తొలగించి, గొల్ల పిల్లలను బయటకు తెచ్చి అంతా కలిసి వ్రేపల్లెకు వెళ్లారు.

ఇది జరిగిన నాటి మర్నాడు రథం ఎక్కి గోకులానికి పోతూ అక్రూరుడు, శ్రీకృష్ణ దర్శనానికి పోతున్న తన అదృష్టానికి ఆనందించాడు. అలా తాను పోవడానికి కారణమైన కంసుడు తనకు నిజమైన స్నేహితుడని భావించాడు. తనను చూసి కృష్ణుడు ఏవిధంగా తలుస్తాడోనని విచారించసాగాడు. వ్రేపల్లెకు చేరుకుంటూ,కృష్ణ బలరాములు సంతోషంగా సంచరించే బృందావనం చూశారు. చూసి అందులోకి ప్రవేశించాడు. అక్కడ గొల్లవారు గోవులను పిలిచే శబ్దాలను వినసాగాడు. పశువుల వెంట లేగదూడలను ఎత్తుకుని నడుస్తున్న గొల్లవారిని చూశాడు. మరింత ముందుకు పోయి కృష్ణ ధ్యానంలో వుండి అతడి కొరకు ఎదురుచూస్తున్న గోపికా స్త్రీలను చూశాడు. ఈ విధంగా బలరామకృష్ణుల రక్షణలో వున్న వ్రేపల్లెలోకి అక్రూరుడు ప్రవేశించాడు.

రథం దిగి కృష్ణుడిని చూడాలన్న తహతహతో వున్న అక్రూరుడు ఒకేసారి బలరామకృష్ణులను చూశాడు. కన్నుల నుండి ఆనంద భాష్పాలు రాలుతుంటే వారి పాదాలకు వినయంగా మొక్కాడు. భక్తులంటే ప్రేమ గల కృష్ణుడు హస్తం చాచి అక్రూరుడిని కౌగలించుకున్నాడు. ఆ తరువాత అక్రూరుడు బలరాముడికి నమస్కారం చేశాడు. ఆయన కూడా అక్రూరుడిని కౌగలించుకుని, చేయి పట్టుకుని, కృష్ణుడితో సహా ఇంటికి పోయారు. కుశల ప్రశ్నల అనంతరం నందుడు అక్రూరుడితో సంభాషించాడు. మామ కంసుడిని గురించి, తల్లితండ్రులు దేవకీ-వసుదేవుల గురించి అక్రూరుడిని అడిగాడు కృష్ణుడు. అక్రూరుడు వచ్చిన కారణం కూడా చెప్పమన్నాడు. నారదుడు కంసుడి దగ్గరికి వచ్చి బలరామకృష్ణుల సంగతి చెప్పడం దగ్గరనుండి, ధనుర్యాగం పేరు చెప్పి వారిద్దరిని తీసుకురమ్మని కంసుడు తనను పంపడం దాకా అన్ని విషయాలు చెప్పాడు అక్రూరుడు.

ఇదంతా విన్న కృష్ణుడు తన చుట్టూ వున్న నందుడు మొదలైన గోపకులను చూసి, కంసుడు యాగానికి పిలిచాడు కాబట్టి తప్పక వెళ్లాలి కదా! అన్నాడు. పాలు, పెరుగు, నెయ్యి, కట్నకానుకలు తీసుకుని వాహనాలలో బయల్దేరమని వారికి చెప్పాడు. అక్రూరుడు కృష్ణుడిని మధురకు తీసుకు పోతున్నాడని తెలిసి గోపికలు కలత చెందారు. ఆయన పోకుండా చేసే ఉపాయమేమైనా వున్నదా అని ఆలోచించారు. విరహతాపంతో భ్రాంతిని పొందారు. గోవిందా! దామోదరా! మాధవా! అంటూ స్వరబద్ధంగా పాటలు పాడారు. తన వెంట వస్తానన్న గోపికల ప్రయాణాన్ని నిలిపి వేశాడు కృష్ణుడు. నందుడు మొదలైన గోపాలురంతా తన వెంట రాగా అక్రూరుడు నడుపుతున్న రథాన్ని ఎక్కి మథురా పట్టణ మార్గాన బయల్దేరాడు కృష్ణుడు.


దారి మధ్యలో బలరామకృష్ణులు, అక్రూరుడు యమునానదిని చూశారు. కాలింది మడుగులో నీళ్లు తాగి బలరామకృష్ణులు చెట్టునీడన రథం మీద కూచోగా, అక్రూరుడు నదిలో దిగి వేదమంత్రాలను జపిస్తూ స్నానం చేశాడు. అక్రూరుడికి బలరామకృష్ణులు కాసేపు నీళ్లలో రథం మీద కూచున్నట్లు, కాసేపు చెట్టుకింద రథం మీద కూచున్నట్లు కనిపించారు. అక్రూరుడికి ఆశ్చర్యం వేసింది అలా చూడగానే. కాసేపైన తరువాత అక్రూరుడు నదీ జలాల్లో ఆదిశేషుడిని చూశాడు. స్తోత్రం చేశాడు ఆయన్ను చూసి. తనను పలుపలు విధాలుగా స్తోత్రం చేస్తున్న అక్రూరుడికి యమునా నదీ జలాల్లో చతుర్భుజ శంఖ చక్రాది చిహ్నాలతో తన స్వరూపాన్ని చూపించి అంతర్ధానమయ్యాడు కృష్ణుడు. ఆ తరువాత అక్రూరుడు నీళ్లలో నుండి బయటకొచ్చాడు. 'విచిత్రాలన్నీ నీలోనే వున్నాయి మహాత్మా!' అని కృష్ణుడికి చెప్పి, సాయం సమయానికి మథురా పట్టణానికి చేరుకునేట్లుగా రథాన్ని తోలాడు. చేరి, రథాన్ని తీసుకు పొమ్మని అక్రూరుడికి చెప్పాడు కృష్ణుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# కొండమెట్లు ఇదీ (ఒక విజేత) ఆత్మకథ

సిఆర్‌నాయుడు గారి ఆత్మకథ ఇది. వ్రాసింది తానే అయినా రాయడానికి దపురికొల్పింది- వారి శ్రీమతి శశికళ. "అలా రాస్తే మన పిల్లలు వాళ్ళ పిల్లలు రాబోయే తరాల వాళ్ళు- వెనుక తరాలను చూసుకొని ఆనందపడతారు కదా! అన్న మాటలే కారణం. అయితే రచయిత ఎంచుకొని ఎరుకపరచిన విషయాలు కేవలం తమ వ్యక్తిగత కుటుంబ విషయాలు మాత్రమే కాదు ప్రస్ఫుటంగా కనబడే ఇతరులకూ ఉపయోగపడేవే. చేరెడ్డి రామచంద్ర నాయుడు అనే పల్లెటూరు పిలగాడు స్వయంకృషితో ఎలాచదువుకుని ఉద్యోగం సంపాదించుకొని దానిని ఎలా నిర్వహించారో, ఇంకా రెండేళ్ల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకొని మందుల పరిశ్రమలోకి ఎందుకు, ఎలా ప్రవేశించారో, స్టాక్ మార్కెట్లోకి దిగి నాలుగు రాళ్లు వెనకేసుకున్న తీరు, పల్లె జీవితం నుంచి తాను మహానగరంలో నిలదొక్కుకున్న తీరును రాసుకుంటూ పోతే.. అది లికొండ మెట్లులి ఆత్మకథ అయింది. జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదు. దైవ దర్శనం కావాలంటే ఏడుకొండల మెట్లు ఎక్కి వెళితే అది భక్తి యాత్ర. నిజ జీవిత సోపానం మీద విజేతగా మెట్టు మెట్టును అధిగమిస్తూ పోతే అప్పుడు అందరి దృష్టిని ఆ విజేత జీవన యానం ఆకర్షిస్తుంది. ప్రచార ఆర్భాటం లేకుండా, పారదర్శకంగా నిజాయితీగా ఉద్యోగ జీవితంలోనూ నిజజీవితంలోనూ పాటించిన విలువలు.. ఇతరులకూ ఆదర్శప్రాయం అవుతుంది. అలా తామూ తమ జీవితంలో విజేతలు కావడానికి మార్గదర్శకం అవుతుంది ఈ పుస్తకం.

లికొండమెట్లులి ఆత్మ కథలో తన బాల్యాన్ని, విద్యార్థి దశలో చదువు, అప్పుడే రాజకీయ కార్యక్రమాలు, తనపై గురువుల ప్రభావం, అదే క్రమంలో ఆయన మీద వారి అమ్మానాన్నల ప్రభావమే కాదు తన జీవితంలో రెండవ మలుపు ఐన వివాహం, ఉద్యోగం ఆ తరువాత వ్యాపార నిర్వహణ చివరగా వర్తమానంలో తన జీవన కార్యకలాపాల గురించి సాగిన కథనం ఇది. చదువుకున్న మహిళ చరిత్రను తిరగరాస్తుందంటారు. అలా శ్రీమతి శశికళ తన భర్త పురోగమంలో




నీడలా ఉంటూ కుటుంబ జీవనంలో గృహిణిగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూనే ఆమె కూడా పిల్లల చదువులు శ్రీవారి జీవితంలో అడుగడుగునా తన వంతు సహకారాన్ని అందిస్తూ, ఒక దశలో వ్యాపారంగంలోకి కూడా దిగి కుటుంబ జీవనాన్ని వంటావార్పుకే పరిమితం చేయకుండా శ్రీవారు చేసే మంచి పనులకు కొంత సహాయం చేయడం, కొత్త కొత్త దేశాలు, ప్రదేశాలు తిరుగుతూ లైఫ్ ని సెలబ్రేట్ చేసుకోవడంలో సమన్వయ, సమతూకాన్ని ఎలా పాటించారో కూడా చెప్పకుండా చెప్పినట్లు మనకు అర్థమవుతుంది. ఈ ఆత్మకథ రాయడంలో కూడా ఆమె పరోక్ష పాత్ర ఎలాంటిదంటే, ఎప్పటికప్పుడు న్యూస్ రిపోర్టులు ఫోటోలు కట్ చేసి ఫైల్ చేస్తూ రావడం వల్ల ఇందులో ఎన్నో గడిచిపోయిన విషయాలలోని వాస్తవాలు చోటుచేసుకుని పాఠకులను ఆసక్తితో చదివిస్తాయి. మరీ ముఖ్యంగా చెప్పుకోవాల్సింది- రచయిత భాష, వ్యక్తీకరణ శైలి. ప్రధానంగా ఆయన రచయిత కాకపోయినా సెల్ఫ్ ఎడిటింగ్ తో సగటు వ్యక్తులకు సాధ్యం కాని, సాంకేతిక విషయాలను పారిభాషిక పదాలను, సంక్షిప్త (యాక్రనిమ్స్)పదాల వివరణ, సరళంగా.. ఏ విషయాన్ని అయినా శుబోధకంగా ఆసక్తికరంగా చదవడానికి ఎంతగానో దోహదపడింది.కొండ మెట్లులి ఆత్మకథలో చదువు పరిశ్రమ కుటుంబం స్టాక్ మార్కెట్ విశ్రాంతి అన్న మెట్లు, అధ్యాయాలుగా ఉన్నాయి. ఎక్కడా అచ్చుతప్పులు లేని 195 పేజీలలో అందమైన ముద్రణ, కొన్ని ముఖ్య ఘట్టాలను మనకు దృశ్యమానం చేసే దాచిపెట్టిన వర్ణచిత్రాల కూర్పుతో రచయితగా కూడా తన ఆత్మ కథను మరో మెట్టు ఎక్కించారు సిఆర్ నాయుడు గారు.(వెల ₹150. ఈ పుస్తకం ప్రగతి ప్రింటర్స్ అచ్చువేయగా నవోదయ బుక్ హౌస్ హైదరాబాదులో దొరుకుతుంది) రచయిత ఈ పుస్తకాన్ని మా 'డైమండ్ శశికళకి' అంటూ అంకితం చేశారు.

రచయిత 9వ తరగతి చదువుతుండగా తన తల్లిని చికిత్స కోసం చిత్తూరు జిల్లా దామల్ చెరువు సమీపంలోని తమ, కొమ్మేపల్లి గ్రామం నుండి రాయవెల్లూరుకు తీసుకు వెళ్లడంతో ప్రారంభమవుతుంది. చదువురాని తండ్రి, ఆడ దిక్కులేని కుటుంబాన్ని, అక్క మేనమామలు, కృష్ణాపురం తీసుకెళ్లిపోతారు. విద్యార్థి నాయకుడిగా 'సినయ్యవారు' గా తరగతి గదిలోనూ,స్కూలు లోనూ పేరు పద్దారు. భారతంలోని ఆదిపర్వం పుస్తకం చదివి టీకా తాత్పర్యాలు చెబుతుంటే దగ్గర బంధువులు కూడా చేరి వినడానికి కూర్చున్నవారే. నాగలి పట్టి కొండ్ర వేయడంలోనూ, చెరుకు గానుగాడించి బెల్లం తయారు చేయడంలోనూ, తాళ్లు పగ్గాలు పేనడంలోనూ నేర్పరి. బాల్యంలోనే సూక్ష్మ ఏకసంథాగ్రహి కావడం వల్ల,ఒక ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో రాసిన వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలపగా ఆ తెంపు తెగువ తన జీవితాంతం అండగా నిలబడ్డాయి అంటారు రచయిత. చంగల్ రాయుడు అనే టీచర్ 'నీకు ఆ కెపాసిటీ ఉంది, సివిల్స్ రాయమని ఆ దశలోనే టార్గెట్ పెట్టడంతో తనకు గురి కుదిరింది' అని రాస్తారు.

మొదటినుండి విద్యార్థి నాయకుడిగా విద్యార్థి రాజకీయాల్లో పాల్గొన్న నాయుడు గారు, పాఠ్య గ్రంథాలనే కాకుండా రిఫరెన్స్ పుస్తకాలు చదవడం వల్ల అవి తన విశ్లేషణా సామర్థ్యాలు పెంచాయని చెబుతారు. అందుకు గ్రంథాలయంలో ఎక్కువ సమయం అంటిపెట్టుకొని ఉండటం వల్ల అదే ఆయన క్యాంపస్‌లో కేరాఫ్ అడ్రస్ గా మారింది. అప్పట్లో ఎస్వీయూ లోనే డిగ్రీ కోర్సులు ఉండడం చేత బి.ఎ చదువుతూ ఉండగానే ఫైనల్ ఇయర్ లో సివిల్స్ రాస్తే, ఇంటర్వ్యూ దాకా వెళ్లారు. అప్పటికి ఆయనే క్యాంపస్లో అలాంటి విజయం సాధించిన మొదటి వ్యక్తి. 1975లో రెండవసారి కూడా ఇంటర్వ్యూలో ఫెయిల్ కావడంతో లెక్చరర్ కావాలని సోషియాలజీ లో యం.ఏ. చదివిన ఆయన రెసిడెంట్ ట్యూటర్ గా ఉద్యోగం చేశారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు తనకు ఒక సంవత్సరం జూనియర్. అప్పుడే గ్రూప్ వన్ ప్రకటన రావడం, అందులో డీఎస్పి గా ఎంపిక కావడంతో ఈ అధ్యాయం ముగుస్తుంది. **(మిగతా వచ్చేవారం)**

# ధైర్యసాహసాల యువరాణి - లాస్య

బాల సాహిత్యం అనగానే మనకు గుర్తుకు వచ్చేది బాలల కథలు, గేయాలు మాత్రమే. కానీ బాలల ఊహాశక్తిని పెంచడానికి, వినోదాన్ని అందించడానికి, మానసిక, నైతిక, సామాజికా భివృద్ధికి, భాషా నైపుణ్యం సాధించడానికి బాలల నవల ప్రధాన భూమిక పోషిస్తుంది.

జానపద నవలలో కల్పనలు,ఊహలు, రాజకుమారులు, మాంత్రికులు, మంత్ర తంత్రాలు, అంతఃపురాలు కనిపిస్తాయి. అన్నిటికంటే ఎక్కువగా సాహస ప్రవృత్తి కనిపిస్తుంది. మానవాతీత శక్తుల పాత్రలు ప్రధానంగా కనిపిస్తాయి. డాక్టర్ ఎం. హరి కిషన్ గారి యువరాణి లాస్య అనేది పిల్లల బొమ్మల వీరోచిత జానపద నవల. ఇందులో పైన చెప్పుకున్న అన్ని అంశాలు సృశించబడ్డాయి. చదవడం మొదలు పెడితే ఒక్క ఉదుటన చదివింపజేస్తుంది. భాష సరళంగా ఉండి పిల్లలకు ఏమాత్రం కష్టం లేకుండా ఆసక్తికరంగా సాగిపోతుంది. పిల్లల ఊహలకు అందని సంఘటనలతో, సంభ్రమాశ్చర్యాలను కలిగింపజేస్తూ, యువరాణి లాస్యకు మనసులో మద్దతును కలిగింపజేస్తూ, లాస్యకు ఏమీ కాకూడదను కుంటూ చదివింపజేస్తుంది.

రచయిత ఎం.హరి కిషన్ గారు తాను నివసించే పరిసర ప్రాంతాల పేర్లను ఉపయోగిస్తూ, సహజత్వానికి దగ్గరగా ఉండడం కోసం ప్రాంతీయ యాసను ఉపయోగిస్తూ నవలలో పెద్దపెద్ద బొమ్మలతో పిల్లలను అలరింప చేస్తారు. కందనవోలు, జోలాపురం, నల్లమల అడవి, బురద వ ం ట్ట , దుంకింది, ఇంగోసారి చేసినావనుకో, పెరుక్కొని తింటూ లాంటి ప్రాంతీయ పదాలు అలవోకగా పలికిస్తారు. "వీరులు ఎవరైనా సరే స్నేహితులు ఆపదలో ఉన్నప్పుడు వాళ్లని ఒంటరిగా వదిలివేసి తమ దారి తాము చూసుకోరు". "ప్రతి సమస్యకు ఒక పరిష్కారం తప్పక ఉంటుంది. మూరులు తొందరపడతారు. తెలివైన వాళ్లు మంచి చెడు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటారు." ముత్యాల్లాంటి వాక్యాలు మనకు కనిపిస్తాయి. ఇక కథనం లోకి వెళ్తే కందనవోలు రాజ్యానికి హరి భూపాలుడు చక్రవర్తి. మంచి పరిపాలనా దక్షుడు. ఆయన భార్య పేరు చంద్రమౌళినీదేవి. వారి ముద్దుల ఏకైక సంతానం లాస్య. మగ పిల్లలతో సమానంగా పెరిగింది. అన్ని విద్యలు నేర్చుకుంది. తండ్రి తర్వాత రాజ్యానికి రాజయ్యే అర్హతలన్నీ ఉన్నాయి. అందరూ కూడా లాస్యే రాజని అనుకున్నారు. కానీ రాజు గారి తమ్ముని కొడుకు మహీపాలుడికి ఆ రాజపీఠంపై కన్ను పడింది. రాజు పెద్దపులి బారిన పడి మంచానికి పరిమితమైతే అల్లకల్లోలమవుతున్న రాజ్యాన్ని చక్కదిద్దడం కోసం అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంటుంది లాస్య. రాజ్యంలో సమస్యగా మారిన నల్లత్రాచు దొంగల ముఠా ఆట కట్టించడానికి పెళ్లికూతురు వేషం వేసి ముఠాను అంతం చేస్తుంది. దొంగలు నల్లమలలో దాచిన ధనాన్ని తేవడం కోసం కొద్దిమంది సైన్యంతో వెళుతుంది. ఇలాంటి అవకాశం కోసం కాచుక్కూర్చున్న మహీపాలుడు తనకు అనుకూలురైన సైనికులను వచ్చే మార్గమధ్యంలో




లాస్యను హతమార్చమని పంపుతాడు. వారికి దొరకకుండా నది ప్రవాహం వెంట లోయలోకి దూకు తుం ది లాస్య. లోయ క్రింది మైదానం మొత్తం కుందేళ్ళ రాజ్యం. అక్కడ కుందేళ్లు మనుషుల్ని వేటాడతాయి. వాటి నుండి ధైర్య సాహసాలతో తప్పించు కుంటుం ది. గద్ద నుండి కుందేళ్ళను కాపాడు తుంది. వాటికి మచ్చికవు తుంది లాస్య. ఆ లోయలో నుండి బయటపడే మార్గాన్ని చెప్తాయి కుందేళ్లు. ఇక్కడకు పున్నమి రోజు రాత్రి రెక్కల గుర్రం స్నానం ఆచరిం చడానికి వస్తుందని, దాని మీద వెళ్ళమని చెప్తాయి కుందేళ్లు.నల్లమల లోని భైరవకోన రాజు ప్రపంచాన్ని జయించాలంటే రెక్కల గుర్రాన్ని కాళికాదేవికి బలివ్వాలని తెలుసుకుంటాడు. దాన్ని పట్టుకోవడం కోసం వలపన్నుతాడు. రెక్కల గుర్రం, లాస్య బంధీలవుతారు. లాస్యకు ఒంటికన్ను రాక్షసుడిని కాపలాగా ఉంచి రెక్కల గుర్రాన్ని కాళికాదేవికి బలివ్వడానికి తీసుకువెళతారు. లాస్య అక్కడి నుంచి తప్పించుకొని రెక్కల గుర్రాన్ని కాపాడి మహీపాలుని చేతుల్లో తమ రాజ్యం చిన్నాభిన్నం కాకుండా రక్షించుకుంటుంది. ధైర్యంతో సాహసాలు చేస్తూ ఒంటికన్ను రాక్షసుడి నుండి ఎలా బయటపడిందో, రెక్కల గుర్రాన్ని ఎలా రక్షించిందో తెలుసుకోవాలంటే 72 పేజీల నవల చదవాల్సిందే.

రచన : డాక్టర్ ఎం.హరికిషన్, ప్రతులకు : కృష్ణవేణి పబ్లికేషన్స్ , 27-20-46, మ్యూజియం రోడ్ , గవర్నర్ పేట విజయవాడ -02 9849065280

# పుస్తకాల తోటలో (67)

డా: అమ్మిన @ 77298 83223

బాల సాహిత్యం వ్రాసేవారు కొందరైతే వ్రాయించేవారు మరికొందరు, అలా రెండవ కోవకు చెందినవారు మద్దిరాల మాస్టారు, ప్రాథమిక విద్య బోధక ప్రవీణుడు, నిత్య ప్రయోగ శీలి, పద్య ప్రేమికుడు, అయిన మద్దిరాల గారి శిష్యులు నిజంగా అదృష్టవంతులు, ఎందుకంటే ప్రతి విద్యార్థి లోని ప్రతి భను వెలికి తీసే ప్రజ్ఞ ఆయన సొంతం కనుక, అందులో భాగంగానే ఆయన పని చేస్తున్న ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకం దగ్గర కంకణాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులలోని కథా సృజనలతో కలగలిపి "విరిసిన మొగ్గలు" పేరుతో కథా సంకలనం అందించారు ఆ కథలతో పాటు పిల్లలు రాసిన పద్యాలు కథకు ముగింపు అనే అభిప్రాయం కూడా జత చేసి దీనినో కదంబంగా ఏర్చికూర్చిన మద్దిరాల గారు అభినందనీయులు, ఈ రచనలు చేసిన పిల్లలంతా ఐదు, ఆరు, ఏడు, తరగతులు చదివే వారు కావడం ఒక విశేషం, ఏ మొత్తం 16 కథలూ పిల్లల ఆలోచనలకు పరిశీలనకు అద్దం పట్టాయి అనవచ్చు, పలకలకు ప్రసిద్ధి అయినా మార్కాపురం కు ఆ పేరు ఎలా వచ్చిందో వివరిస్తూ అందుకు గల జానపద కథను సరళమైన శైలిలో ఆసక్తికరంగా వ్రాసింది ఐదవ తరగతి విద్యార్థిని దుర్గా భవాని, ఆ ఊరికి ఆ పేరు ఎలా వచ్చిందో తెలుసుకోవాలి అంటే




మార్కాపురం కథ చదవా ల్సిందే మరి. సహన గుణంతో ఎంతటి కఠినా త్ముడినైనా మార్చవచ్చు అనే విషయం నిజం చేసి చూపించాడు ఏడవ తరగతి విద్యార్థి జె .వీరాం జనేయులు తాను రాసిన "పెద్దరికం" కథ ద్వారా... చూడటానికి ఒకేలా ఉన్నా వారి వారి ప్రవర్తన ను బట్టి ఎవరు మంచో ఎవరు చెడ్డనో తెలుసుకోవాలి అనే విషయాన్ని ఉప్పుకప్పురంబు... అనే వేమన పద్యం ప్రేరణతో వ్రాసి న ఎంచక్కని కథ "భలేమేకు", పేరుతో మొదలు కథనం అంతా ఆసక్తిమయంగానే ఉన్న ఈ కథ రచయిత్రి ఐదో తరగతి విద్యార్థిని బి .రాజేశ్వరి, దీనిలోని మరికొన్ని కథలు పిల్లలు చెప్పిన మూలంతో తనదైన సౌజన్యం కలగ లిపి కథలు అందించారు ఈ పుస్తక సంకలన కర్త మద్దిరాల గారు, మంచి మిత్రులు, పరిష్కారం, కథలు ఈ కోవకు చెందినవె...!! పిల్లలకు అల్లరి గుణం సహజమే కానీ దాని స్థాయి పెరిగితే కలిగే అనర్థాల గురించి ఆకళింపు చేసినవి తనవారు లేనిచోట, బుద్ధి వచ్చింది, కథలు వీటిని వ్రాసిన కృపాకర్, కోటేశ్వర రావు, అనే 6 ,5, తరగతులు చదివే విద్యార్థులు వారిలో గల పశ్చాత్తాప భావానికి ఈ కథలు అద్దం పడతాయి, తండ్రి కి జరిగిన అగ్ని ప్రమాద సంఘటనతో శ్రావ్య అనే అమ్మాయిలో డాక్టర్ చదవాలనే కోరిక ఎలా కలిగిందో తెలియాలి అంటే ఏడవ తరగతి విద్యార్థిని సి,హెచ్ శ్రావణి వ్రాసిన "డాక్టర్ శ్రావ్య" కథ చదవాల్సిందే.. ఆడపిల్ల చదువు విలువ చాటిన ఈ కథ తల్లిదండ్రు లకు కనువిప్పు కలిగిస్తుంది అనడంలో సందేహం లేదు, కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవటం ద్వారా కలిగే ప్రయోజనం "ఆదర్శ విద్యార్థి" కథ చదివితే తెలుస్తుంది,ఈ కథ లో..మహేష్ అనే చిన్న వయసు విద్యార్థి బడి లో ఏడాది మధ్యలో చేరిన అందుకు తనను హేళనగా చూసిన ఎవరిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోయి.. ఇష్టపడి చదివి తరగతిలో మొదటి స్థానం పొందిన మహేష్ తనను హేళన చేసిన వారితోనే అభినందనలు అందుకుంటాడు, నేటి కాలపు విద్యార్థులందరికీ ఈ కథ నిజంగా ఆదర్శనీయం. ఇలా ప్రతి కథ ఒక అర్థం పరమార్థం కలిగినవే..!ఈ కథలన్నీ కంకణాలపల్లి విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు నిదర్శనాలు, కేవలం కథలకే పరిమితం కాకుండా తమ గురువుగారికి ఇష్టమైన పద్య ప్రక్రియలో కూడా రాణింపు సాధించిన ముగ్గురు చిన్నారులు బడి చదువుల ప్రయోజనం గురించి ముచ్చటైన మూడు పద్యాలు రాయడం ఈ పుస్తకంలో మరో విశేషం. చిన్నారుల సృజనలను వెలికి తీయడం ఒక ఎత్తు అయితే వాటిని అందమైన పుస్తక రూపంలో ప్రచురించిన గాయత్రి ప్రచురణల నిర్వాహకులు జూటూరు తులసీదాస్ గారు అభినందనీయులు, కూర్పరి మద్దిరాల గారు ఆదర్శనీయులు, ఈ ప్రేరణాత్మక పుస్తకం బాల సాహితీ అభిమానులంతా విధిగా సొంతం చేసుకోవాలి. విరిసిన మొగ్గలు టకథల కదంబంఊ కూర్పు: మద్దిరాల శ్రీనివాసులు, పేజీలు: 52, వెల:30/- రూ, ప్రతులకు: మద్దిరాల సెల్:90106 19066.

# సిమ్ లేకుండా వాట్సప్, టెలిగ్రామ్‌లు ఇకపై పనిచేయవు - కేంద్రం కొత్త నిబంధనలు

ఈ రోజు, కేంద్రం కమ్యూనికేషన్ యాప్స్ (వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై తదితరాలు) వాడకంపై కీలకమైన మార్పులు చేసినట్లు ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం, ఈ యాప్స్ సేవలు సిమ్ కార్డు బైండింగ్ ఆధారంగా మాత్రమే అందుబాటులో ఉంటాయి. అంటే, ఇకపై సిమ్ కార్డు లేకుండా వాట్సప్ లేదా టెలిగ్రామ్‌ను ఉపయోగించడం సాధ్యం కాదు. కేంద్రం జారీ చేసిన ఆదేశాల మేరకు, సిమ్ కార్డు తొలగించినా లేదా డీయాక్టివేట్ చేసినా, ఈ యాప్స్ ఆటోమేటిక్‌గా ఆగిపోతాయి. ఈ నిబంధనలు 90 రోజుల్లో అమల్లోకి రానున్నాయి, అంటే తక్కువ కాలంలోనే ఈ మార్పులు అమలులోకి రాగలవు.

పాత విధానంలో మార్పు:

ప్రస్తుతం, యాప్‌లను సాధారణంగా ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్ కార్డు ధ్రువీకరణ కోసం మంజూరు చేయబడుతుంది. కానీ, చాలా మంది సిమ్ కార్డు తొలగించినా లేదా డీయాక్టివేట్ చేసినా సేవలను కొనసాగిస్తున్నారు. దీనివల్ల, దేశం లోపల కాకుండా, ఇతర దేశాల్లో ఉన్న సైబర్ నేరగాళ్లు కూడా ఈ యాప్స్‌ను వాడటం సాధ్యమయ్యింది.

ఈ కొత్త సిమ్ బైండింగ్ నిబంధన వలన సైబర్ క్రిమినల్స్ వీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు సహాయపడుతుందని సైబర్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల, మోసపూరిత కార్యకలాపాలు, ఫేక్ ప్రొఫైల్‌లు, అజ్ఞాత కాని కమ్యూనికేషన్ వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంది.

నూతన నిబంధనల ప్రభావం

సమయ పరిమితి: ఇప్పుడు, వెబ్ బ్రౌజర్ ద్వారా యాప్‌ను వాడితే, ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్ అవుతుంది. క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్: సేవలను తిరిగి ప్రారంభించడానికి మొబైల్ సిమ్ తో లాగిన్ కావాలి, దీని ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుంది. సీబీఆర్ వరియంౖ పర్యవేక్షణ: దేశంలో ఉన్న యూజర్లను సింపుల్‌గా ట్రాక్ చేయడం, అప్రమత్తం చేయడం ఎప్పటికప్పుడు సులభం అవుతుంది.



## మహీంద్రా-పీఎన్‌బీ విద్యుత్ వాహన రుణ భాగస్వామ్యం




మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎమ్ఎల్ఎమ్ఎమ్ఎల్) మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మధ్య వాహన రుణ సదు-పాయాల కోసం కుదిరిన అవగాహన పత్రం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పీఎన్‌బీ విస్తృత శాఖల నెట్వర్క్ ద్వారా వినియోగదారులకు సులభమైన ఆర్థిక సాయాన్ని అందించే మార్గం సుగమమైందని ఇరు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారుబీ మూడు లక్షల విద్యుత్ వాణిజ్య వాహనాల విక్రయ మైలురాయిని దాటిన ఎమ్ఎల్ఎమ్ఎమ్ఎల్ అందించే త్రీ-వీలర్ మరియు ఫోర్-వీలర్ ప్రయాణ-సరుకు వాహనాలకు అనువైన రుణ పథకాలు, సులభ వాయిదా విధానాలు (గ్రామీణ-అర్ధపట్టణ వినియోగదారులకు మరింత చేరువవుతాయని, పర్యావరణహిత రవాణా ప్రోత్సాహం వేగవంతమవుతుందని వెల్లడించాయిబీ మహీంద్రా సమూహం యొక్క స్థిరత్వ దృష్టి, గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలు, పీఎన్‌బీ యొక్క కస్టమర్-కేంద్రీకృత బ్యాంకింగ్ సేవలు ఈ భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తున్నాయి.

## ఎస్‌బీఐ జనరల్ హెల్త్ ఆల్ఫాను ఎంచుకోవాల్సిన 5 కారణాలు





ఎల్లప్పుడూ పెరుగుతున్న వైద్య వ్యయాలు, వయస్సుతో మారుతున్న ఆరోగ్య అవసరాలు, వ్యక్తిగతీకరణ కోరే వినియోగదారుల అభిరుచులుఅన్నీ కలిపి హెల్త్ ఆల్ఫాను ప్రత్యేక ఎంపికగా నిలబెడతాయిబీ పూర్తిగా అనుకూలీకరించుకునే స్వేచ్ఛ, 50కి పైగా కవరేజ్ ఎంపికలు, సొంత అవసరాలకు తగ్గట్టు కవరేజ్ పరిమితులు-వేటింగ్ పీరియడ్‌ల మార్పులు చేయగలగడం వంటివి వ్యక్తిగత ఆరోగ్య రక్షణను మరింత బలపరుస్తాయిబీ ₹5 లక్షల నుండి అన్‌లిమిటెడ్ సమ్ ఇన్సూర్డ్ వరకు లభించే ఎంపికలు, ఎండ్‌లెస్ సమ్ ఇన్స్యూర్డ్ అదనపు రక్షణతో పెద్ద వైద్య ఖర్చులను సులభంగా ఎదుర్కొనే వీలుంటుందిబీ వివాహం-పుట్టిన పిల్లల వంటి జీవన ఘట్టాలకు వర్తించే ప్లాన్ అహెడ్ కవరేజ్ ద్వారా వేటింగ్ పీరియడ్ నిరంతరత కొనసాగటం కుటుంబాలకు పెద్ద ప్రయోజనంబీ ఫిట్‌నెస్-హాబీ క్రీడల సమయంలో జరిగే గాయాలకు ఇండస్ట్రీ-ఫస్ట్ జిమ్ & స్పోర్ట్స్ కవరేజ్ లభించడం ఆరోగ్య-వెల్నెస్ దృష్టిని ప్రతిబింబిస్తుందిబీ క్లెయిమ్-ఫ్రీ ఏళ్లకు 10 రెట్లు కవరేజ్ పెరుగుదలను అందించే క్యూమిలేటివ్ బోనస్ వల్ల దీర్ఘకాలిక రక్షణ మరింత బలపడుతుందిబీ ఈ అన్ని లక్షణాలు కలిసి హెల్త్ ఆల్ఫాను భవిష్యత్-సిద్ధ ఆరోగ్య రక్షణను కోరుకునే కుటుంబాలకు తెలివైన, సమగ్ర మరియు విశ్వసనీయ ఎంపికగా నిలబెడుతున్నాయి.

## మైక్రోఫైనాన్స్ రంగ స్థితిగతులపై ఎంఎఫ్ఐఎన్ తాజా నివేదిక




మైక్రో ఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (ఎంఎఫ్ఐఎన్) విడుదల చేసిన 55వ మైక్రోమీటర్ ప్రకారం, 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, 718 జిల్లాల్లో కార్యకలాపాలు సాగుతున్న మైక్రోఫైనాన్స్ రంగం వార్షికంగా 16.8% తగ్గుదలను చూపిందిబీ మొత్తం పోర్ట్‌ఫోలియో రూ.3,39,510 కోట్లుగా నమోదై గత ఏడాది ఇదే కాలంలో ఉన్న రూ.4,08,049 కోట్లతో పోలిస్తే గణనీయంగా తక్కువగా ఉందిబీ రంగంలో ఎన్బీఎఫ్సీ-ఎంఎఫ్ఐలు 39.2% వాటాతో అగ్రస్థానంలో ఉండగా, బ్యాంకులు 31.4% భాగస్వామ్యం కలిగి మిగతాను స్వీయ ఉపాధి బ్యాంకులు (ఎస్ఎఫ్‌బీలు) మరియు ఎన్బీఎఫ్సీలు కలిశాయిబీ వరుసగా ఆరు త్రైమాసికాలుగా నిధుల కొరత కొనసాగడంతో దాదాపు 50 లక్షల మంది కస్టమర్లు అధికారిక ఆర్థిక వ్యవస్థ వెలుపలికి వెళ్లాల్సి వచ్చిందని ఎంఎఫ్ఐఎన్ సీఈఓ డా. అలోక్ మిశ్రా పేర్కొన్నారుబీ రిస్క్ పోర్ట్‌ఫోలియో (31-90 రోజులు) 1.09%కు మెరుగుపడటం, 98% మంది వినియోగదారులు గార్డ్‌రైలు ప్రమాణాల్లో ఉండటం రంగంలోని శాస్త్రీయ రుణ విధానాలను బలపరు-స్తున్నప్పటికీ, ఆర్థిక చేర్పుదల దశాబ్దాల పురోగతిని నిలుపుకోడానికి అత్యవసరంగా అవసరమైనది లిక్విడిటీనే అని ఆయన చెప్పారు.

## మహీంద్రా ఎలక్ట్రిక్ ఒరిజిన్ ఎస్‌యూవీల ఘన విజయోత్సవం




ఒక సంవత్సరం క్రితం భారతీయ ఎలక్ట్రిక్ మొబిలిటీని మార్చిపెట్టాలన్న లక్ష్యంతో ఎక్స్ఈవీ 9ఇ మరియు బీఈ 6ను ఆవిష్కరించిన మహీంద్రా, ఏడాది తరువాత మాటలను కాకుండా చరిత్రనే తిరగరాసిందిబీ కేవలం 7 నెలల్లో 30,000కు పైగా ఎలక్ట్రిక్ ఒరిజిన్ ఎస్‌యూవీలు విక్రయమై ప్రతి 10 నిమిషాలకు ఒక్కటి రోడ్డు మీదకి రావడం, రూ.8,000 కోట్లకుపైగా ఆదాయం సాధించడం, 200 మిలియన్ కిలోమీటర్లకు పైగా యజమానులు సవారీ చేయడం వంటి రికార్డులు బ్రాండ్ శక్తిని స్పష్టం చేస్తున్నాయిబీ ఈ ఎస్‌యూవీలు యజమానుల ప్రధాన వాహనాలుగా మారి ప్రతిరోజూ 65% వాహనాలు నడుస్తుండటం, 1,000కు పైగా వాహనాలు 20,000 కిమీ దాటడం, 60% వాహనాలు 500 కిమీకి పైగా సిటీ రేంజ్ ఇవ్వడం, లేహ్ నుంచి థార్ ఎడారి వరకు 4°C నుంచి 53°C వరకూ ప్రతికూల పరిస్థితుల్లోనూ విశ్వసనీయతను నిరూపించడం మహీంద్రా భారతీయ రోడ్ల కోసం చేసిన ఇంజనీరింగ్‌కు నిదర్శనంబీ 80% కొనుగోలుదారులు మహీంద్రాకు కొత్తవారే కావడం, బీఈ 6 సామాజిక సంస్కృతి చిహ్నంగా అభివృద్ధి చెంది ప్రత్యేక ఎడిషన్‌లు 2 నిమిషాల్లో అమ్ముకుపోవడం, బీజీఎంఐ-బీఈ 6 మరియు బ్యాట్మాన్%-%బీఈ 6 వంటి సహకారాలు బ్రాండ్‌ను నూతనస్థాయికి తీసుకెళ్లాయిబీ ఎలక్ట్రిక్‌ను కేవలం ఎంపికగా కాకుండా కోరికగా మార్చిన ఈ ఒరిజిన్ శ్రేణి, భారతీయ ఆటోమొబైల్ చరిత్రలో అపూర్వమైన మార్పుకు నాంది పలికింది.

## బీఎఫ్ఎస్ఐ రంగం హెచ్2ఎఫ్‌వై26లో బలమైన పురోగతి

ఎఫ్‌వై26 రెండవార్ధంలో బ్యాంకింగ్ రంగం పటిష్టమైన వృద్ధి దిశగా సాగుతోంది. రిటైల్ మరియు ఎంఎస్ఎంఈ విభాగాలు రుణ వృద్ధిని నడిపించగా, కార్పొరేట్ రుణాలపై కూడా డిమాండ్ పెరుగుతోంది. డిపాజిట్ వృద్ధి నెమ్మదిగా ఉన్నప్పటికీ, ద్రవ్యత మెరుగుపడడం, వడ్డీ రేట్ల స్థిరత్వం మరియు సిఆర్ఆర్ తగ్గింపుతో నిధుల ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. ఇదే సమయంలో నిమ్ము స్థిరమవుతూ, బకాయిలు తగ్గడం మరియు రికవరీలు పెరగడం వల్ల ఆస్తుల నాణ్యత బలం కొనసాగుతోంది. మొత్తం మీద, స్థిరమైన రుణ విస్తరణ, మెరుగైన మార్జిన్లు మరియు దృఢమైన ఆస్తి నాణ్యతతో బ్యాంకింగ్ వ్యవస్థ ప్రగతిశీల పనితీరుకు సిద్ధంగా ఉంది. విదేశీ విద్యా రుణాలలో ఖర్చులు పెరుగుతున్నందున వృద్ధి మితంగా ఉంటుంది. మొత్తం మీద, ఎన్బిఎఫ్సిలలో అన్‌సెక్యూర్డ్ మరియు చిన్న-టికెట్ రుణాల సమస్యలు

# చాట్‌జీపీటీ ఏ3.. ఏఐ చాట్‌బాట్ ద్వారా సెర్చ్ గమనాన్ని మార్చినది

2022 నవంబర్ 30.. చాట్‌జీపీటీ అనే ఒక ఏఐచాట్‌బాట్ పుట్టుకొచ్చింది. చూడ్డానికి వాట్సప్ తరహాలో ఓ విండో.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతుంటే ఏదో బాట్ అనుకున్నారంతా. కానీ ఆ ఒక్క అడుగు ప్రపంచాన్ని ప్రభావితం చేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేసే తొలి అడుగు అని ఎవరూ ఊహించలేదు. మూడేళ్ల తర్వాత ఇప్పుడు వెనక్కి తిరిగి చూస్తే ఆ ఏఐ చాట్‌బాట్ తీసుకొచ్చిన మార్పేమిటో ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతోంది.

ఒకప్పుడు ఏదైనా సందేహం వస్తే గూగుల్‌ను అడిగేవారు. దానికి వందల లింకులు వచ్చేవి. వాటిలో ఏది క్లిక్ చేయాలో తెలిసేది కాదు. అదే సందేహాన్ని చూసి తెలుసుకోవాలంటే యూట్యూబ్‌లో వందలాది వీడియోలు ప్రత్యక్షమయ్యేవి. పదినిమిషాలు చూస్తే గానీ అది ఉపయోగకరమో కాదో అర్థంకాని పరిస్థితి. స్పష్టంగా చెప్తేగానీ అర్థం చేసుకోలేని అలెక్సా వంటి వాయిస్ అసిస్టెంట్లు మరోవైపు. ఆ సమయంలో అడుగుపెట్టింది చాట్‌జీపీటీ. సెర్చ్ గతిని సమూలంగా మార్చేసింది. 'గూగ్లింగ్' అనేవారు కాస్త 'ఆస్క్ చాట్‌జీపీటీ' అనే స్థాయికి వచ్చారంటే ఇది చూపిన ప్రభావం అలాంటిది మరి!

### తొలి అడుగే గట్టిగా..

శామ్ అల్టమన్‌కు చెందిన ఓపెన్‌ఏఐ విడుదల చేసిన ఈ చాట్‌జీపీటీ అనతికాలంలోనే కోట్లమందికి చేరువైంది. తొలి రెండు నెలల్లోనే 10 కోట్ల మంది యూజర్లను సొంతం చేసుకుంది. 2025 నాటికి 80 కోట్ల యూజర్లకు చేరువైంది. ప్రపంచంలోనే అత్యధికంగా వినియోగించే యాప్‌ల జాబితాలో నిలిచింది. అమెరికాలో దీన్ని అత్యధికంగా వినియోగిస్తుండగా.. భారత్ రెండో అతిపెద్ద మార్కెట్. బ్రెజిల్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

### గూగుల్ సైతం..

ఆన్‌లైన్‌లో ఏదైనా వెతకాలంటే ఒకప్పుడు సెర్చ్ ఇంజిన్లే ఆధారం. చాట్‌జీపీటీ ప్రవేశం తర్వాత ప్రజల వెతికే తీరులోనే మార్పు వచ్చింది. ఎవరికైనా తమ వైఫై రౌటర్‌లో సమస్య వస్తే 'ఎలా రిపేర్ చేయాలి' అని గూగుల్‌లో వెతికేవారు. 'అప్పులు ఊబిలోంచి ఎలా బయటపడాలి' వంటి ప్రశ్నలను గూగుల్‌ను అడిగేవారు. ఇప్పుడు ఎలాంటి లింకులూ లేకుండా చాట్‌జీపీటీ అత్యంత వేగంగా సమాధానాలు ఇస్తోంది. దీంతో గూగుల్ వంటి సంస్థలు కూడా సంప్రదాయ సెర్చ్ఇంజిన్‌కు ఏఐ హంగులు జోడించాల్సి వచ్చింది. తన జెమినైని గూగుల్ సెర్చ్‌లో ఇంటిగ్రేట్ చేసింది. 'ఏఐ ఓవర్‌వ్యూ' పేరుతో సమాధానాలు ఇస్తోంది.

### ఇదీ చాట్‌జీపీటీ గాడి రూల్..

చాట్‌జీపీటీ దెబ్బకి ఒక్క సెర్చ్ ఇంజిన్ మాత్రమే కాదు.. స్మార్ట్ స్పీకర్లకూ డిమాండ్ క్రమంగా తగ్గుతోంది. అలెక్సా, గూగుల్ హోమ్ వంటి వాయిస్ అసిస్టెంట్ల కొనుగోళ్లు తగ్గుతున్నట్లు ఓ నివేదిక తెలిపింది. చాట్‌జీపీటీ వంటి ఎన్నో చాట్‌బాట్‌లు వచ్చినా యూట్యూబ్ మాత్రం బలంగా నిలదొక్కుకుంది. అయితే, యూట్యూబ్ చూసే తీరుతెన్నులూ మారుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. తొలుత చాట్‌జీపీటీ వంటి ఏఐచాట్‌బాట్‌లను సమాచారం అడిగి.. అదెలా ఫిజికల్‌గా చేయాలో తెలుసుకునేందుకు మాత్రమే యూట్యూబ్‌కు వస్తున్నారట. చాట్‌జీపీటీ లాంచ్ అయిన వెంటనే నిపుణులు ఏఐ వల్ల లక్షలాది ఉద్యోగాలు పోతాయని అంచనా వేశారు. దీని ప్రభావం మొదలైంది. వెబ్ డెవలపర్లు, అనువాదకులు, అమెరికన్ కాలేజీ విద్యార్థుల కోసం ఎస్సేలు రాసే కెన్యా ఫ్రీలాన్సర్లు దీని కారణంగా దెబ్బతిన్నారు. కొలంబియాలో 85% న్యాయమూర్తులు ఉచిత చాట్‌జీపీటీ లేదా మైక్రోసాఫ్ట్ కోపైలట్ ఉపయోగించి కేసులు త్వరగా ముగిస్తున్నారట. మాలిలో ఒక ఏఐ ప్రాజెక్ట్ స్థానిక భాషల్లో పాఠ్యాంశలను అనువదించి చిన్న పిల్లలు త్వరగా నేర్చుకోవడానికి, స్కూలు డ్రాపౌట్లను తగ్గించడానికి సహాయపడుతోందని మరో నివేదిక పేర్కొంది. దక్షిణ కొరియాలో చాట్‌జీపీటీ ఆధారిత రోబోలు వచ్చాయి. ఇవి వృద్ధులకు సహచరులుగా ఉంటున్నాయి. వారితో సంభాషించడం, మందులు వేసుకోవాలని గుర్తు చేయడం వంటి పనులు చేస్తున్నాయి. అత్యవసర సమయాల్లో కుటుంబ సభ్యులకు అలర్ట్ చేస్తున్నాయి. 2024లో 50పైగా దేశాలు ఎన్నికలకు వెళ్లాయి. భాషా అడ్డంకులు దాటి ఓటర్లను చేర్చడానికి చాట్‌జీపీటీ వంటి ఏఐ చాట్‌బాట్‌లు ప్రచార బృందాలు పెద్దఎత్తున వినియోగించాయి.

### వాణిజ్యం మరియు కస్టమర్ సపోర్ట్:

చాట్‌బాట్ల ద్వారా వ్యాపారాలు 24/7 కస్టమర్ సపోర్ట్ అందించటం సులభమైంది. చిన్న వ్యాపారాల నుండి పెద్ద కార్పొరేషన్స్ వరకు, ప్రతి కంపెనీ తమ వెబ్‌సైట్‌లో చాట్‌బాట్‌లను కలిపి ఖర్చు తగ్గించుకొని వినియోగదారులకు వేగంగా




సమాధానాలు ఇవ్వగలిగాయి. ఫ్యాషన్, ఫుడ్, ట్రావెల్ వంటి రంగాల్లో చాట్‌బాట్లు కస్టమర్ అనుభవాన్ని పూర్తిగా మార్చివేశాయి.

### ఆరోగ్యం మరియు మెడికల్ రంగం:

హాస్పిటల్స్, ఫార్మసీలు చాట్‌బాట్లను వాడుతూ రోగుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, పరీక్షల షెడ్యూల్, మందుల రిమైండర్స్ వంటి సేవలను అందిస్తున్నాయి. టెలిమెడిసిన్ లో చాట్‌బాట్లు ప్రాథమిక డయాగ్నోసిస్, ఫాలోఅప్ కోసం ఉపయోగపడుతున్నాయి.

### విద్య మరియు శిక్షణ:

ప్రాథమిక పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు, విద్యార్థులు చాట్‌బాట్లను ఉపాధ్యాయ సహాయకులుగా వాడుతున్నారు. వ్యక్తిగత క్రమంలో గణితం, భౌతిక శాస్త్రం, భాషలలో శిక్షణ పొందటంలో చాట్‌బాట్లు సమర్థవంతంగా మారాయి. లాంగ్వేజ్ లెర్నింగ్, రీసెర్చ్, ప్రాజెక్ట్ రిపోర్ట్ లకు వేగవంతమైన మార్గాలు అందించడం వల్ల విద్యార్థుల విజ్ఞానానికి విస్తరణ వచ్చింది.


### కళ మరియు సృజనాత్మక రంగం:

చాట్‌బాట్లు కవిత్వం, కథల రచన, డిజైన్ మరియు సంగీతం వంటి సృజనాత్మక కార్యకలాపాల్లో సహాయపడుతున్నాయి. కళాకారులు మరియు రచయితలు కొత్త ఆలోచనలు పొందటానికి, రివ్యూలు చేయడానికి లేదా ప్రాజెక్ట్ కోసం ప్రోటోటైప్స్ సృష్టించడానికి చాట్‌బాట్లను వాడుతున్నారు.

### పబ్లిక్ సర్వీస్ మరియు గవర్నమెంట్:

ప్రభుత్వ విభాగాలు పౌరులకి సమాచారం అందించడంలో చాట్‌బాట్లను ఉపయోగిస్తున్నాయి. పన్నుల సమాచారం, యూటిలిటీ బిల్లులు, ఓటింగ్ వివరాలు ఇలా వివిధ సర్వీసులను మరింత అందుబాటులోకి తెచ్చాయి. అత్యవసర పరిస్థితులలో, ప్రజలకు వెంటనే అలర్ట్‌లు మరియు మార్గనిర్దేశకాలు ఇచ్చే విధంగా ఉపయోగపడుతున్నాయి.

# సూక్ష్మ రుణాలు తగ్గుముఖం - 16.8% తగ్గుదల



హైదరాబాద్, నవంబర్ 2025: దేశవ్యాప్తంగా సూక్ష్మ రుణాల జారీ ఇటీవల కొద్దిగా మెల్లి తగ్గింది. కొత్త రుణాల మంజూరులో గణనీయమైన కోత కనిపిస్తోంది. సెప్టెంబర్ 2025 నాటికి 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల 718 జిల్లాల్లో బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు జారీ చేసిన సూక్ష్మ రుణాల మొత్తం ₹3,39,510 కోట్లుకు దిగింది. ఇది గత ఏడాది అదే కాలానికి పోలిస్తే ₹4,08,049 కోట్లు నుంచి 16.8% తగ్గిన స్థితి.

రుణాల వెనుక కారణాలు

సూక్ష్మ రుణాల జారీ తగ్గడానికి ప్రధాన కారణం మైక్రోఫైనాన్స్ సంస్థలకు నిధుల లభ్యత తగ్గడమే. ఎంఎఫ్ఐఎన్ సీఈఓ డాక్టర్ అలోక్ మిశ్రా ప్రకారం, నిధులు సరిగా లభించకపోవడం వలన దాదాపు 50 లక్షల వినియోగదార్లు రుణాల జారీ రంగం నుంచి బయటకు వెళ్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

విభజన మరియు ప్రాంతీయ పరిస్థితులు

మార్కెట్ వాటా: మైక్రోఫైనాన్స్ సంస్థలు 39.2% వాటాతో అగ్రస్థానంలో ఉన్నాయి. వాటా 31.4% కాగా, మిగిలిన వాటా ఎన్‌బీఎఫ్‌సీలకు ఉంది. ప్రాంతాల ప్రాధాన్యత: బిహార్ రాష్ట్రం రుణాల జారీలో అగ్రస్థానంలో ఉంది. తదుపరి స్థానాల్లో తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. వృద్ధి లేకపోవడంలో రుణాల సురక్షితత, మైక్రోఫైనాన్స్ రంగంలో రుణాల రిస్కు తగ్గడం, పెండింగ్ బాకీలు ఎక్కువగా లేకపోవడం ఒక సానుకూల అంశంగా ఉంది. రుణాల జారీ తగ్గినప్పటికీ, ఈ వృద్ధి లేకపోవడం రుణ పద్ధతుల స్థిరత్వానికి సంకేతం.

# కాంపా కోలా.. లహోరీ జీరా అదుర్స్

## 2025లో మార్కెట్ వాటా రెట్టింపు-పెప్సి.. కోక కోలాకు షాక్

దేశీయంగా రూ.60,000 కోట్ల వ్యాపారం ఉన్న సాఫ్ట్ డ్రింక్స్ మార్కెట్‌లో కొన్నేళ్ల తర్వాత అతి పెద్ద మార్పు చోటు చేసుకుంది. ఇప్పటి వరకు పెప్సి, కోక కోలా బ్రాండ్లకు ఉన్న ఆదరణ ఈ ఏడాది జనవరి-సెప్టెంబరు మధ్య తగ్గిందని గణాంకాలు చెబుతున్నాయి. వీటి మార్కెట్ వాటా 93 శాతం నుంచి 85 శాతానికి తగ్గింది. ఇదే సమయంలో రిలయన్స్ కన్జూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) తీసుకొచ్చిన కాంపా కోలా, లహోరీ జీరా మార్కెట్ వాటా 7 శాతం నుంచి 15 శాతానికి రెట్టింపైంది. రూ.10 విభాగంలోనే అధిక మార్కెట్ లభించింది. దీంతో కోక కోలా, పెప్సికోలు కూడా రూ.10 ప్యాక్‌లు తీసుకురావాల్సి వచ్చింది. గతంలో ఇవి రూ.12 లేదా అంతకంటే ఎక్కువ ధరల్లో లభించేవి.

రిలయన్స్ కన్జూమర్ 2022లో కాంపా కోలాను కొనుగోలు చేసింది. 2023లో తిరిగి మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఈ ఏడాది బ్రాండింగ్ చేయడంపై దృష్టి సారించింది. టీవీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ కోసం ఐపీఎల్ కో-స్పాన్సర్‌షిప్ ఒప్పందాన్ని చేసుకుంది. మరోవైపు తెలుగు నటుడు రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకోవడంతో పాటు హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో వెండింగ్ మెషిన్లు, కియోస్క్‌లు, రిటెయిల్ విక్రయశాలలు ఏర్పాటు చేసుకొనేందుకు ప్రత్యేక పానీయాల హక్కులు కూడా తీసుకుంది. తమిళ నటుడు అజిత్ కుమార్ రేసింగ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని, కాంపా ఎనర్జీ పేరుతో 'అధికారిక ఎనర్జీ భాగస్వామి'గా మారింది.


పంజాబ్‌కు చెందిన ఫతేగఢ్ సాహిబ్ లహోరీ జీరా 2017లో మార్కెట్లోకి వచ్చింది. సౌరభ్ ముంజాల్, నికిల్ దోడా, సౌరభ్ భూట్నా వ్యవస్థాపకులు. లఖ్‌నవూలో కంపెనీ ప్రస్తుతం మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. మార్కెట్




వాటా పెరగడంపై స్పందించేందుకు లహోరీ జీరా సహ వ్యవస్థాపకుడు, సీఓఓ నిఖిల్ నిరాకరించినా, వచ్చే ఏడాది 80-90 శాతం పిన్‌కోడ్‌లకు తమ ఉత్పత్తులు చేరేలా విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. లహోరీ ఆగ్రాస్, మసాలా కోలా కొత్త వేరియంట్లను పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 2,500కు పైగా పంపిణీదార్లు ఉన్నారని వెల్లడించారు.

# సందేహం ఉన్నప్పుడు పాలసీదారుల వైపే మొగ్గు చూపాలి

## ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయండి-బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ స్పష్టమైన ఆదేశాలు




హైదరాబాద్: బీమా రంగంపై పాలసీదారుల్లో విశ్వాసాన్ని పెంచాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) కంపెనీలకు స్పష్టమైన సంకేతం ఇచ్చింది. అపరిష్కృతంగా ఉన్న ఫిర్యాదులపై దృష్టి సారించి, వాటిని సకాలంలో పరిష్కరించేందుకు తమ అంతర్గత వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని బీమా సంస్థలను ఆదేశించింది. బీమా కంపెనీల దగ్గర ఉన్న ఫిర్యాదులు పరిష్కారం కాకపోవడంతో, అనేకమంది పాలసీదారులు తమ సమస్యలపై పరిష్కార వేదికల దగ్గరకు వెళ్తున్నారని ఐఆర్‌డీఏఐ పేర్కొంది. పాలసీదారులు ఫిర్యాదు చేసినా, బీమా సంస్థల నుంచి ప్రతిస్పందన పొందడం కష్టంగా మారిందని గుర్తించినందునే.. ఐఆర్‌డీఏఐ అన్ని బీమా సంస్థల చీఫ్ కాంప్లయెన్స్ ఆఫీసర్ (సీసీఓ)లు, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్ (జీఆర్ఓ)లతో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది.

3 అంశాలు కీలకం: పాలసీదారుల రక్షణను బలోపేతం చేయడం, ఫిర్యాదుల పరిష్కార ప్రమాణాలను మెరుగుపర్చడం, బీమా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. బీమా సంస్థలు పాలసీదారుల సమస్యలను, సేవా అభ్యర్థనలను వర్గీకరించేందుకు స్పష్టమైన ప్రామాణిక విధానాలను అభివృద్ధి చేయాలని సూచించింది. ఐఆర్‌డీఏఐ ఛైర్మన్ సంజయ్ సేథ్ మాట్లాడుతూ.. బీమా రంగంలో విశ్వాసం అవసరాన్ని మరోసారి గుర్తు చేశారు. ఈ నమ్మకాన్ని కాపాడుకోవడంలో కాంప్లయెన్స్, ఫిర్యాదుల పరిష్కార అధికారులకు కీలకపాత్ర ఉందని పేర్కొన్నారు. 'కాంప్లయెన్స్ అనేది ఒక విభాగంగా ఉండకూడదు. అది ఒక ఆలోచనా విధానం. ఫిర్యాదులను పరిష్కరించినంత మాత్రన సమస్య ముగిసిపోదు. అది ప్రారంభ హెచ్చరిక వ్యవస్థలాగా పనిచేయాలి' అని అన్నారు.

విశ్వాసంతోనే వృద్ధి: 'ఫిర్యాదులను పరిష్కరించే క్రమంలో ఏదైనా సందేహం ఉంటే.. పాలసీదారుల వైపే నిలబడండి. మనం దాన్ని కొనసాగిస్తూ ఉంటే విశ్వాసం పెరుగుతుంది. అప్పుడు వృద్ధి దానిని అనుసరిస్తుంద'ని అజయ్ సేథ్ బీమా సంస్థలకు సూచించారు. పాలసీదారుల కేంద్రీకృత విధానాన్ని అనుసరించాలని, నిర్దేశించిన కాలపరిమితులను కచ్చితంగా పాటించాలని సంస్థలకు సూచించారు.

## రోడ్లపై 'ఆకుపచ్చ' నంబర్ ప్లేట్ల హవా: ఈవీ మార్కెట్ విజయం



ఈ ఏడాది భారతదేశంలో విద్యుత్ వాహనాల (ఈవీ) యొక్క వినియోగం గణనీయంగా పెరిగింది. గతంలో, భారత రోడ్లపై ఆకుపచ్చ నంబర్ ప్లేట్ల వాహనాలు చాలా అరుదుగా కనపడేవి. కానీ ఇప్పుడు, ఇవి రోజూ కనిపించడమే కాదు, విస్తరించిన ఈవీ మార్కెట్‌ను ప్రతిబింబిస్తూ, ఈ కొత్త వాహనాలు మార్గమధ్యం చేసుకుంటున్నాయి.

ఈ ఏడాది మాత్రమే 20.2 లక్షల ఈవీ రిజిస్ట్రేషన్లు జరగడం, పటిష్టంగా పెరుగుతున్న ఈవీ రంగానికి పెద్ద చిహ్నం. ఇది గత సంవత్సరం 19.5 లక్షలతో పోలిస్తే విశేషమైన వృద్ధి. ఈ వృద్ధి అనేక కారణాల వల్ల సాధ్యమైంది, ముఖ్యంగా వాహన తయారీదారులు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, కొత్త మోడళ్లతో వినియోగదారులను ఆకర్షించడం, ఛార్జింగ్ సదు-పాయాలను విస్తరించడం మొదలైనవి.

### ఛార్జింగ్ ఇబ్బందులు లేవు

ఈవీ వాడకం పెరిగే కొద్దీ, వాటి ఛార్జింగ్ సమస్యలు కూడా పెరిగే అవకాశం ఉన్నా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిష్కారాలు మరింత సులభతరం చేశాయి. గతంలో ఛార్జింగ్ యోజనలపై అనుమానాలు ఉండగా, ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఇళ్లలోనే లేదా ఆఫీసుల్లోనే వాహనాలను ఛార్జ్ చేసుకునే అవకాశం పెరిగింది. దీని వల్ల, ఛార్జింగ్ గురించి ఆందోళన తగ్గిపోయింది. అలాగే, ప్రజలకు 100% స్వచ్ఛ వాహనాలను అందించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న విధాన మద్దతు కూడా ఈవీ మార్కెట్ వృద్ధిలో కీలక పాత్ర పోషించింది.

### ఈవీ విభాగంలో రెండు ద్విచక్రాలు అగ్రస్థానంలో

ఈవీ విభాగంలో ద్విచక్ర వాహనాలు ప్రధానంగా ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి, తరువాతి స్థానంలో కార్లు మరియు త్రిచక్ర వాహనాలు ఉన్నాయి. బిగ్ బ్రాండ్‌లు వాణిజ్య మార్కెట్‌లో పెరుగుతున్న గిరాకీని ముందుకొస్తున్న కొత్త మోడళ్లతో ఆకర్షిస్తున్నాయి. ఈవీ డీలర్ నెట్‌వర్క్‌లు మరింత విస్తరించడంతో, ధరలు తగ్గించడంతో, ప్రయాణం చేసే దూరం కూడా పెరిగిపోయింది. ఈ వృద్ధి కారణంగా రిటెయిల్ స్థాయిలో వినియోగదారుల విశ్వాసం మరింత పెరిగింది.

### కార్ల కంపెనీల ప్రణాళికలు

ఈవీ మార్కెట్లో ప్రస్తుతం రెండు ప్రధాన ఆటగాళ్లుగా మారుతాయ్ మారుతీ సుజుకీ మరియు టాటా మోటార్స్. మారుతీ సుజుకీ తన ఇ-విటారా మోడల్‌ను ప్రారంభించి ఈవీ మార్కెట్లో అడుగుపెట్టింది. ఈ కంపెనీ 50,000-1,00,000 వరకు ఈవీలను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. టాటా మోటార్స్ ఇప్పటికే ఈవీ విభాగంలో ఆధిపత్యం కొనసాగిస్తోంది. ఈ కంపెనీ అధునాతన బ్యాటరీ సాంకేతికత, కొత్త ఎస్‌యూవీలు, హ్యాచ్‌బ్యాక్‌లతో ఉత్పత్తి పెంపు, మార్కెట్‌లో మరింత పంచుకోడంపై పెట్టుబడులు పెట్టి, మార్కెట్‌లో తమ గట్టిగాపై నిలబడుతుంది. మహీంద్రా అండ్ మహీంద్రా ఈ ఆర్థిక సంవత్సరంలో 7000 ఈవీలను నెలకు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. హ్యుందాయ్ మోటర్ ఇండియా ఛార్జింగ్ వసతుల నెట్‌వర్క్ పెంచే ప్రణాళికలు అమలు చేస్తోంది. అదే సమయంలో, కొత్త మోడళ్లతో ఈవీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసుకుంటోంది. ఎమ్‌జీ మోటార్ ఇండియా తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీల ఉత్పత్తిని పెంచి, స్థానిక విడిభాగాల తయారీదారులతో భాగస్వామ్యం చేసుకోవాలని చూస్తోంది. బీవైడీ కూడా భారత్‌లో తన రిటెయిల్ నెట్‌వర్క్‌ను విస్తరించటానికి చర్చలు జరుపుతోంది. టెస్లా, ఎలాన్ మస్క్‌కు చెందిన సంస్థ, మరియు విన్‌ఫాస్ట్, చైనా ఆధారిత సంస్థలు కూడా భారత్‌లో అడుగుపెట్టాయి.

## తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు: ప్రస్తుత పరిస్థితి



భారతీయ సంస్కృతిలో బంగారం మరియు వెండి అనేవి చాలా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నవి. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు ఇలా అనేక సందర్భాల్లో బంగారం కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఇది మరింత పెరిగిపోయింది, ఎందుకంటే ఇది పెట్టుబడిగా కూడా పరిగణించబడుతుంది. ఈ వాణిజ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నేడు తెలుగుదేశాల ముఖ్య నగరాలలో బంగారం మరియు వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడం ముఖ్యం.

### బంగారం - ధరలు, స్వచ్ఛతలు, మరియు మార్కెట్ ప్రభావాలు

1. **బంగారం స్వచ్ఛత:** బంగారం ధరలను మార్గదర్శకంగా కొలిచే పద్ధతి క్యారట్ల రూపంలో ఉంటుంది. 24 క్యారట్ల బంగారం (24K) 99.9% స్వచ్ఛత కలిగి ఉంటుంది, ఇది అత్యుత్తమంగా భావించబడుతుంది. 22 క్యారట్ల బంగారం (22K) 91.6% స్వచ్ఛతతో ఉంటుంది, దీన్ని ప్రధానంగా ఆభరణాల తయారీకి ఉపయోగిస్తారు. దీని ద్వారా తయారైన ఆభరణాలు ఎక్కువగా 22 క్యారెట్లుగా ఉంటాయి.

2. **బంగారం ధరల మార్పు:** బంగారం, వెండి ధరలు అంతర్జాతీయ విపణి మరియు డాలర్ మారకపు విలువలపై ప్రభావితం అవుతుంటాయి. బంగారం భారతదేశంలో ప్రధానంగా దిగుమతులపై ఆధారపడి ఉంటుంది, కాబట్టి ప్రపంచ మార్కెట్లో బంగారం ధర పెరిగితే, భారతదేశంలో కూడా ధరలు పెరుగుతాయి.

3. **వివిధ నగరాల్లో ధరలు:** ప్రతి నగరంలో బంగారం ధరలు వేరువేరుగా ఉంటాయి, అయితే పెద్దమొత్తం మార్పులు అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో ఉంటాయి. దీనితో పాటు, కొన్ని ప్రాంతాల్లో పన్నులు మరియు సుంకాలు లేవనెత్తడం ద్వారా ధరలు తక్కువగా కనపడవచ్చు. అయితే, పన్నులు, సుంకాలు, ఆభరణం తయారీ ఛార్జీలు బిల్లు వేయినప్పుడు కలిపితే బంగారానికి ఒకే ధర ఉంటుంది.

### వెండి -ధరలు, వినియోగం, మరియు మార్కెట్ ట్రెండ్

వెండి కూడా బంగారంతోపాటు ఒక విలువైన లోహంగా పరిగణించబడుతుంది. బంగారం వలె, వెండి కూడా పెట్టుబడిగా వినియోగించబడుతుంది. 2023 లో వెండి ధరలు కూడా స్థిరంగా ఉన్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారతదేశంలో వెండి వినియోగం పెరిగిపోయింది, ముఖ్యంగా ఆభరణాలు, సిల్వర్ కోయిన్స్, బార్స్ రూపంలో.

1. **వెండి ధరల ప్రభావాలు:** ప్రపంచ మార్కెట్‌లో వెండి ధరలు పెరిగినప్పుడు, భారతదేశంలోనూ ఈ ధరలు పెరుగుతాయి. వెండి ధరలు బంగారంతో పోలిస్తే తక్కువగా ఉండటం వల్ల, అవి సామాన్యులకు మరింత అందుబాటులో ఉంటాయి.

2. **వివిధ నగరాల్లో వెండి ధరలు:** హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలలో వెండి ధరలు కూడా సమానంగా మారుతుంటాయి, అయితే వీటిలో సున్నితమైన మార్పులు ఉండవచ్చు, దీనికి స్థానిక సరఫరా మరియు డిమాండ్ మార్పులు కారణమవుతాయి.

### బంగారం కొనేటప్పుడు బిల్లు అవసరం

బంగారం కొనుగోలు చేసే ముందు, బిల్లు తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తే, జీఎస్‌టీ చెల్లించాల్సిన అవసరం ఉండదు అని చెబుతుంటారు. కానీ, బిల్లు లేకుండా బంగారం కొనడం చాలా ప్రమాదకరం, ఎందుకంటే ఆభరణం నాణ్యత సరిగ్గా ఉండకపోవచ్చు. దీనివల్ల భవిష్యత్తులో ఆభరణం మరమ్మతులు చేయాల్సి వచ్చినప్పుడు సమస్యలు ఏర్పడతాయి. ఇక, బంగారం సరిగా ఉండకపోతే, నష్టపోవడానికి అవకాశం ఉంది.

కాబట్టి, బంగారం కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది మరింత విశ్వసనీయతను ఇస్తుంది మరియు కేవలం నాణ్యత మాత్రమే కాకుండా, ధరను కూడా సరైన మినహాయింపులతో పరిశీలించడానికి సహాయపడుతుంది.

# టాటా ఎల్క్సీ-డ్రూయిడ్ భాగస్వామ్యం

టాటా ఎల్క్సీ మరియు డ్రూయిడ్ సాఫ్ట్‌వేర్ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా సంస్థలకు అధునాతన 4జి/5జి ప్రైవేట్ నెట్‌వర్క్ పరిష్కారాలను వేగంగా అమలు చేసే శక్తివంతమైన డిజిటల్ ఎకోసిస్టమ్‌ను అందిస్తున్నారు. టాటా ఎల్క్సీ యొక్క ల్యాబ్-అజ్-ఎ-సర్వీస్ వేదికపై డ్రూయిడ్ యొక్క రేమిస్ కోర్ నెట్‌వర్క్ సమీకరణం ద్వారా సంస్థలు తమ నెట్‌వర్క్‌లను పరీక్షించుకోవడం, ధృవీకరించడం మరియు విస్తృత స్థాయిలో అమలు చేయడం మరింత సులభమవుతుంది. ఓపెన్ 3జిపిపి ప్రమాణాలపై నిర్మితమైన ఒకే వేదికలో మరియు కోర్‌లను అందించడంతో పాటు వోల్టే మరియు అధునాతన మల్టీమీడియా సేవలకు అవసరమైన సామర్థ్యాలను కూడా కలిగి ఉంది. తయారీ, రవాణా, లాజిస్టిక్స్, యుటిలిటీస్, ఆరోగ్యం మరియు స్మార్ట్ క్యాంపస్‌ల వంటి విభిన్న రంగాల్లో కీలక వినియోగ సందర్భాలను ఇది మద్దతు ఇస్తుంది.





"మీరు మీ లక్ష్యాన్ని కనుగొనలేరుబీ మీరు దానిని నిర్మిస్తారు, ఒకేసారి ఒక ధైర్యమైన ఎంపిక."
థాలియా ఓరిన్



"కాలం అన్ని గాయాలను నయం చేయదు, కానీ వాటిని ఎలా మోయాలో అది మనకు నేర్పుతుంది."
ఫెన్రిక్ హేల్



"ప్రపంచం రెండుసార్లు మారుతుంది: మొదట మీ ఊహలో, తరువాత మీ చర్యలలో."
నెరి కాసెల్

# అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు

● యువత శక్తిపై మోడీ ప్రశంసలు ● పుణె యువత వీడియోను చూడగానే 'చంద్రయాన్ 2' గుర్తుకొచ్చిందని వెల్లడి ● హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం ● ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది' ● ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజన్ ఎంఆర్ఓ ● వందేమాతరంతో స్వాతంత్య్ర కాంక్ష రగిలించింది ● మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ



న్యూఢిల్లీ : అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, ఎంతో అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాత చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.'2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్-3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్-3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు. 'హైదరాబాద్‌లోని స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహే నౌకను భారత నేవీకి అందించారు. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఏపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్య్ర పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్య్ర కాంక్షను రగిలించిందని తెలిపారు. సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఏపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

# నేటి నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు

● సర్, ఢిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్ ● దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు,
● ఢిల్లీ వాయు కాలుష్యం పైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ నిలదీత



న్యూఢిల్లీ : సోమవారం నుంచి జరిగే పార్లమెంటు శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 14 బిల్లులు ప్రవేశపెట్టేందుకు సిద్ధంకాగా, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. దిల్లీ పేలుడు నేపథ్యంలో జాతీయ భద్రత, రైతు సమస్యలను ప్రస్తావిస్తామని స్పష్టం చేశాయి. డిసెంబర్ ఒకటి నుంచి 19వ తేదీ వరకూ మొత్తం 15 రోజులపాటు ఉభయసభలు సమావేశం కానున్నాయి.శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో భారీ సంస్కరణల ఎజెండాను ముందుకు తీసుకురానుంది. వీటిలో అణు ఇంధనం, సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్, ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు, కార్పొరేట్, బీమా, జాతీయ రహదారులు, మధ్యవర్తిత్వం-రాజీ చట్టాల సవరణ బిల్లులు ఉన్నాయి. అణు ఇంధన బిల్లు ద్వారా కేంద్ర ప్రభుత్వం అణువిద్యుత్ ఉత్పత్తి రంగంలోకి ప్రైవేటు, ప్రభుత్వేతర సంస్థలకు తలుపులు తెరుస్తోంది.

**'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లుపై దుమారం'**

అత్యంత సున్నితమైన అణు ఇంధన రంగంలోకి ప్రైవేటు వారిని ఆహ్వానించడం ఎంత వరకు సురక్షితమనే ప్రశ్న ఉత్పన్నమవుతుండగా ఈ అంశంలో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడడం ఖాయంగా కనిపిస్తోంది. ఉన్నత విద్యారంగంలో అతిపెద్ద సంస్కరణగా చెప్పుకొనే 'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ బిల్లు'కూడా దుమారం రేపే సూచనలున్నాయి. ప్రస్తుతం సాధారణ, సాంకేతిక విద్యారంగాలను నియంత్రిస్తున్న యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్సీటీఈల స్థానంలో కొత్తగా ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతోంది.దీని వల్ల ఉన్నత విద్యారంగంపై కేంద్రం ఆధిపత్యం పెరిగి రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపో తుందన్న ఆందోళన వ్యక్తమవు తోంది. ఇప్పుడున్న సెబీ, డిపాజిటర్స్, సెక్యూరిటీ కాంట్రాక్ట్ చట్టాల్లోని నిబంధ నలన్నింటినీ విలీనం చేసి ఏకీకృత కోడ్ను తీసుకురావడానికి కేంద్రం 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లును ప్రవేశపెడుతోంది. ఈ బిల్లు కారణంగా అధికారాలన్నీ సెబీ చేతుల్లో కేంద్రీకృ తమవుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల నోటిఫై చేసిన లేబర్ కోడ్లను దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో విపక్షాలు వాటిపైనా చర్చకు పట్టుబట్టే వీలుంది.మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలోనూ విపక్షాలు ఈ అంశాన్ని ప్రస్తావించాయి. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, దిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ అంశాలపై చర్చించేందుకు సుముఖంగా లేదనే విషయం అఖిలపక్ష సమావేశంలో అర్థమైందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

**ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు!**

"ఎస్ఐఆర్ అంశాన్ని విపక్షాల్లో ప్రతిఒక్కరూ ప్రస్తావిస్తున్నారు. విపక్షాలు ప్రస్తావించిన అనేక అంశాలపై చర్చిస్తున్నప్పుడు ఎస్ఐఆర్పై ఎందుకు చర్చించరు. మీకు ఈ విషయం తెలుసా? కొద్దిరోజులుగా ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు. పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదు. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేది. ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోంది. ఈ వ్యవహారంపై చర్చించాలి" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ డిమాండ్ చేశారు.మరోవైపు శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఈ విషయంలో విపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు."విపక్షాలు అనేక అంశాలను ప్రస్తావించాయి. అందులో ఎస్ఐఆర్ ఒకటి. ఎస్ఐఆర్ అంశంపై పార్లమెంటును సాగనివ్వబోమని ఏ పార్టీ కూడా చెప్పలేదు. ఎవరైనా బయట చెప్పి ఉంటే దానిని సామూహిక ప్రకటనగా భావించడానికి వీల్లేదు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయని నేను విశ్వసిస్తున్నాను. ఈ మేరకు ప్రభుత్వం కోరింది. విపక్షాలు కూడా అనేక మంచి సలహాలు ఇచ్చాయి. అంతా కలిసి శీతాకాల సమావేశాలను సజావుగా నడపాలనే అభిప్రాయంతో ఉన్నాం." అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# సర్ గడువు పెంపు

● వారం పాటు పొడిగిస్తూ ఈసీ ప్రకటన
● తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
● డిసెంబర్ 11 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన ఈసీ



న్యూఢిల్లీ: తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వారం పాటు కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేసింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ డిసెంబర్ 4తో పూర్తికావాల్సి ఉండగా డిసెంబర్ 11 వరకు ఈసీ పొడిగించింది. అందుకు అనుగుణంగా ముసాయిదా ఓటరు జాబితా, తుది ఓటరు జాబితా విడుదల తేదీలను సవరించింది.ముసాయిదా ఓటరు జాబితాను వచ్చే నెల 16న తుది ఓటరు జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేస్తామని ఈసీ పేర్కొంది. తొలుత విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 9న ముసాయిదా ఓటరు జాబితా, 2026 ఫిబ్రవరి 7న తుది ఓటరు జాబితా విడుదల కావాల్సి ఉంది. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, గోవా, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, యూపీ, బెంగాల్‌లో రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది.ప్రమోద్ తివారీ వ్యాఖ్యలుఎస్ఐఆర్ గడువును పొడిగించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌ను వారం పాటు పొడిగించడమనేది కసరత్తును తక్కువ సమయంలో పూర్తి చేయలేమని ఈసీ గ్రహించిందని పేర్కొన్నారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈసీ అహాన్ని విడిచిపెట్టి చివరిసారిగా జరిగిన కసరత్తు ఆధారంగా (2003 షెడ్యూల్ ప్రకారం) ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని పేర్కొన్నారు. మరో వైపు ప్రధాని మోదీపై ఆరోపణలు చేశారు.ఇటీవల ఉండగా ఎస్ఐఆర్ సమయంలో దాదాపు 40 మంది బూత్‌స్థాయి అధికారులు మరణించారని, తీవ్ర ఒత్తిడికి గురయ్యారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. కొంత మంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపాయి. అందులో పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపాయి. ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొన్నాయి. దీనిపై పార్లమెంట్‌లో చర్చించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశాయి. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదని వ్యాఖ్యానించాయి. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేదని, ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోందని ఆరోపించాయి. మరోవైపు ప్రతిపక్షాల ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఎస్ఐఆర్ సజావుగా జరుగుతోందని పేర్కొంది.ఎస్ఐఆర్ జరుగుతున్న రాష్ట్రాలు:అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిలో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బెంగాల్‌లో 2026 లో ఎన్నికలు జరుగనున్నాయి. చాలా వరకు రాష్ట్రాల్లో 2002 నుండి 2004 మధ్య చివరిగా ఎస్ఐఆర్ జరిగింది. ఎస్ఐఆర్ ప్రాథమిక లక్ష్యం విదేశీ అక్రమ వలసదారులను గుర్తించి వారిని అరికట్టడం. కాగా, ఇప్పటికే బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన వారితో సహా వివిధ రాష్ట్రాల్లో అక్రమ వలసదారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ చర్య ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# సీఎం మార్పు లేనట్టే.. కలిసిపోయిన నేతలు




బెంగళూరు : కర్ణాటక రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న అస్థిరతకు ఎట్టకేలకు విరామం లభించింది. సీఎం మార్పు ఊహాగానాలు, అంతర్గత విభేదాల ప్రచారంతో వేడెక్కిన వాతావరణాన్ని చల్లార్చుతూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య జరిగిన బ్రేక్ఫాస్ట్ భేటీ రాజకీయ వర్గాల్లో కీలక చర్చకు దారి తీసింది. బెంగళూరులో చోటు చేసుకున్న ఈ భేటీ అనంతరం ఇద్దరు నేతలు మీడియా ముందుకు రావడం, తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది.

గత కొంతకాలంగా కర్ణాటకలో సీఎం మార్పు జరగబోతోందన్న వార్తలు విస్తృతంగా ప్రచారం సాగాయి. ముఖ్యంగా పార్టీలో అంతర్గత అసంతృప్తి, అధిష్టానం నిర్ణయం, నాయకత్వ మార్పు వంటి అంశాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ ఉదయం జరిగిన బ్రేక్ఫాస్ట్ భేటీ ఎన్నో సందేహాలకు తెరపడినట్లైంది. మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ప్రస్తుతం కూడా, భవిష్యత్తులో కూడా ఒకే టీమ్గా పనిచేస్తాం అని సిద్ధరామయ్య స్పష్టమైన ప్రకటన చేయడం విశేషంగా నిలిచింది.డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రజలు తమపై విశ్వాసం ఉంచి ప్రభుత్వం ఏర్పరచారని గుర్తు చేశారు. డిసెంబర్ 8 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు ముందు చర్చించాల్సిన అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగిందని తెలిపారు. నాయకత్వ మార్పుపై తుది నిర్ణయం అధిష్టానానిదేనని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తాను గౌరవిస్తానని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, సిద్ధరామయ్యతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని పునరుద్ఘాటించారు. అంతేకాకుండా, కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి మా ఇంటికి విందుకు వస్తారు అని డీకే వ్యాఖ్యానించడం రాజకీయంగా మరో బలమైన సంకేతంగా మారింది. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. 2028లో మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే తమ ధ్యేయమని చెప్పారు.ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ.. తాను, డీకే శివకుమార్ ఇద్దరం పూర్తి ఐక్యతతో ఉన్నామన్నారు. తమ మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవని, అధిష్టానం తీసుకునే నిర్ణయాన్ని ఇద్దరం కలిసే సమర్థిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలైన భారతీయ జనతా పార్టీ, జనతాదళ్ (సెక్యులర్)లను రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలో తమకు స్పష్టమైన వ్యూహం ఉందని కూడా పేర్కొన్నారు.ఇద్దరు నేతలు కలిసి మీడియా ముందుకు రావడం ద్వారా, కర్ణాటకలో అంతర్గత విభేదాలపై జరుగుతున్న ప్రచారానికి బలమైన బ్రేక్ పడినట్టుగా కనిపిస్తోంది. ప్రత్యేకంగా 2028లో రాష్ట్రంలో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా, 2029లో కేంద్రంలో కూడా భారత జాతీయ కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యాన్ని వారు స్పష్టంగా ప్రకటించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో వచ్చిన అనేక ఊహాగానాలు, వ్యూహాత్మక కథనాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత మరింత పెరిగింది. ఇక రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్షాల వ్యూహాలు, కీలక బిల్లులు, అభివృద్ధి అజెండాపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నారు.

### గాజాలో 70,000 మంది మృతి

# ఇంకా ఆగని మారణహోమం!

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం- 70 వేలు దాటిన మరణాలు



గాజా : ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధం మొదలైనప్పటి నుంచి మరణించినవారి సంఖ్య 70,000 దాటిందని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ తాజాగా జరిపిన దాడుల్లో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆసుప్రతి వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కానీ మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం గమనార్హం.ఒప్పందం ఉల్లంఘిస్తున్నారనే ఆరోపిస్తూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మృతదేహాలు బయటకు తీస్తుండడంతో మరణించినవారి సంఖ్య మరింత పెరుగుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 70,100 మంది పాలస్తీనీయన్ల ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత నుంచి లెక్కవేస్తే మొత్తం 352 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది.

**యుద్ధం అలా మొదలైంది!**

2023 అక్టోబర్ 7న హమాస్ నేతృత్వంలోని ఉగ్రవాదులు దాదాపు 1200 మంది ఇజ్రాయెల్ పౌరులను చంపేశారు. తరువాత 251 మందిని అపహరించారు. కాల్పుల విరమణ సహా ఇతర ఒప్పందాల ద్వారా కొంత మంది బందీలను విడుదల చేశారు.దీనితో హమాస్ దిగివచ్చి, శాంతి ఒప్పందానికి అంగీకారం తెలిపింది.అక్టోబర్ 9న అమెరికా అధ్యక్షుడు ట్రంప్తోపాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయంపై ట్రంప్నకు అభినందనలు తెలిపారు. బందీల విడుదల, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయంపై ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు నెతన్యాహుకు కానీ ఇంకా వారి దగ్గర అధికారికంగా 50 మంది ఉండిపోయారు. వీరిని ఇజ్రాయెల్ విడిపించుకోవడం కోసం భీకరదాడులు చేయడం ప్రారంభించింది.

**హమాస్ను అంతం చేయడమే లక్ష్యం!**

హమాస్ను అంతం చేసేందుకు గాజాను పూర్తి స్వాధీనం చేసుకుంటామని గతంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చెప్పారు. గాజా సిటీని స్వాధీనం చేసుకున్నాక దాని అధికార పగ్గాలు స్నేహపూర్వక అరబ్ దళాలకు అప్పగించనున్నట్లు చెప్పారు. వాస్తవానికి ఇజ్రాయెల్ ఇప్పటికే గాజా సిటీలోని మూడొంతుల భూభాగాన్ని ఆధీనంలోకి తీసుకుంది.

**ట్రంప్ చొరవతో :** ఇజ్రాయెల్-హమాస్ మధ్య గాజా స్ట్రిప్లో సుదీర్ఘకాలంగా యుద్ధం జరిగింది. దీనిని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాలతో ఒక శాంతి సూత్రాన్ని రూపొందించారు. దీనిని భారత్, చైనా, రష్యాల సహా పలు ముస్లిం దేశాలు సమర్థించాయి. శాంతి ఒప్పందంలో భాగంగా హమాస్, తన చెరలోని బందీలు విడుదల చేయాలని, ఇజ్రాయెల్లో ఉన్న 2వేలకు పైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ సూచించారు. అంతేకాదు నెతన్యాహూను ఈ శాంతి ఒప్పందానికి అంగీకరించేలా చేశారు. మరోవైపు, హమాస్కు కూడా డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఒక వేళ ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, హమాస్కు నరకం చూపిస్తానని దిమ్మదిరిగేలా బెదిరించారు.కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత నుంచి లెక్కవేస్తే మొత్తం 352 మంది మరణించినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. దీనితో హమాస్ దిగివచ్చి, శాంతి ఒప్పందానికి అంగీకారం తెలిపింది.అక్టోబర్ 9న అమెరికా అధ్యక్షుడు ట్రంప్తోపాటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతోఒప్పందం ఉల్లంఘిస్తున్నారనే ఆరోపిస్తూ గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మృతదేహాలు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయంపై ట్రంప్నకు అభినందనలు తెలిపారు. బందీల విడుదల, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సహాయంపై ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు నెతన్యాహుకు చెప్పారు.

# 2080కల్లా భారత్‌లో జనాభా పెరుగుదల ఆగిపోద్ది

● 190 కోట్లకు మించి జనాభా పెరగకపోవచ్చు ● గత రెండు దశాబ్దాలుగా సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం
● ప్రస్తుతం సగటు సంతానోత్పత్తి రేటు 1.9 : ఐఏఎస్‌పీ సర్వే



న్యూఢిల్లీ : భారత్లో జనాభా పెరుగుదల క్రమంపై కీలక అప్డేట్ వచ్చింది. 2080 సంవత్సరం నాటికి 180 కోట్ల నుంచి 190 కోట్ల రేంజులో దేశ జనాభా స్థిరీకరణ జరగొచ్చు. ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం. ప్రస్తుతం మన దేశంలో 'రీప్లేస్మెంట్ లెవల్ ఫెర్టిలిటీ' 2.1గా ఉంది. అంటే ఒక మహిళ సగటున ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలకు జన్మనిస్తోంది. ఒకవేళ సగటు సంతానోత్పత్తి రేటు దీన్ని మించి పెరిగిపోతే జనాభా పెరుగుతున్నట్లుగా భావించాలి. కానీ కేరళలో 1987- 1989 సంవత్సరాల వ్యవధిలోనే 'రీప్లేస్మెంట్ లెవల్' బాగా తగ్గిపోయి 1.5కు చేరింది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు బాగా తగ్గిపోయిన తీరుకు ఇది నిదర్శనం. బంగాల్లోనూ సంతానోత్పత్తి రేటు చాలా వేగంగా తగ్గుతోంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2013లో 1.7గా ఉండగా, 2023 నాటికి అది 1.3కు డౌన్ అయింది. అంటే సంతానోత్పత్తి రేటు 18 శాతం తగ్గిపోయింది. ప్రస్తుతం దేశంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటు బంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉంది. వీటి తర్వాతి స్థానంలో దిల్లీ ఉంది" 2000 సంవత్సరంలో భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' 3.5గా ఉండేదని, ఇప్పుడది కేవలం 1.9 లెవల్కు పరిమితమైందని అనిల్ చంద్రన్ పేర్కొన్నారు. టీఎఫ్ఆర్ రేటు భారీగా తగ్గిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు.

**జనాభా పెరుగుదలలో వేగం తగ్గడానికి కారణాలివీ!**

"భారతదేశ జనాభా భవిష్య త్తులో గరిష్ఠంగా 200 కోట్లలోపే ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి. ఈ లెక్కన 2080 సంవత్సరం నాటికి 190 కోట్ల రేంజులో మనదేశ జనాభా పెరుగుదల ఆగిపోవచ్చు. దేశ ప్రజల అక్షరాస్యతా స్థాయిలు పెరుగుతున్నాయి. ప్రత్యేకించి మహిళల అక్షరాస్యతా శాతం బాగా పెరిగింది. స్త్రీ, పురుషులు సరిసమానంగా ఆర్థిక అభివృద్ధి, కెరీర్ పురోగతి కోసం పోటీపడుతున్నారు. సంతానం విషయంలో భార్యల అభిప్రాయాలను సానుకూల కోణంలో స్వీకరించే వైఖరి భర్తల్లో ఏర్పడుతోంది.తగ్గుతుంటే, మరోవైపు ప్రజల ఆయుర్దాయం క్రమంగా పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో జరుగుతున్న పురోగతుల వల్ల ప్రజల జీవితకాలం పెరుగుతోంది. సగటున 60 ఏళ్లకుపైగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల వయో వృద్ధుల సంరక్షణ విషయంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ యువత వలస బాట పడుతుంటే, ఇళ్లలో ఉండే వయో వృద్ధులను పట్టించుకునే వారు కరువవుతున్నారు. ఈ తరుణంలో వయో వృద్ధుల బాగోగులను చూసుకునే సంరక్షణ కేంద్రాలు పెద్దసంఖ్యలో ఏర్పాటవుతున్నాయి" ఈ క్రమంలోనే వారు కుటుంబ నియంత్రణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. గర్భ నిరోధక సాధనాల వినియోగాన్నీ పెంచారు. ఏ వయసులోగా సంతానాన్ని పొందాలి? ఎంతమంది సంతానాన్ని పొందాలి? అనే దానిపై దంపతులు స్పష్టమైన క్లారిటీకి వస్తున్నారు. ఈ కీలక పరిణామాల ప్రభావంతోనే జనాభా పెరుగుదలలో వేగం తగ్గింది. ఫలితంగా చిన్న కుటుంబాల సంఖ్య పెరుగుతోంది" అని ఐఏఎస్పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ తెలిపారు.

**సంతానోత్పత్తి రేటు : నిరక్షరాస్యులు అక్షరాస్యులు :** "దేశ అభివృద్ధి రేటుకు పూర్తి వ్యతిరేక దిశలో సంతానోత్పత్తి రేటు ఉంటుంది. నేటికీ భారత్లోని నిరక్షరాస్యుల సంతానోత్పత్తి రేటు 3కుపైనే ఉంది. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం. ప్రస్తుతం మన దేశంలో 'రీప్లేస్మెంట్ లెవల్ ఫెర్టిలిటీ' 2.1గా ఉంది. అంటే ఒక మహిళ సగటున ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలకు జన్మనిస్తోంది. ఒకవేళ సగటు సంతానోత్పత్తి రేటు దీన్ని మించి పెరిగిపోతే జనాభా పెరుగుతున్నట్లుగా భావించాలి. కానీ కేరళలో 1987- 1989 సంవత్సరాల వ్యవధిలోనే 'రీప్లేస్మెంట్ లెవల్' బాగా తగ్గిపోయి 1.5కు చేరింది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు బాగా తగ్గిపోయిన తీరుకు ఇది నిదర్శనం. బంగాల్లోనూ సంతానోత్పత్తి రేటు చాలా వేగంగా తగ్గుతోంది. ఆ రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 2013లో 1.7గా ఉండగా, 2023 నాటికి అది 1.3కు డౌన్ అయింది. అంటే సంతానోత్పత్తి రేటు 18 శాతం తగ్గిపోయింది. ప్రస్తుతం దేశంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటు బంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉంది. వీటి తర్వాతి స్థానంలో దిల్లీ ఉంది" అని అనిల్ చంద్రన్ వివరించారు.

**జననాల రేటు తగ్గుతోంది-ఆయుర్దాయం పెరుగుతోంది!**

"దేశంలో ఓ వైపు జననాల రేటు తగ్గుతుంటే, మరోవైపు ప్రజల ఆయుర్దాయం క్రమంగా పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో జరుగుతున్న పురోగతుల వల్ల ప్రజల జీవితకాలం పెరుగుతోంది. సగటున 60 ఏళ్లకుపైగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. దీనివల్ల వయో వృద్ధుల సంరక్షణ విషయంలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ యువత వలస బాట పడుతుంటే, ఇళ్లలో ఈవిషయాన్ని 'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా భారత్లో 'మొత్తం సంతానోత్పత్తి రేటు' (టీఎఫ్ఆర్) క్రమంగా తగ్గుతోందని, ఈ అంశం ప్రభావంతోనే 2080 నాటికి జనాభా స్థిరీకరణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గానే ఉందని, ఇది 'రీప్లేస్మెంట్ లెవల్' 2.1 కంటే తక్కువని ఆయన చెప్పారు. జనాభా పెరుగుదలలో వేగం తగ్గిన తీరుకు ఈ గణాంకాలు నిదర్శనాల లాంటివన్నారు. కానీ అక్షరాస్యుల్లో సంతానోత్పత్తి రేటు 1.5 నుంచి 1.8 రేంజుకు పరిమితం కావడం సానుకూల అంశం.ఉండే వయో వృద్ధులను పట్టించుకునే వారు కరువవుతున్నారు. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్పీఏ), పాపులేషన్ కౌన్సిల్, పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థల సహకారంతో జనాభాతో ముడిపడిన అంశాలపై ఐఏఎస్పీ అధ్యయనం చేస్తుంటుంది.

ఈ తరుణంలో వయో వృద్ధుల బాగోగులను చూసుకునే సంరక్షణ కేంద్రాలు పెద్దసంఖ్యలో ఏర్పాటవుతున్నాయి" అని ఐఏఎస్పీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్రన్ పేర్కొన్నారు.

**1971లో ఐఏఎస్పీ ఏర్పాటు!**

'ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది స్టడీ ఆఫ్ పాపులేషన్' (ఐఏఎస్పీ) అనే సంస్థ 1971 సంవత్సరంలో ఏర్పాటైంది. ఇందులో దాదాపు 1,100 మంది జనాభా శాస్త్రవేత్తలు, డెమోగ్రఫర్లు భాగంగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్పీఏ), పాపులేషన్ కౌన్సిల్, పాపులేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థల సహకారంతో అధ్యయనం చేస్తుంటుంది.



"పురోగతి అరుదుగా మర్యాదగా వస్తుంది అది గోడలను పడగొడుతుంది."
- జాలెన్ ఆర్నెస్ట్



"ఆశ చివరి నిప్పు, కానీ అది అతిపెద్ద మంటలను వెలిగిస్తుంది."
- సెలా రోవాన్



"జ్ఞానం సమాధానాల నుండి కాదు, మంచి ప్రశ్నల నుండి పెరుగుతుంది."
- కోరిన్ వేల్

# దిత్వా తుఫాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి సమీక్ష



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఈరోజు, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హోంమంత్రి స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్కు వచ్చే ప్రతి కాల్కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్టు కొమ్మలు, హోర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు హోంమంత్రికి నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.



## దిత్వా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



అమరావతి:"దిత్వా" తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంత అధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ విద్యుత్ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అంతేగాకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు.

# లిక్కర్ స్కామ్‌లో తవ్వేకొద్దీ అక్రమాలు

## వెలుగులోకి! ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి అక్రమాలు



అమరివతి : గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కామ్లో తవ్వేకొద్దీ అక్రమాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా మాజీ సీఎం జగన్కు ఓఎస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డి బాగోతం వెలుగులోకి వచ్చింది. జగన్కు సన్నిహితంగా మెలిగిన ఆయన మద్యం ముడుపులతో తెలంగాణలో భారీగా స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ గుర్తించింది.

**ఐటీ నిబంధనలకు విరుద్ధంగా నగదు చెల్లించి ఆస్తుల కొనుగోలు**

కృష్ణమోహన్రెడ్డి తన కోడలు స్నిగ్ధారెడ్డి పేరుతో బాన్సువాడలో రూ.51 లక్షల నగదు చెల్లించి కొనుగోలు చేసిన మూడు ప్లాట్ల వివరాలను అధికారులు పసిగట్టారు. నిన్న బాన్సువాడకు వెళ్లి అక్కడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్నిగ్ధారెడ్డి పేరుతో రిజిస్టర్ చేసిన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకున్నారు. ఐటీ నిబంధనలకు విరుద్ధంగా నగదు చెల్లించి ఆస్తులు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. ఆ ఆస్తులకు చెల్లించిన సొమ్ము మద్యం ముడుపులేనని సిట్ పక్కా ఆధారాలు సేకరించింది.

**ఆస్తుల జప్తునకు రంగం సిద్ధం చేసిన అధికారులు**

తెలంగాణలోని మహేశ్వరం, రామచంద్రపురంలో మరిన్ని ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. వాటి వివరాలు తెలుసుకున్న సిట్ అధికారులు డాక్యుమెంట్లు సేకరించి జప్తునకు రంగం సిద్ధం చేశారు. రేపు విజయవాడలోని ఏసీబీ కోర్టులో ఈ ఆస్తులకు సంబంధించి జప్తు పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. కృష్ణమోహన్రెడ్డి బాగోతంపై ఆదాయ పన్ను శాఖకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారంతో బంధుత్వం**

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో కృష్ణమోహన్రెడ్డి స్థిరాస్తులు కొనుగోలు చేయడానికి కారణం ఏంటని సిట్ కూపీ లాగింది. అటు జగన్కు, భవిష్యత్తులో ఇటు దర్యాప్తు సంస్థలకు తెలిసే అవకాశం లేకుండా హైదరాబాద్ కాకుండా గ్రామీణ ప్రాంతాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. తన కుమారుడు రోహిత్ రెడ్డికి తెలంగాణలో అన్నివిధాలా బలగం ఉండాలని బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి మనుమరాలు స్నిగ్ధారెడ్డితో వివాహం జరిపించారు. 2019లో ఏపీలో అధికారంలోకి వచ్చిన వైసీపీకి పొరుగు రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందించింది.

**వెలుగులోకి ఏ1 రాజ్ కసిరెడ్డికి సంబంధించిన స్థిరాస్తులు**

ఇప్పటికే ఏ1 రాజ్ కసిరెడ్డికి సంబంధించి భారీగా స్థిరాస్తులు తెలంగాణలో ఉన్నట్టు వెలుగులోకి వచ్చాయి. వాటిని జప్తు చేసిన అధికారులు ఇతర నిందితులకు సంబంధించిన ఆస్తులున్నాయా? అనే కోణంలో కూపీ లాగుతున్నారు.

**13కు చేరిన అరెస్ట్ అయిన వారి సంఖ్య**

లిక్కర్ ముఠా పలు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో సైతం మద్యం ముడుపుల సొమ్ముతో వందల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డబ్బు పంపిణీ చేయడం, కిలోల కొద్దీ బంగారం కొనుగోలు చేయడం, సూట్ కేసు కంపెనీల ద్వారా మనీలాండరింగ్కు పాల్పడటం వంటి అంశాలు ఇప్పటికే వెలుగులోకి వచ్చాయి.

సుమారు యాభై మందికి పైగా నిందితులను సిట్ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఇటీవలే ముంబైకి చెందిన హవాలా వ్యాపారిని అరెస్టు చేశారు. దీంతో అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది.

## 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు

**ఒడిశా గవర్నర్ కె. హరిబాబుకు ఆహ్వానం**

**● డా.గజల్ శ్రీనివాస్ ,అధ్యక్షులు,ఆంధ్ర సారస్వత పరిషత్తు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్ , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు గుంటూరులోని అమరావతి సత్య సాయి స్పిరచువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదిక పై నిర్వహించే 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో జనవరి 3వ తారీఖున సాయంత్రం నిర్వహించే " పూర్ణ కుంభ పురస్కార సభకు కు". ముఖ్య అతిథి గా విచ్చేయమని ఒడిశా గవర్నర్ కె. హరిబాబును రాజ్ భవన్ , భువనేశ్వర్ లో కలసి ఆహ్వానం అందించినట్టుగా డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఎంతో సానుకూలం గా స్పందించారని, "తెలుగు మాట ప్రతి నోట" అన్న మహా సంకల్పంతో ప్రజలందరూ పయనం చేయాల్సిన అవసరం ఉన్నదని గవర్నర్ హరిబాబు అభిప్రాయం పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## ఘాట్ రోడ్డులో రెండు ఆర్టీసీ బస్సుల డి



తిరుమల : నెల్లూరు జిల్లా రాపూరు – చిట్వేల్ ఘాట్ రోడ్డులో 13వ కిలోమీటరు లోయ వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద సమయంలో రెండు బస్సు ల్లో 65 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశా త్తూ ఎవరికీ గాయాలు కాకపోవడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు, రవాణాశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘాట్ రోడ్లో వేగం నియంత్రణపై సూచనలు చేశారు.

# తుని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం

## శస్త్రచికిత్సలో సర్జికల్ బ్లేడ్ వదిలిన ఘటన వైద్యుడు, నర్సు సస్పెండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకున్న వైద్య నిర్లక్ష్యం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓ యువకుడికి శస్త్రచికిత్స చేసిన సమయంలో సర్జికల్ బ్లేడును లోపలే ఉంచి కుట్టేసినట్లు వెలుగులోకి రావడంతో, ఆరోగ్య శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది.

**ఘటన ఎలా జరిగింది? :** తునికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరాడు.

● వైద్యులు అతని కాలి భాగంలో స్టీల్ రాడ్ అమర్చే శస్త్రచికిత్స చేశారు.

● తరువాత నొప్పి ఎక్కువగా ఉండడంతో, ఆర్థోపెడిక్ వైద్యుడు డా. సత్యసాగర్ నవంబర్ 27న ఆ స్టీల్ రాడ్కు ఉన్న స్క్రూను తొలగించారు.

● అయితే శస్త్రచికిత్స సమయంలో ఉపయోగించిన సర్జికల్ బ్లేడ్ను లోపలే ఉంచి, కుట్టేశారు. ● సర్జరీ తర్వాత యువకుడికి తిరిగి తీవ్రమైన నొప్పి రావడంతో ఎక్స్-రే చేయగా బ్లేడ్ స్పష్టంగా కనిపించింది. ● దీంతో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్య శాఖ యంత్రాంగం అప్రమత్తమైంది.

**మంత్రి ఆగ్రహం – వెంటనే విచారణ ఆదేశాలు**

ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆయన వెంటనే:** డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డా. చక్రధరబాబుకు లోతైన విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ● సంఘటనపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని స్పష్టంగా ఆదేశించారు.

**విచారణలో ఏం తేలింది?**

డీ.ఎస్.హెచ్ చక్రధరబాబు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు. సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక సంతృప్తికరంగా లేదని గుర్తించారు. తరువాత జిల్లా వైద్య ఆరోగ్య అధికారులచే మరో స్థాయి విచారణ జరిపించారు.

**ఇరువురు అధికారుల నివేదికల్లో కూడా:** శస్త్రచికిత్స సమయంలో వైద్యుడు సత్యసాగర్ స్పష్టమైన నిర్లక్ష్యం చేశాడు. ● బాధ్యత కలిగిన స్టాఫ్ నర్సు పద్మావతి కూడా కీలక విధుల్లో అలక్ష్యం ప్రదర్శించింది.

అని తేలింది.

**సస్పెన్షన్ ఆదేశాలు జారీ**

**విచారణ నివేదికలను పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్** ఆర్థోపెడిక్ వైద్యుడు డా. సత్యసాగర్,

● స్టాఫ్ నర్సు పద్మావతి పై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయాలని డీ.ఎస్.హెచ్ చక్రధరబాబుకు ఆదేశించారు. ఆదేశాల మేరకు ఇద్దరిని వెంటనే సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**"వైద్య నిర్లక్ష్యాన్ని అసలు సహించం" – మంత్రి హెచ్చరిక**

**మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు:** పేద ప్రజలు నమ్ముకుని వచ్చే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం అసహ్యం.

● విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యం చేసే ఎవరినైనా క్షమించబోము.

● భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం.

## చెప్పని హామీలు కూడా అమలు చేశాం

**● రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు ఎలా వస్తాయి? ● విశాఖకు 40 కి.మీ దూరం కూడా లేని భోగాపురంలో ఎయిర్ పోర్ట్ ఎందుకని నాడు జగన్ మాట్లాడిన మాటల్ని బొత్స మర్చిపోయారా? ● భూములివ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్పోర్ట్‌కి జగన్ చేసిందేమీ లేదు ● వైసీపీ నేతల అబద్దాలని ప్రజలు ఛీత్కరించుకుంటున్నా వారి తీరు మారడం లేదు**

**: మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి**



ఏపీ స్టేట్ బ్యూరో : ప్రజలకిచ్చిన హామీలతో పాటు చెప్పని హామీలు కూడా 17 నెలల్లోనే అమలు చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ....రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు కట్టబెడుతు న్నారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ మాట్లాడడం హాస్యాస్పదం. జగన్ లా మేం భూ దోపిడీకి పాల్పడడం లేదు, పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం తప్పా? రాయితీలు ఇస్తేనే కదా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి లభించేది. భోగాపురం ఎయిర్పోర్ట్ వైసిపి ఘనత అని బొత్స అనడం హాస్యాస్పదం, విశాఖకు 40 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్ పోర్ట్ ఎందుకని నాడు జగన్ భోగాపురం ఎయిర్ పోర్ట్ ని వ్యతిరేకించింది బొత్స మర్చిపోయారా? భూములు ఇవ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్పోర్ట్ కి జగన్ చేసిందేమీ లేదు. రైతు భరోసా ఏడాదికి రూ.12,500 ఇస్తానని చెప్పి కేవలం రూ.7500 ఇచ్చి రైతులను వంచించింది జగన్ కాదా? ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. గత 5 ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్నదాతల బాధలు వర్ణనాతీతం, నేడు కూటమి పాలనలో రైతుకు విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో అండగా ఉంటున్నాం. జగన్ లా ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి మేం ప్రజలను మోసం చేయలేదు, రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. వైసీపీ నేతల అబద్ధాలు, అసత్యాల్ని ప్రజలు చీత్కరించుకుంటున్నా వారి తీరు మాత్రం మారలేదని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు.

# ప్రపంచంలోనే విశ్వవిఖ్యాతమైన ఏకశిలా శివలింగం

**● బిహార్ వైపు ప్రయాణం ● ఆళ్లగడ్డలో దర్శనం ఇచ్చిన ఆధ్యాత్మిక అద్భుతం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశవ్యాప్తంగా శివభక్తుల్లో అద్భుతమైన ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఏకశిలా శివలింగం ఇప్పుడు బిహార్‌లో ప్రతిష్ఠించబడేందుకు ప్రయాణిస్తోంది. ఈ మహద్భారమైన శివలింగం ఆంధ్రప్రదేశ్ ఆళ్లగడ్డ హైవేపై దర్శనం ఇచ్చిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ మహత్తర దివ్యరూపాన్ని ప్రత్యక్షంగా చూసిన వారంతా తమ అదృష్టం చెప్పుకోలేనిదని భావిస్తున్నారు. ఒకే రాతి బండరాయితో 33 అడుగుల ఎత్తులో రూపుదిద్దుకున్న ఈ శివలింగం, శిల్పకళా సౌందర్యానికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది.

**మహాబలిపురం నుంచి పుట్టిన అద్భుతం**

తమిళనాడులోని మహాబలిపురం ప్రపంచవ్యాప్తంగా శిల్పకళకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం. ఇదే భూమిపై విరాట్ రామాయణ మందిరం కోసం ప్రతిష్ఠించబోయే ఈ శివలింగం రూపుదిద్దుకుంది. మహాబలిపురంలోని ఒకే ఒక్క భారీ గ్రానైట్ శిలను ఎన్నుకుని, అత్యంత నైపుణ్యంతో, అపారమైన శ్రమతో శిల్పులు దీన్ని చెక్కి సిద్ధం చేశారు. ఈ ఒకే శిల నుంచి పుట్టిన ఈ శివలింగం పరిపూర్ణంగా తీర్చిదిద్దడానికి దాదాపు పది సంవత్సరాల సమయం పట్టింది. శిల్పంలో ప్రతి అంగుళం దైవత్వాన్ని ప్రతిబింబించేలా శ్రద్ధ, శ్రమ సమర్పించిన కళాకారుల ప్రతిభకు ఇది చిరస్థాయిగా నిలిచిపోయే గుర్తింపు.

**బరువు, ఎత్తు, విలువ– ప్రతి అంశం మహత్వమే**

33 అడుగుల ఎత్తుతో, సుమారు 210 మెట్రిక్ టన్నుల బరువుతో ఈ శివలింగం ప్రపంచంలో ఏకశిలా రూపంలో అత్యంత భారీదిగా గుర్తింపు పొందుతోంది. శిల్పానికి సంబంధించిన ఖర్చు మాత్రమే దాదాపు మూడు కోట్ల రూపాయలుగా అంచనా వేయబడింది. ఈ పని ఎంతటి కష్టం, ఎంతటి శ్రమతో సాగిందో ఈ సంఖ్యలే చెబుతున్నాయి.

**దేశాన్ని ఆవలించే మహా ప్రయాణం**

శివలింగం బిహార్‌కు తరలింపు ప్రత్యేక ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని అవసరం చేసింది. 114 టైర్లతో కూడిన భారీ హైడ్రాలిక్ ట్రక్ను ఈ ప్రయాణానికి ప్రత్యేకంగా వినియోగిస్తున్నారు. బరువు, సమతుల్యత, రహదారి పరిస్థితులు, సాంకేతిక భద్రత – అన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఇంజనీర్లు ఈ ప్రయాణాన్ని పర్యవేక్షిస్తున్నారు. మహాబలిపురం నుంచి బిహార్ చేరుకునే వరకు సుమారు 20 నుండి 25 రోజుల సమయం పడుతుందని అంచనా.

ఈ దీర్ఘ ప్రయాణంలో భాగంగా ఆళ్లేగడ్డ హైవేపై శివలింగం కనిపించిన సమయంలో స్థానికులు ఆశ్చర్యంతో ఫోటోలు, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాలలో పంచుకోవడం జరిగింది. ఆ దృశ్యాలు ఆధ్యాత్మికతతో నిండిన అరుదైన క్షణాలుగా మారాయి.

**బిహార్‌లో నిర్మాణం జరుగుతున్న విరాట్ రామాయణ మందిరం**

విరాట్ రామాయణ మందిరం భారతదేశంలోనే కాక ప్రపంచంలో అత్యంత ఎత్తైన దేవాలయాల్లో ఒకటిగా నిర్మాణం జరుగుతోంది. మహవీర్ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చంపారన్ జిల్లా, చాకియా–కేసరియా ప్రాంతంలో ఈ మహత్తరమైన దేవాలయం రూపుదిద్దుకుంటోంది.





ఈ దేవాలయం కంబోడియాలోని 12వ శతాబ్దపు అంగ్కోర్ వాట్ ఆలయం కన్నా మరింత ఎత్తుగా, మరింత వైభవంగా ఉండేలా డిజైన్ చేశారు. అటువంటి ఆధ్యాత్మిక, శిల్పకళా వైభవంతో కూడిన దేవాలయంలో ప్రతిష్ఠించబడబోతోన్న ఈ ఏకశిలా శివలింగం, బిహార్ దేవాలయ చరిత్రలో, భారతీయ సంస్కృతిలో అపూర్వ స్థానాన్ని సంపాదించబోతోంది.


**ఆధ్యాత్మికతను ఆవిష్కరిస్తున్న అరుదైన ఘట్టం**

33 అడుగుల ఎత్తుతో, ఒకే శిలతో తీర్చిదిద్దబడిన ఈ శివలింగం కేవలం శిల్ప సృష్టి మాత్రమే కాదుబీ ఇది భక్తుల ఆరాధనకు నిలువెత్తు చిహ్నం. దీన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రతి ఒక్కరూ దేవుని అనుగ్రహాన్ని పొందినట్లు భావిస్తున్నారు. భారతీయ శిల్పవైభవం, ఆధ్యాత్మికత, సంప్రదాయం. ఈ మూడు ఒకే రూపంలో మన కళ్లముందు నిలిచినట్లుగా ఈ శివలింగం భావోద్వేగాన్ని కలిగిస్తోంది. ఈ మహద్భారమైన రాతి శివలింగం బిహార్ చేరి ప్రతిష్ఠించబడిన తరువాత, అదొక ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా మారడం ఖాయం.

## 'రైతులు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు'



విశాఖ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారాయన. పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి విపత్తుల వలన రైతులు నష్టపోయారని, రైతుల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదుకోలేదన్నారు బొత్స. 'రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు..గత ప్రభుత్వ పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతుల సమస్యలు తీవ్రంగా ఉంటే కేంద్ర ప్రభుత్వంకు లేఖలు రాస్తారా. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేయలేదు. క్వింటా రేటు రూ. 2300 నుంచి రూ. 1500 లకు పడిపోయింది. ప్రభుత్వ దృష్టి విశాఖ భూముల మీద ఉంది. ఎవరికి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని చూస్తుంది. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఇచ్చినప్పుడు ఎందుకు పారదర్శకత పాటించలేదు. కోట్లాది రూపాయల భూములను 99 పైసలకే ఎలా ఇస్తున్నారు.. విశాఖలో భూములను వేలం పెట్టి ఇవ్వాలి. భూములు పేరు చెప్పి దోపిడి చేస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైఎస్ జగన్ పథకాలకు ప్రభుత్వ పెద్దలు పేర్లు మార్చి పబ్బం. గడుపుకుంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ దోపిడీకి విశాఖ అడ్డాగా మారింది. గతంలో భూములు ఇచ్చిన రైతుల సమస్యలు తీరకుండానే అమరావతికి భూసేకరణ అంటున్నారు. చంద్రబాబు ఐదేళ్లలో ఎందుకు భూసేకరణ చేయలేకపోయారు. లులు ఒక పనికిమాలిన సంస్థ. అటువంటి సంస్థకు భూములు ఇచ్చారు. ఇనార్బిట్ మాల్‌కు,లులు సంస్థకు పోలికలే లేదు' అని మండిపడ్డారు.





# ఏడు జిల్లాలకు రెడ్ అలెర్ట్

**● అప్రమత్తంగా ఏపీ ప్రభుత్వం, తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం ● మత్స్యకారులు సముద్రంలో వేట నిషేధం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాలకు దిత్వా తుపాను ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. భారత వాతావరణ విభాగం తాజా హెచ్చరికలతో పాటు సముద్ర స్థితిగతుల మార్పులను పరిశీలించి, వచ్చే 48 గంటలు రాష్ట్రానికి అత్యంత కీలకంగా మారనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తుపాను తీవ్రత పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ తీర ప్రాంతాలునెల్లూరు, తిరుపతి, పుత్తూరు పరిసరాలుతో పాటు రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు మరియు ఈదురుగాలులు నమోదయ్యే అవకాశం ఉన్నందున రెడ్ అలర్ట్ జారీ చేశారు. తీరం వెంట సముద్రం అత్యంత అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తీర ప్రాంతాల్లో అలల ఎత్తు పెరగడం, గాలుల వేగం భారీగా ఉండటం వల్ల ఏ క్షణంలోనైనా ప్రమాద పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటికే జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో సహా అన్ని విభాగాలు అధిక అప్రమత్తతలోకి వెళ్లాయి. తక్కువ ప్రాంతాల్లో నీరు చేరే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉంచబడ్డాయి. ప్రజలు అవసర మైనంత వరకు బయటకు రావద్దని, ప్రత్యేకంగా తీరప్రాంతాల్లో మత్స్యకార గ్రామాల ప్రజలు అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు వేగంగా చేపట్టేందుకు కంట్రోల్ రూములు 24 గంటలు పనిచేస్తున్నాయి. ముందస్తు సూచనలు, వాతావరణ సమాచారం, హెచ్చరికలు ప్రజలకు నిరంతరం అందేలా అన్ని అధికార యంత్రాంగాలు పని చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తుపాను ప్రభావాన్ని తగ్గించే దిశగా అన్ని చర్యలను సమన్వయిస్తూ, ప్రజల ప్రాణాలు–ప్రాపర్టీల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టినట్లు తెలిపింది. ప్రజలు ధైర్యంగా ఉండాలని, అధికారిక సమాచారం తప్ప ఇతర వార్తలను నమ్మవద్దని సూచించింది.



"సహనం అనేది కనిపించని వాటిని విశ్వసించే కళ."
- అర్వెన్ లైస్మర్



"గొప్పతనం చాలా అరుదుగా బిగ్గరగా ఉంటుందిబీ అది స్థిరత్వం ద్వారా గుసగుసలాడుతుంది."
- కేల్ డర్నిన్



"ఒక కల మీరు దానిని మసకబారడానికి నిరాకరించిన క్షణంలోనే నిజమవుతుంది."
- ఎలిరా మోండిస్

# 8,9న పార్లమెంట్ ముట్టడిస్తాం

● కాంగ్రెస్, బీజేపీలు బీసీలను నమ్మించి నయవంచనకు గురి చేశాయి ● మీరు మాకుసర్పంచ్ సీటు ఇవ్వకుంటే, మేము మీ సీఎం సీటు గుంజుకుంటాం ● అఖిలపక్షంతో సీఎం ఢిల్లీకి వెళ్లాల్సిందే, లేకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం ● రిజర్వేషన్లు తగ్గించిన తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ గాంధీ ఏ ముఖంతో వస్తాడో చూస్తం ● శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో పార్లమెంటును ముట్టడించే బాధ్యత కాంగ్రెస్‌దే ● రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించే బాధ్యత బీజేపీదే ● జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రథయాత్ర నిర్వహిస్తాం ● ఫిబ్రవరిలో లక్షలాదిమందితో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తాం ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని నమ్మించి మోసగించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుదని, అసెంబ్లీలో మద్దతిచ్చి కేంద్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వకుండా బీసీలను నయవంచన చేసిన చరిత్ర బిజెపికే దక్కుతుందని, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఫైర్ అయ్యారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన చలో హైదరాబాద్ పిలుపు మేరకు బీసీల రాజకీయ యుద్ధ బేరి మహాసభ హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగింది, ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కదిలి వచ్చారూ బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ శాసన సభ పక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, తెలంగాణ క్రాంతి అధ్యక్షులు పృధ్వి రాజ్ యాదవ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు రాజ్యాధికారం తగ్గకుండా కుట్ర చేస్తున్నారని, బీసీలు సర్పంచ్ లు కాకుండా ఓర్పులను కోర్టులను వేదికలుగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులు బీసీల నోటికాడు ముద్దను లాగేసుకున్నారని ఆయన మండిపడ్డారు. సర్పంచ్ సీటు ఇవ్వని అగ్రకులాల సీఎం సీటు ను గుంజుకుందామని, వచ్చే 2028 ఎన్నికలు బీసీ లు అంత ఐక్యమై రాజకీయ అధికారం సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. 42 శాతం చట్టబద్ధంగా ఇస్తామన్న రిజర్వేషన్లు ఏమో కానీ, గత ఎన్నికలలో కల్పించిన 23% రిజర్వేషన్లు ప్రస్తుతం తగ్గించి 17% కుదించారాని, బీసీలకు రిజర్వేషన్లు అన్యాయం జరిగిందని సాక్షాత్తు బీసీ కమిషన్ సీఎంకు లేక రాసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికైనా బీసీలకు చిత్తశుద్ధి ఉంటే సీఎం ఎత్రుత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని, రాహుల్ గాంధీ ద్వారా శీతాకాల పార్లమెంటు సమావేశం ఆయన డిమాండ్ చేశారు, 42 శాతం రిజర్వేషన్లు తగ్గించి బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరి వైఖరి పై రాహుల్ గాంధీ ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు, రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఏ మొహం పెట్టుకుని ఈసారి తెలంగాణకు పర్యటనకు వస్తారు అని ఆయన నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మొదటి ముద్దాయి అయితే రెండవ ముద్దాయి బిజెపిని, రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు చట్టం చేసినప్పుడు మద్దతు ఇచ్చిన బిజెపి ఢిల్లీలో చట్టం ఆమోదించే బాధ్యత ఉన్నప్పటికీ నేటి వరకు చట్టం ఆమోదించకుండా బీసీలకు ద్రోహం తలపెడుతుందని ఆయన ఆరోపించారు.

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు నెలలుగా రాష్ట్రంలో బీసీలు పోరాడుతున్నారు, ఇక ఢిల్లీ ప్రభుత్వంతో తేల్చుకోవడానికి డిసెంబర్ 8 9 ఢిల్లీలో పార్లమెంటు వేదికగా పోరాటాని ప్రారంభిస్తామని, జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా బీసీల రథయాత్ర నిర్వహించి, ఫిబ్రవరిలో లక్షల మందితో హైదరాబాద్ ను దిగ్బంధిస్తాం అని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ నేతలు సిరికొండ మధుసూదనాచారి, వి శ్రీనివాస్ గౌడ్ లో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఈ దేశంలో ఎవరు సాటి లేరని, నాటిని ఎవరూ కాంగ్రెస్ నుండి నేటి రాహుల్ కాంగ్రెస్ వరకు బీసీలకు ద్రోహం చేశారని, కుక్క తోక వంకర అన్న చందంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బుద్ధి మారలేదని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బిజెపిలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, బీసీల పట్ల ఏమాత్రం వారికి చిత్తశుద్ధి ఉన్న ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల లో బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాజ్యాంగాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించాలని వరి డిమాండ్ చేశారు బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారు ప్రకటించారు. కాగా ఈ మహాసభకు ఫోన్ ద్వారా పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సందేశం అందించారు బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి తన వంతుగా పూర్తి మద్దతు ఉంటుందని, బీసీలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన మోసాన్ని బీసీలు గ్రహించి, ప్రస్తుతం జరిగే సర్పంచ్ ఎన్నికలలో జనరల్ స్థానాలను కూడా బీసీలు బరిలో ఉండి గెలిపించుకొని బీసీల రాజకీయ ఐక్యతను చాటాలని ఈటెల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి జేఏసీ కో చైర్మన్ శేఖర్ సగర, జేఏసీ నేతలు బిటి మల్లయ్య, వీరస్వామి, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి మని మంజరి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, జిల్లాల నరసింహ, ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, వడ్లకొండ వేణుగోపాల్, దాసరి ఉష, డాక్టర్ రూపన రమేష్, మెట్టు బంగారం, జుర్రిగల శ్రీనివాస్, ఎక్కాల దత్తు, నాగుల కనకయ్య, నల్ల సోమ మల్లయ్య, ఈగ శ్రీనివాస్ గౌడ్, తారకేశ్వరి, శివమ్మ, బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగ గౌడ్, ఓయూ జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి, రావులకోల్ నరేష్ ప్రజాపతి, పాలకూరి కిరణ్, తదితరులు ప్రసంగించారు.

# సంవిధాన్ శక్తి రన్

## రాజ్యాంగ స్ఫూర్తిని చాటిన 2 వేల మంది




హైదరాబాద్: హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డు ప్రాంతంలో ఉన్న సంజీవయ్య నేషనల్ పార్క్ నుండి నవంబర్ 30 ఆదివారం ఉదయం 6 గంటలకు "సంవిధాన్ శక్తి రన్" ఘనంగా ప్రారంభమైంది. ఏక్ నయా దిశా ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగింది. దాదాపు 2000 మంది పాల్గొన్న ఈ రన్‌లో 3 కి.మీ., 5 కి.మీ. రెండు కేటగిరీలున్నాయి. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు, విద్యార్థుల నుండి యువత వరకు అందరూ ఉత్సాహంగా పరుగులు పెట్టారు. ఈ రన్ లక్ష్యం కేవలం శారీరక దృఢత్వం కోసం మాత్రమే కాదుబీ ప్రధానంగా యువతలో రాజ్యాంగ హక్కులు, కర్తవ్యాల పట్ల అవగాహన పెంచడం, వాటిని రోజువారీ జీవితంలో అమలు చేయడానికి ప్రేరేపించడం. "మన రాజ్యాంగం %–% మన శక్తి" అనే నినాదంతో ఐక్యత, సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి మూల విలువలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. "ఐక్యతతో వేసే ప్రతి అడుగు న్యాయం, ప్రజాస్వామ్య స్తంభాలను మరింత దృఢపరుస్తుంది" అని నిర్వాహకులు సందేశం ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయ తెలంగాణ హైకోర్టు జస్టిస్ శ్రీ నగేష్ భీమపాకం హాజరయ్యారు. ఇతర గౌరవ అతిథులు బ్రిగేడియర్ సంజయ్ ఠాకూర్, అర్జున అవార్డీ అనూప్ కుమార్ యమ, %ఇుూ% శ్రీ సైదులు, మిసెస్ ఇండియా 2024 డా. ప్రీతి అరిసుమాలి ఉన్నారు. హైకోర్టు న్యాయవాది, ఏక్ నయా దిశా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మోక్ష కళ్యాణ్‌రామ్ ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

అక్షయ కల్ప ఆర్గానిక్, క్వా న్యూట్రీషన్, బైలీ డ్రింకింగ్ వాటర్, రెనోవా హాస్పిటల్స్ వంటి సంస్థలు ఇందులో భాగస్వాములై సేవలు అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ టీ-షర్ట్, ఫినిషర్ మెడల్, డిజిటల్ సర్టిఫికెట్, హైడ్రేషన్-ఎనర్జీ డ్రింక్స్, ఉచిత బ్రేక్‌ఫాస్ట్ అందించారు.

# ఓయూలో రాజ్యాంగ సమాలోచన సదస్సు

● మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుక ● హాజరైన బీసీ మేధావులు ● రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం అవగాహన కోసమే ● మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జి రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ హాలులో భారత రాజ్యాంగ సమాలోచన సదస్సు ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకను నిర్వహిస్తూ రాజ్యాంగ పీఠిక లోని ప్రధానాంశాలను చదివారు. ఈ సందర్భంగా మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగరావు మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి బీసీల హక్కుల కోసం అవకాశాల కోసం చేస్తున్న కృషిని తెలిపారు. నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీ కులాల ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని చైతన్య చేస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. బీసీలకు సామాజిక న్యాయం దక్కే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి తడక యాదగిరి సభఅధ్యక్షత వహించారు.

సదస్సుకు హాజరైన ప్రొఫెసర్ చెన్న బసవయ్య మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్యంలో అనేక కులాలకు ప్రాతినిధ్యం లేదన్నారు. ఎస్సీలను షెడ్యూల్ కాస్ట్ గా గుర్తించినప్పుడు బీసీలను బ్యాక్వర్డ్ క్లాసెస్ గా ఎందుకు పేర్కొన్నారని అన్నారు. బ్యాక్వర్డ్ క్యాస్ట్ లేదా వెనకబడిన కులాలు అని బీసీలను సంబోధించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ రూపం ఎన్నికలు అయితే రాజ్యాంగ సారం ప్రాతినిధ్యం అని పేర్కొన్నారు. ఇప్పుడు బీసీ కులాలకు ప్రాతినిధ్యమే కాకుండా రాజకీయ అధికారం రావాలని ఈ దిశగా బీసీ కులాలలో సహకారం, సర్దుబాటుతో ఐక్యతగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఐదు శాతం ఉన్న ప్రజలకు 10 శాతం రిజర్వేషన్లు 50% పైగా ఉన్న ప్రజలకు 25 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు కోడెపాక కుమారస్వామి మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగంలో సరైన ఆర్టికల్స్ చేర్చకపోవడం వల్ల అన్యాయం జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులాలు అని ఒక వైపు మరోవైపు బీసీలను బ్యాక్ వర్డ్ క్లాసెస్ అని పేర్కొంటూ కుట్ర చేశారని తెలిపారు. ఎస్సీ -ఎస్టీ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడు బీసీల జనాభా ప్రకారంగా రిజర్వేషన్లు ఎందుకు పెట్ట లేదని ఆయన ప్రశ్నించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రవేశపెట్టడమే ఒక కుట్ర కోణంలో జరిగిందన్నారు. ఎవరికి లేని విధంగా బీసీలకు క్రిమి లేయర్ ప్రవేశపెట్టడం కూడా ఒక కుట్రనేని అన్నారు. రాజ్యాంగంలో బీసీ కులాలకు సరైన అధికరణలు చేర్చడం ఒకవైపు లేదా బీసీ కులాల ఓట్లను బీసీ అభ్యర్థులకే వేసుకుని గెలిపించుకోవడం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సామాజిక బాధ్యతగా మన ఆలోచన సాధన సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలు బీసీ కులాల ప్రజలను చైతన్య పరచడంలో ఎంతో దోహదపడుతాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డానపు శ్రీనివాస్ మాట్లాడుతూ చారిత్రకంగా జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో ఉన్నవారికి చిత్తశుద్ధి లేకపోతే బీసీలకు ప్రాతినిధ్యం దక్కదు అన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బీసీ భావజాల వ్యాప్తిని విస్తృతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓయూ సోషియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ షెఫర్డ్ మాట్లాడుతూ బీసీ కులాల ప్రజలను చైతన్య పరచడం కోసం "గో బ్యాక్ టు విలేజెస్" అనే నినాదంతో వారానికి రెండు రోజులైనా విద్యావంతులు, మేధావులు వెళ్లాలని సూచించారు. బీసీల విముక్తితోనే దళితులకు కూడా విముక్తి జరుగుతుందన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీల అస్తిత్వం పై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో పూలే అంబేద్కర్ గ్రంథాలయాలను నెలకు కలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మన ఆలోచన సాన సమితి (మాస్) అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి నగరం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## నాలుగో నుండి జాగృతి జనం బాట కొనసాగింపు

● మేడ్చల్ - మల్కాజిగిరి నుంచి జిల్లాల పర్యటన ప్రారంభం
● ఇప్పటికే 11 జిల్లాల్లో జనంబాట యాత్ర పూర్తి
● జాగృతి పీఆర్వో కామెర నవీన్ కుమార్ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనంబాట యాత్రను డిసెంబర్ నాలుగో తేదీ నుంచి కొనసాగించనున్నారని జాగృతి పీఆర్వో కామెర నవీన్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. అక్టోబర్ 25వ తేదీన నిజామాబాద్ లో కవిత గారు జనంబాట యాత్ర ప్రారంభించారు. మహబూబ్ నగర్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ – హన్మకొండ, నల్గొండ, మెదక్, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి, కామారెడ్డి జిల్లాల్లో యాత్ర పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ రావడంతో గ్రామీణ జిల్లాల్లో యాత్రను నిలిపివేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ లేని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో డిసెంబర్ నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు యాత్ర నిర్వహించనున్నారు. ఈమేరకు తెలంగాణ జాగృతి కార్యాలయం ఆదివారం సవరించిన షెడ్యూల్ ప్రకటించింది. హైదరాబాద్ జిల్లాలో డిసెంబర్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు యాత్ర చేపడుతారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18, 19 తేదీల్లో, గద్వాల జిల్లాలో 21, 22 తేదీల్లో యాత్ర నిర్వహిస్తారు. యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, సూర్యాపేట, సిరిసిల్ల, జనగామ, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, ములుగు, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్, నారాయణపేట, సిద్ధిపేట, మంచిర్యాల జిల్లాలో ఫిబ్రవరి మూడో వారం వరకు యాత్ర కొనసాగిస్తారని, ఈ జనంబాటను విజయవంతం చేయాలని జాగృతి పీఆర్వో కామెర నవీన్ కుమార్ పిలుపు నిచ్చారు.

# మంత్రి కోమటిరెడ్డిపై బీసీల ఆగ్రహం

● రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేపథ్యం బీసీల నిరసనలు ● నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు నియామకంపై ఆరోపణలు ● బీసీలకు పదవి అడ్డుకోవడంపై సర్వత్రా నిరసన ● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఏఐసీసీ అధినేత రాహుల్ హామీ ● జిల్లా అధ్యక్ష పదవికే ఫిర్యాదా? ● పార్టీ పదవులు ఇస్తే అడ్డుకోవడమా? ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నేతలు ● బీసీ నేతను అడ్డుకుంటున్న రెడ్డి మంత్రి ● తెలంగాణ ఉద్యమ నేత పున్న కైలాష్ నేతకు మద్దతిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో ఉద్యమ నాయకుడు బిజినేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తేనే మంత్రి కోమటిరెడ్డి కి నచ్చడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం ఉధతంగా జరుగుతున్న పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి బీసీ నేతకు పదవి ఇవ్వడాన్ని నిరసిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ డిసిసి అధ్యక్ష పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా బీసీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు పున్న కైలాష్ నేతను నియమించారు. డీసీసీ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేత సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. డీసీసీ బాధ్యతల నుంచి కైలాషను తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడిగా తాజాగా నియమితులైన కైలాష్ తనను, తన కుటుంబ సభ్యులను అవమానించే రీతిలో అకారణంగా దుర్భాషలాడిన వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని వెంకటరెడ్డి పేర్కొన్నారు.నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పున్న కైలాష్ నేత సరికాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. డీసీసీ బాధ్యతల నుంచి కైలాషను తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడిగా తాజాగా నియమితులైన పున్న కైలాష్ నేతను తప్పించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు లేఖలు రాశారు. ఆ వీడియోలను, వాటి సమాచారాన్ని సైతం పెన్‌డ్రైవ్‌ల ద్వారా అందజేశారు. కైలాష్ గతంలో తనను ఇలాగే దూషించినా తాను ఏమీ అనలేదని, ఇప్పుడు బాధ్యత కలిగిన పదవిలోకి వచ్చిన తర్వాత కూడా అసభ్యకర పదజాలంతో ఉన్న వీడియోలను వైరల్ చేయించడం తనకు ఆవేదన కలిగించిందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు. కైలాషపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అతడిని డీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పించి, సమర్థులకు అవకాశం ఇవ్వాలని సీఎంకు రాసిన లేఖలో కోరారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ ఎవరిపైనా వ్యక్తిగతంగా కక్ష సాధింపు ధోరణికి పాల్పడలేదని, అయిదుసార్లు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా గెలిచానని, తెలంగాణ కోసం నాడు మంత్రి పదవిని త్యజించానని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ వెంకటరెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావించి ఆవేదన వ్యక్తం చేయగా సీఎం, ఇతర మంత్రులు సముదాయించినట్లు తెలిసింది. కాగా, మంత్రి ఫిర్యాదును సీఎం, పీసీసీ చీఫ్ సీరియస్‌గా తీసుకున్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. డీసీసీ బాధ్యతల విషయంలో ఏం చేయాలనే అంశంపై జిల్లా ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని స్థానికంగా చర్చ సాగుతోంది. పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సందర్భంలో డీసీసీ అధ్యక్ష వ్యవహారంపై రాజకీయ రచ్చ రేగడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మంత్రి వెంకటరెడ్డి స్వయంగా ఫిర్యాదు చేయడంతో ఈ విషయంపై మాట్లాడేందుకు, ప్రస్తావించేందుకు ఇతర నేతలెవరూ సుముఖత చూపలేదు. సీఎం, పార్టీ అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని పేర్కొంటున్నారు. ఈ విషయమై కైలాషను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా తాను మంగళవారం ఉదయం మంత్రి వెంకటరెడ్డిని కలిసి క్షమాపణ కోరానని తెలిపారు. పెద్ద మనసుతో తనను క్షమించాలని, నల్లగొండ జిల్లాలో ఆయన సూచనలు, సలహాల మేరకు పనిచేస్తానని తెలిపానని చెప్పారు.

**మంత్రి కోమటిరెడ్డి కి వ్యతిరేకంగా నిరసన**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం జలదృశ్యం దగ్గర పున్న కైలాష్ నేత నల్లగొండ జిల్లా డిసీసీ పదవి నుంచి తొలగించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. లెటరు ముఖ్యమంత్రి కి పిసిసి ప్రెసిడెంట్ కు ఇవ్వడం జరిగింది. దీనికి నిరసనగా గురువారం పద్మశాలి సమాజం యావత్తు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా నిరసన తెలియజేయడం జరిగినది ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ పి ఎస్ అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగిన, దీనికి రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి కృష్ణ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు కోశాధికారి బింగి నవీన్ అప్పం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాసబత్తిని రాజేశం, అధ్యక్షులు ఏఐవైఎఫ్ చోళ రాజేష్, ప్రధాన కార్యదర్శి ఏఐవైఎఫ్, బొమ్మ నరేందర్, (వారసుగుడా పద్మశాలి సంఘం అధ్యక్షులు) , విశ్వనాథం, ఎర్రగుంట శ్రీనివాస్, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, ధ్రువ కుమార్ అశ్విన్, బింగి కృష్ణ, నారాయణ, కృష్ణమూర్తి, గుండు సుధాకర్, అంబర్ పేట నర్సింగ్ రావు, అధ్యక్షులు ఏలిగేటి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి భోగ కోటేశ్వర్, కోశాధికారి మల్లేశం సలహాదారులు నారా రాజ్ కుమార్ వల్లభ కృష్ణ గాడి పల్లి పాల్గొన్నారు.

**రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి బీసీలు రెడీ**

నల్గొండ జిల్లా డిసీసీ అధ్యక్ష పదవి నుండి పున్న కైలాస్ నేతను తొలగించాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ తులాల్లో ప్రధాన కులాలను ముదిరాజ్, గౌడ, యాదవ, పద్మశాలి, మున్నూరు కాపు కులాలతో పాటు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల నుండి పున్న కైలాస్ నేతకు పూర్తి మద్దతు లభిస్తుంది. త్వరలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిసింది. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు మంత్రి కోమటిరెడ్డి వ్యవహార శైలికి నిరసన వ్యక్తం చేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒకవైపు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నిస్తున్న తరుణంలో పున్న కైలాస్ నేతను అవమానించిన మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ పున్న కైలాష్ నేతకు పూర్తి మద్దతు ఇవ్వాలని తెలుస్తుంది. ఒకవేళ బీసీలు ఐక్యంగా అగ్రకులాలకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభిస్తే కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలమని చెప్పక తప్పదు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ వారసునికి అవమానమా?**

తొలి విడత తెలంగాణ ఉద్యమ నేత మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మలి విడత తెలంగాణ ఉద్యమంలో సైతం పాల్గొన్నారు. అయితే గత ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జలదృశ్యం ప్రాంతంలో ఆవిష్కరించారు. అప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వర్ధంతి కార్యక్రమాలతో పాటు యూనివర్సిటీకి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం విశేషం. అయితే మల్లి విడత తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాన్ని నడిపిన పున్న కైలాష్ నేత 2014లో తెలంగాణ ఇచ్చినందుకు కృతజ్ఞతగా కాగ్రెస్ పార్టీలో చేరారు. అయితే పున్న కైలాష్ నేతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మక నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కట్టబెట్టింది. దీంతో బడుగు బలహీన వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆ జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీ నేతకు డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వడంపై ఫిర్యాదు చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నేతలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తొలి విడత, మలి విడత ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన తీరును తెలంగాణ సమాజం హర్షం వ్యక్తం చేసింది. అయితే ఆయన చివరకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంతవరకు పదవి అనుభవించనని ప్రకటించి 1969 లోనే తన మంత్రి పదవికి త్యాగం చేశారు. అప్పటి నుండి ఆయనకు తెలంగాణ ప్రజల్లో పూర్తి సానుభూతి ఉంది. అయితే బాపూజీ అడుగుజాడల్లో ఉద్యమంలో కొనసాగిన పున్న కైలాష్ నేత కు ప్రజల్లో సానుకూల వాతావరణం ఉంది. మరోవైపు బాపూజీ అభిమానులు సైతం కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ తరుణంలో మంత్రిపై నిరసన వ్యక్తం అవుతుంది.

## తెలంగాణ లీడర్ షిప్ అవార్డు దక్కించుకున్న నందిత




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ లీడర్ షిప్ అవార్డ్స్ 2025 లో భాగంగా గ్లోబల్ మార్కెటింగ్ అడ్వర్టైజింగ్ గ్రూప్ నాయకులు నందిత కు అవార్డు వరించింది. హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో ఆమెకు అవార్డను బహుకరించారు. వివిధ విభాగాల్లో అవార్డులు అందిస్తున్న క్రమంలో ప్రత్యేకంగా ఆమె స్ట్రాటజిక్ విజనరీ గ్రోత్ ఓరియెంటెడ్ మార్కెటింగ్ లీడర్ విభాగంలో అందించారు. మార్కెటింగ్, పరిశోధన బ్రాండ్ బిల్డింగ్‌లో రెండు దశాబ్దాల అనుభవంతో నందిత తన వ్యూహాత్మక భాగస్వామ్యాలను పొందుతూ డేటా–ఆధారిత ఆలోచన, సృజనాత్మకతను చూపుతూ వస్తోంది. అంతే కాకుండా వ్యాపార వృద్ధిని పెంపొందించేందుకు అనేక సూచనలు చేస్తు వచ్చింది. ముఖ్యంగా ఆమె ట్రాక్ రికార్డ్ బీ2బీ, మరియు బి2 సీ డొమైన్‌లను విస్తరించే కొత్త బ్రాండ్ గురించి తెలియజేస్తు వచ్చింది. తద్వారా వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రారంభించడం , స్కేలింగ్ చేయడం, రాబడి పెరుగుదల, వారి వారి మార్కెట్ విస్తరణ కు తీసుకోవాల్సిన అంశాలను తెలియజేస్తు వచ్చింది. ఆ విధంగా "మార్కెటింగ్‌లో లీడర్‌షిప్" పొందేలా తెలియజేస్తు ఒక ప్రత్యేకమైన నామినీగా నందిత నిలిచింది. వ్యాపార ఫలితాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజ హితానికి చేయాల్సిన కార్యక్రమాల గురించి కూడా వివరిస్తు వస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ లీడర్ షిప్ అవార్డ్స్ 2025 లో కు ఎంపిక కావడం విశేషం.కాగా ఆమెను వేరు చేసేది కేవలం వ్యూహాత్మక అమలు మాత్రమే కాదు, ఆమె నాయకత్వ తత్వశాస్త్రం ఆమె తక్షణ వ్యాపార ప్రాధాన్యతలతో దీర్ఘకాలిక బ్రాండ్ నిర్మాణాన్ని సమతుల్యం చేస్తుంది, నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహిస్తుంది, బృందాలకు స్ఫూర్తినిస్తుంది మరియు మార్గదర్శకత్వం చేస్తుంది మరియు వ్యూహాత్మక ప్రయోగాల సంస్కృతిని ప్రోత్సహిస్తుంది. ఆమె అనిశ్చితిలో కూడా స్పష్టమైన నిర్ణయం తీసుకోవడాన్ని ప్రదర్శిస్తుంది, మారుతున్న మార్కెట్ డైనమిక్స్‌కు త్వరగా అనుగుణంగా ఉంటుంది మరియు సంక్లిష్టతను తన జట్లకు స్పష్టమైన దిశలో అనువదిస్తుంది. ఆమె పని వ్యాపార ఫలితాలకు మాత్రమే పరిమితం కాదు: ఆమె ఆలోచనాత్మకమైన, నైతిక బ్రాండ్–నిర్మాణానికి కట్టుబడి ఉంది – ప్రామాణికత, స్థిరత్వం మరియు బాధ్యతాయుతమైన వృద్ధితో వాణిజ్య విజయాన్ని సమతుల్యం చేస్తుంది. ఆమె కొత్త ఉత్పత్తి శ్రేణి కోసం గో–టు–మార్కెట్ ప్లాన్‌ను రూపొందించినా లేదా సామాజిక ప్రభావంతో సమలేఖనం చేయబడిన బ్రాండ్ చొరవను ప్రారంభించినా, ఆమె తాదాత్మ్యం, ఉద్దేశ్యం మరియు స్పష్టతతో ముందుకు సాగుతుంది. ఆమె వ్యూహాత్మక దృష్టి, స్థిరమైన పనితీరు, జట్లను నడిపించే సామర్థ్యం మరియు కొలవగల వృద్ధిని అందించడం – వినియోగదారుల సత్యం మరియు నైతిక బ్రాండింగ్‌లో స్థిరంగా ఉంటూనే – నందిత "మార్కెటింగ్‌లో లీడర్‌షిప్" కోసం ఒక ప్రత్యేకమైన నామినీగా నిలుస్తోంది.

సూర్య స్పోర్ట్స్
సూర్య
విజయవాడ
సోమవారం
1 డిసెంబర్ 2025


# తొలి వన్డేలో భారత్ ఉత్కంఠ విజయం



- కింగ్ కోహ్లీ సెంచరి
- రోహిత్ శర్మ, కెప్టెన్ కేఎల్ రాహుల్ అర్ధశతకాలు
- ఈ మ్యాచ్‌లో 57 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడిన రోహిత్
- అఫ్రిది కంటే 100 ఇన్నింగ్స్‌లు వేగంగా ఈ ఘనత సాధించిన హిట్‌మ్యాన్

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్లో టీమిండియా అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. రాంచీలోని జేఎస్సీఏ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బ్యాటర్లు పరుగుల వరద పారించారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (135) అద్భుత శతకంతో కదం తొక్కగా, సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మ (57), కెప్టెన్ కేఎల్ రాహుల్ (60) బాధ్యతాయుతమైన అర్ధశతకాలతో రాణించారు. దీంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకోగా, భారత ఇన్నింగ్స్కు ఆశించిన ఆరంభం లభించలేదు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (18) దూకుడుగా ఆడే క్రమంలో నాలుగో ఓవర్లోనే ఔటయ్యాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, మరో ఓపెనర్ రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ను చక్కదిద్దాడు. వీరిద్దరూ సఫారీ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో రోహిత్ 51 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57 పరుగులు చేసి కీలక భాగస్వామ్యానికి పునాది వేశాడు. రెండో వికెట్కు వీరిద్దరూ కలిసి 136 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.రోహిత్ ఔటైన తర్వాత వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) తక్కువ స్కోర్లకే వెనుదిరిగడంతో భారత్ కాస్త తడబడినట్లు కనిపించింది. అయితే, క్రీజులో పాతుకుపోయిన విరాట్ కోహ్లీ.. కెప్టెన్ కేఎల్ రాహుల్తో కలిసి మరోసారి ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. కోహ్లీ తన క్లాస్ బ్యాటింగ్తో అలరించి 120 బంతుల్లో 11 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి భారత స్కోరును 300కు చేరువ చేశాడు. మరోవైపు, కేఎల్ రాహుల్ 56 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 60 పరుగులు చేసి బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో రవీంద్ర జడేజా (20 బంతుల్లో 32) మెరుపులు మెరిపించడంతో టీమిండియా భారీ స్కోరు సాధించగలిగింది.దక్షిణాఫ్రికా బౌలర్లు భారత బ్యాటర్ల ధాటికి తేలిపోయారు. మార్కో యన్సెన్, నాంద్రే బర్గర్, కార్బిన్ బాష్, ఒట్నీల్ బార్ట్మన్ తలా రెండు వికెట్లు పడగొట్టినప్పటికీ, ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. స్పిన్నర్ ప్రెనెలన్ సుబ్రాయెన్ వికెట్ తీయకుండా 73 పరుగులు ఇచ్చాడు. టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ మరోసారి తన బ్యాటింగ్ పవర్ ఏంటో చూపించాడు. రాంచీ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో అద్భుత శతకంతో కదం తొక్కాడు. మైదానం నలువైపులా క్లాస్ షాట్లతో అలరించిన కోహ్లీ, సఫారీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ మ్యాచ్లో ఆరంభం నుంచే పూర్తి ఆత్మవిశ్వాసంతో కనిపించిన అతను, 112 బంతుల్లో 11 ఫోర్లు, 7 భారీ సిక్సర్ల సహాయంతో 132 పరుగులు చేసి క్రీజులో కొనసాగుతున్నాడు. కోహ్లీ వీరవిహారంతో టీమిండియా భారీ స్కోరు దిశగా పయనిస్తోంది.ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్కు దిగిన భారత్కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (18) దూకుడుగా ఆడే క్రమంలో త్వరగా ఔటయ్యాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ను చక్కదిద్దాడు. వీరిద్దరూ సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ముఖ్యంగా రోహిత్ శర్మ (57) కేవలం 51 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో వేగంగా అర్ధశతకం పూర్తి చేశాడు. ఈ జోడి రెండో వికెట్కు 136 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది.అయితే, రోహిత్ ఔటైన తర్వాత భారత్ వెంటవెంటనే వికెట్లు కోల్పోయింది. రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో జట్టుపై కాస్త ఒత్తిడి పెరిగింది. ఈ క్లిష్ట సమయంలో విరాట్ కోహ్లీ తన అనుభవాన్నంతా ఉపయోగించి మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్ (19 బ్యాటింగ్)తో కలిసి మరో కీలక భాగస్వామ్యాన్ని నిర్మించాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఏమాత్రం సంయమనం కోల్పోకుండా తన క్లాస్ బ్యాటింగ్తో స్కోరు వేగాన్ని కొనసాగించాడు.దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్మన్ రెండు వికెట్లు తీయగా, మార్కో యన్సెన్, నాంద్రే బర్గర్ చెరో వికెట్ పడగొట్టారు. ప్రస్తుతం 40 ఓవర్లు ముగిసేసరికి భారత్ 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. కోహ్లీ క్రీజులో ఉండటంతో టీమిండియా భారీ స్కోరు సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.

# రోహిత్ సిక్సర్ల వరల్డ్ రికార్డ్

టీమిండియా దిగ్గజ బ్యాటర్ రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్గా ప్రపంచ రికార్డు సాధించాడు. ఈ క్రమంలో పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిన్ అఫ్రిది పేరిట ఉన్న రికార్డును హిట్మ్యాన్ బ్రేక్ చేశాడు. సౌతాఫ్రికాతో ఆదివారం నాటి తొలి వన్డే సందర్భంగా రోహిత్ శర్మ ఈ ఘనత సాధించాడు. మూడు వన్డేల సిరీస్లో భాగంగా సొంతగడ్డపై ప్రొటిస్ జట్టుతో రాంచి వేదికగా తొలి మ్యాచ్లో.. టాస్ ఓడిన భారత్ మొదట బ్యాటింగ్కు దిగింది . ఓపెనర్ యశస్వి జైస్వాల్ (18) నిరాశపరచగా.. మరో ఓపెనర్ రోహిత్ శర్మ నిలకడగా ఆడుతూ వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు.

ఈ క్రమంలో రోహిత్కు తోడైన వన్డౌన్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆది నుంచే దూకుడు ప్రదర్శించాడు. వీరిద్దరు అదరగొట్టడంతో పవర్ ప్లేలో (10 ఓవర్లు) భారత్ వికెట్ నష్టానికి 80 పరుగులు సాధించింది.

తద్వారా వన్డే వరల్డ్కప్-2023 తర్వాత వన్డేల్లో తొలి పది ఓవర్లలో మొదటిసారి ఈమేర అత్యధిక స్కోరు సాధించింది. ఇక రోహిత్- కోహ్లి స్థాయికి తగ్గట్లు చెలరేగడంతో డ్రింక్స్ విరామ సమయానికి (16 ఓవర్లలో) మరో వికెట్ నష్టపోకుండా 122 పరుగులు సాధించింది.

రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు : రోహిత్ శర్మ 36 బంతుల్లో 45, కోహ్లి 44 బంతుల్లో 45 పరుగులతో క్రీజులో నిలిచారు. ఇక భారత ఇన్నింగ్స్ 15వ ఓవర్లో ప్రొటిస్ స్పిన్నర్ సుబ్రేయన్ రంగంలోకి దిగగా.. అతడి బౌలింగ్లో తొలి రెండు బంతుల్లో రోహిత్ వరుసగా సిక్సర్లు బాదాడు.

ఈ క్రమంలోనే వన్డేల్లో తన 352వ సిక్సర్ను రోహిత్ నమోదు చేశాడు. తద్వారా పాకిస్తాన్ మాజీ ఆటగాడు షాహిద్ అఫ్రిది (351 సిక్సర్లు) పేరిట ఉన్న వన్డే సిక్సర్ల రికార్డును రోహిత్ బ్రేక్ చేశాడు. అనంతరం రోహిత్ 57(51 బంతుల్లో) పరుగుల వద్ద మార్కో జాన్సెన్ బౌలింగ్లో ఎల్బీగా వెనుగదిరిగాడు.

కోహ్లి అర్ధ శతకం : మరోవైపు... కోహ్లి అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. కార్బిన్ బాష్ బౌలింగ్లో వరుసగా రెండు సిక్సర్లు బాది కెరీర్లో 76వ వన్డే ఫిఫ్టీ సాధించాడు. ఈ క్రమంలోనే 26 ఓవర్లలో టీమిండియా రెండు వికెట్ల నష్టానికి 182 పరుగులు స్కోరు చేసింది. కాగా 57 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రోహిత్ మార్కో యాన్సెన్ బౌలింగ్లో లెగ్ బిఫోర్ వికెట్గా వెనుదిరిగాడు. మొత్తంగా 51 బంతులు ఎదుర్కొన్న హిట్మ్యాన్ ఇన్నింగ్స్లో ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి.



# మాంచెస్టర్ సిటీని రక్షించిన ఫోడెన్



ప్రీమియర్ లీగ్ టైటిల్ ఛాలెంజర్స్ లీడ్స్ పై 3-2 తేడాతో రెండు గోల్స్ ఆధిక్యంలో ఉండటంతో ఫిల్ ఫోడెన్ మాంచెస్టర్ సిటీని అవమానాల నుంచి తప్పించగా, టోటెన్ హామ్ బాస్ థామస్ ఫ్రాంక్ శనివారం ఫుల్ హామ్ చేతిలో 2-1 తేడాతో ఓడిపోవడంతో సమస్యలు పెరిగాయి. ఎతిహాద్ స్టేడియంలో జరిగిన రెండవ అర్ధభాగం పతనం తర్వాత పెప్ గార్డియోలా జట్టు టైటిల్ రేసులో మరింత పట్టు కోల్పోయే ప్రమాదంలో ఉంది. ఫోడెన్ మరియు జోస్కో గ్వార్డియోల్ విరామానికి ముందు సిటీని రెండు ఆధిక్యంలోకి నెట్టారు, కానీ మూడవ స్థానంలో ఉన్న లీడ్స్ డొమినిక్ కాల్వర్ట్-లెవిన్ మరియు లూకాస్ న్మెచా ద్వారా తిరిగి దెబ్బలు తిన్నారు. ఫోడెన్ ఒక ఉత్కంఠభరితమైన విజయాన్ని సాధించాడు, ఇది సిటీని రెండవ స్థానానికి చేర్చింది, ఆదివారం మూడవ స్థానంలో ఉన్న చెల్సియాకు ప్రయాణించే లీడర్స్ ఆర్సెనల్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి ఉంది.గత వారాంతంలో న్యూకాజిల్ మరియు మంగళవారం బేయర్ లెవర్కుసేన్పై వరుస ఓటముల తర్వాత ఇది చాలా అవసరమైన విజయం."ఇది ఉపశమనం కలిగించింది" అని గార్డియోలా అన్నారు. "మొదటి అర్ధభాగంలో ఆట పరిపూర్ణంగా లేదు కానీ మాకు ఉన్న అవకాశాలతో అది ముగిసిపోవాలి."ఫుట్బాల్ భావోద్వేగాలు. మేము రెండవదాన్ని అంగీకరించాము మరియు మేము ఒక స్టెప్-అప్ చేసిన తర్వాత. చివరికి అది ఫిల్ యొక్క నాణ్యత."ఐదు సంవత్సరాలలో సిటీ తన ప్రచారాన్ని చెత్తగా ప్రారంభించింది మరియు గార్డియోలా నాయకత్వంలో వారి రెండవ చెత్తగా ఉంది.కానీ ఫోడెన్ బార్ నుండి క్లోజ్-రేంజ్ స్ట్రైక్ కొట్టడంతో వారు ముందుకు కదలడానికి కేవలం 59 సెకన్లు మాత్రమే తీసుకున్నారు.సిటీ యొక్క చక్కని ప్రారంభానికి లీడ్స్కు సమాధానం లేదు మరియు గ్వార్డియోల్ 25వ నిమిషంలో నికో ఓ'రైల్లీ హెడర్ నుండి ట్యాప్-ఇన్తో ఆతిథ్య జట్టును పూర్తిగా నియంత్రణలో ఉంచినట్లు కనిపించింది. 49వ నిమిషంలో సిటీ ఏరియాలో మాథ్యూస్ నూన్స్ ఇచ్చిన దారుణమైన పాస్ను పౌన్స్ చేసిన తర్వాత బెంచ్ నుండి వచ్చిన తర్వాత కాల్వర్ట్-లెవిన్ తక్షణ ప్రభావం చూపాడు, క్లినికల్ ఫినిషింగ్తో లోటును తగ్గించాడు.68వ నిమిషంలో లీడ్స్ జట్టును సమం చేసింది - కాల్వర్ట్-లెవిన్పై గ్వార్డియోల్ చేసిన ఫౌల్కు లభించిన న్మెచా పెనాల్టీని - జియాన్లుయిగి డోనరుమ్మ సేవ్ చేశాడు, ఫార్వర్డ్ రీబౌండ్ నుండి కోలుకునే ముందు గోల్ చేశాడు.ఇన్ ఆట ముగిసే సమయానికి, గార్డియోలా ఊపిరి పీల్చుకోవడంతో ఫోడెన్ తెలివిగా ఆ ప్రాంతంలో ఐస్-కూల్ ఫినిషింగ్ కోసం స్థలం కల్పించాడు.స్పర్స్ స్లయిడ్ టోటెన్హామ్ హాట్స్పూర్ స్టేడియంలో, ఫ్రాంక్ బృందం వినాశకరమైన ఆరంభాన్ని ఇచ్చింది, కెన్నీ టెట్ ఫుల్హామ్ను ఆధిక్యంలోకి నెట్టాడు, హ్యారీ విల్సన్ అద్భుతమైన స్ట్రైక్ గోల్ కీపర్ గుగ్లియెల్మో వికారియో చేసిన విపత్కర తప్పిదానికి శిక్ష విధించింది.టోటెన్హామ్ను హాఫ్ టైమ్లో తిట్టారు మరియు విరామం తర్వాత మహమ్మద్ కుడస్ ఒకదాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, చివరి విజిల్ వద్ద మరిన్ని తిట్టారు.అన్ని పోటీలలో వారి చివరి 13 ఆటలలో కేవలం మూడు విజయాలతో, టోటెన్హామ్ 10వ స్థానానికి పడిపోయింది.సీజన్ ప్రారంభ వారాంతం నుండి టోటెన్హామ్ హోమ్ లీగ్ విజయం సాధించలేదు, ఈ సీజన్లోని అన్ని పోటీలలో వారి అభిమానుల ముందు వారి 10 మ్యాచ్లలో నాలుగు మాత్రమే గెలిచింది.వికారియోను ఎగతాళి చేసిన అభిమానులను ఫ్రాంక్ విమర్శిస్తూ ఇలా అన్నాడు: "మా అభిమానులు అతనిని ఎగతాళి చేయడం నాకు నచ్చలేదు. వారు నిజమైన టోటెన్హామ్ అభిమానులు కాలేరు ఎందుకంటే మైదానంలో ఉన్నప్పుడు అందరూ ఒకరినొకరు ఆదరిస్తారు మరియు మేము ప్రదర్శన ఇవ్వడానికి మా వంతు కృషి చేస్తాము."మ్యాచ్ తర్వాత వారు అరుస్తూ ఉండటం నాకు బాగానే ఉంది, సమస్య లేదు, కానీ సమయంలో కాదు. నా అభిప్రాయం ప్రకారం అది ఆమోదయోగ్యం కాదు."న్యూకాజిల్ బాస్ ఎడ్డీ హోవ్ 48వ పుట్టినరోజును హిల్ డికిన్సన్ స్టేడియంలో ఎవర్టన్పై 4-1 తేడాతో ఓడించి జరుపుకుంది.ఏప్రిల్ 7 తర్వాత తొలి అవే లీగ్ విజయం హోవ్కు సరైన బహుమతి, మాలిక్ థియావ్ కేవలం 52 సెకన్ల తర్వాత లూయిస్ మిలే కార్నర్ నుండి ఇంటికి హెడ్ చేయడంతో అతని జట్టు పేలుడు ఆరంభం చేసింది. 49వ నిమిషంలో సిటీ ఏరియాలో మాథ్యూస్ నూన్స్ ఇచ్చిన దారుణమైన పాస్ను పౌన్స్ చేసిన తర్వాత బెంచ్ నుండి వచ్చిన తర్వాత కాల్వర్ట్-లెవిన్ తక్షణ ప్రభావం చూపాడు, క్లినికల్ ఫినిషింగ్తో లోటును తగ్గించాడు.68వ నిమిషంలో లీడ్స్ జట్టును సమం చేసింది - కాల్వర్ట్-లెవిన్పై గ్వార్డియోల్ చేసిన ఫౌల్కు లభించిన న్మెచా పెనాల్టీని - జియాన్లుయిగి ఈ సీజన్లో ప్రీమియర్ లీగ్లో ఇది అత్యంత వేగవంతమైన గోల్.వారి మునుపటి నాలుగు అవే ఆటలలో ఓడిపోయిన న్యూకాజిల్, 25వ నిమిషంలో మళ్ళీ నెట్ కొట్టింది, ఎవర్టన్ గోల్ కీపర్ జోర్డాన్ పిక్ఫోర్డ్ మిలే షాట్ను తన దారుణమైన సేవ్ ప్రయత్నాన్ని దాటడానికి అనుమతించాడు.నిక్ వోల్టెమేడ్ 45వ నిమిషంలో పిక్ఫోర్డ్ను చీకీ చిప్తో మూడు గోల్స్ చేశాడు.థియావ్ 58వ నిమిషంలో హెడర్ కొట్టడం ఎవర్టన్ జట్టును మరింత కష్టాల్లోకి నెట్టగా, కియెర్నాన్ డ్యూస్బరీ-హాల్ 70వ నిమిషంలో అద్భుతమైన గోల్ కొట్టడం డేవిడ్ మోయెస్ జట్టుకు పెద్దగా ఊరట కలిగించలేదు.బ్రెంట్ఫోర్డ్ స్ట్రైకర్ ఇగోర్ థియాగో ఈ సీజన్లో 11 లీగ్ గోల్స్ సాధించాడు, అతని డబుల్ గోల్ పశ్చిమ లండన్లో రెండవ స్థానంలో ఉన్న బర్న్లీపై 3-1 తేడాతో విజయం సాధించింది. స్టేడియం ఆఫ్ లైట్లో బోర్న్మౌత్ను 3-2 తేడాతో ఓడించి రెండు గోల్స్ వెనుకబడిన తర్వాత సండర్ల్యాండ్ నాల్గవ .

# హైదరాబాద్‌లో ఐఎస్ఆర్ఎల్ రేసింగ్




ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ (ఐఎస్ఆర్ఎల్) పోటీలకు హైదరాబాద్ వేదిక అవుతోంది. డిసెంబర్ 6 గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఐఎస్ఆర్ఎల్ రౌండ్ 2 రేసింగ్ నిర్వహిస్తారు. దీనికి సంబంధించి పోస్టర్ను శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఎస్ఆర్ఎల్ వ్యవస్థాపకులు, నిర్వాహకులు అయిన ఇషాన్ లోఖండే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలి ఫ్రాంచైజీ బేస్డ్ రేసింగ్ లీగ్ అయిన సూపర్ క్రాస్ రేసింగ్ తెలంగాణలో జరగడం ఇదే మొదటిసారి. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కూడా దీనికి హాజరు కానుండటం విశేషం. ఐఎస్ఆర్ఎల్ నిర్వహణకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా తాము ప్రోత్సహిస్తున్న వివిధ క్రీడా, పర్యాటక కార్యక్రమాల్లో భాగంగా దీనిని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పలు అంతర్జాతీయ రేసర్లు పాల్గొంటున్న ఈ ఈవెంట్కు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. ఆసక్తి గల అభిమానులు బుక్ మై షో ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఐఎస్ఆర్ఎల్ ఫైనల్ రేసు డిసెంబర్ 21న కోల్కతాలో జరుగుతుంది.

# హాకీ ఫైనల్లో భారత్



టోర్నీ ఆసాంతం సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన భారత పురుషుల హాకీ జట్టు... సుల్తాన్ అజ్లాన్ షా కప్ టోర్నమెంట్ ఫైనల్కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్లో భారత జట్టు 14-3 గోల్స్ తేడాతో కెనడాపై విజయం సాధించింది. జుగ్రాజ్ సింగ్ నాలుగు గోల్స్తో జట్టు భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మరో మ్యాచ్లో బెల్జియం 5-1 గోల్స్ తేడాతో న్యూజిలాండ్పై విజయం సాధించింది. ఆదివారం బెల్జియంతో భారత్ ఫైనల్లో తలపడనుంది. చివరి పోరులో భారత జట్టు అదరగొట్టింది. జుగ్రాజ్ సింగ్ (12వ, 26వ, 39వ, 50వ నిమిషాల్లో) నాలుగు గోల్స్తో విజృంభించగా... రాజిందర్ (10వ, 24వ నిమిషాల్లో), అమిత్ రొహిదాస్ (15వ, 46వ నిమిషాల్లో), అభిషేక్ (57వ, 59వ నిమిషాల్లో) డబుల్ గోల్స్తో ఆకట్టుకున్నారు. నీలకంఠ శర్మ (4వ నిమిషంలో), దిల్ప్రీత్ సింగ్ (25వ నిమిషంలో), సెల్వం కార్తీ (43వ నిమిషంలో), సంజయ్ (56వ నిమిషంలో) తలా ఒక గోల్ చేశారు. కెనడా తరఫున బ్రెండన్ గురాలిక్ (11వ నిమిషంలో), మాథ్యూ సార్మెంటో (35వ నిమిషంలో), సిద్ధు (55వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. మ్యాచ్ ఆరంభమైన నాలుగో నిమిషంలోనే నీలకంఠ శర్మ గోల్ కొట్టడంతో భారత జట్టు ఆధిక్యంలో నిలిచింది. మంచి ఆరంభం దక్కించుకున్న భారత జట్టు అదే జోరు కొనసాగిస్తూ... తొలి క్వార్టర్ ముగిసే సరికి మరో రెండు గోల్స్ బాదింది. అదే సమయంలో కెనడా జట్టు కూడా బోణీ కొట్టడంతో తొలి క్వార్టర్ ముగిసేసరికి భారత్ 3%-%1తో ముందంజలో నిలిచింది. సీనియర్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లతో బరిలోకి దిగిన టీమిండియా... రెండో క్వార్టర్లోనూ జోరు కొనసాగించింది. రాజిందర్, జుగ్రాజ్, దిల్ప్రీత్ గోల్స్ చేయడంతో రెండో క్వార్టర్ ముగిసే సరికి భారత్ 7%-%1తో ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. మూడో క్వార్టర్లో కెనడా తరఫున ఒక గోల్ నమోదు కాగా... భారత్ తరఫున జుగ్రాజ్ మూడో గోల్ సెల్వం కార్తి ఒక గోల్ చేశారు.

# కలర్ పార్ట్‌నర్‌గా ఏషియన్ పెయింట్స్

**భారత క్రికెట్ పురుషులు, మహిళల దేశీయ క్రికెట్‌తో ఎంఓయు**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశవ్యాప్తంగా క్రికెట్ జోష్ శిఖరాలను తాకుతున్న వేళ ఏషియన్ పెయింట్స్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత క్రికెట్కు అధికారిక కలర్ పార్ట్నర్గా ఏషియన్ పెయింట్స్ ఎంపికైంది. మూడేళ్ల ఈ భాగస్వామ్యంలో భాగంగా భారత్లో జరిగే పురుషులు, మహిళల దేశీయ క్రికెట్ సిరీస్లన్ని కలిపి 110 పైగా మ్యాచ్లను కవర్ చేయనుంది. ఈ భాగస్వామ్యంతో ఏషియన్ పెయింట్స్ తన క్రికెట్ యాత్రను మరింత బలపరుస్తోంది. దశాబ్దాలుగా భారతీయల ఇళ్లలోని రంగులు సృజనాత్మకత, భావోద్వేగాలను ప్రతిష్టాత్మక వేడుకగా మారుస్తున్న ఏషియన్ పెయింట్స్ తన రంగుల ప్రస్థానాన్ని మరింతగా క్రికెట్కు విస్తరిస్తోంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ , సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ క్రికెట్ వన్ బిలియన్ హృదయాలను ఏకం చేస్తుందన్నారు. ఆ స్ఫూర్తిని సజీవంగా ఉంచే బీసీసీఐతో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆ విధంగా బీసీసీఐతో మా భాగస్వామ్యం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోందన్నారు. భారతీయుల క్రికెట్ హృదయాల్లోనే రంగుల ప్రపంచాన్ని తీసుకు రావడానికి, అధికారిక కలర్ పార్ట్నర్గా చేరడం మరువలేని అనుభూతి అని తెలిపారు. ఆ విధంగా క్రీడాభిమానులు, వినియోగదారులతో మరింత అర్థవంతమైన అనుబంధాలను సృష్టించడానికి ఎదురు చూస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బీసీసీఐ ప్రతినిధి దేవజిత్ సైకియా మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం క్రికెట్ గ్రౌండ్లో, డిజిటల్ ప్లాట్ఫారమ్లలో అనేక ఆసక్తికర కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మరింత చైతన్యం రేపనుందన్నారు. ఈ వినూత్న ఫ్యాన్డ్యామ్ భారీ స్థాయిలో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపనుందన్నారు. ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశంలో రంగులు, డిజైన్ ఆవిష్కరణకు ఏషియన్ పెయింట్స్ ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా మైదానంలో వెలుపల ఒక బిలియన్ భారతీయులతో బ్రాండ్ అనుబంధాన్ని మరింత బలపరుచుకునే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

suryachitramagazine@gmail.com

సూర్య
విజయవాడ
సోమవారం
1 డిసెంబర్ 2025



సూర్య సినిమా

# పెరిగింది వయసే... అందం అస్సలే తగ్గలే...!

సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ అనేది ఒక్కోసారి కొన్ని ఏళ్లకే పరిమితం అవుతుంది. కానీ, కొందరు హీరోయిన్స్ ఉన్నారు. వయసు పెరుగుతున్నా వారి ఫేమ్, గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు. అద్భుతమైన నటన, డ్యాన్స్‌తో పాటు, కాలానికి అతీతమైన అందంతో ఈ తరం హీరోయిన్స్‌కి సైతం గట్టి పోటీ ఇస్తున్నారు. 90ల నుంచి ఇప్పటిదాకా తమ నటనతో, స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆడియన్స్‌ని ఇంప్రెస్ చేస్తూనే ఉన్నారు. బాలీవుడ్‌లో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్న ఆ బ్యూటీస్ లిస్ట్ చూద్దాం.













49 ఏళ్ల వయసులోను ఐశ్వర్య రాయ్ బచ్చన్ అందం మాటల్లో వర్ణించలేం. మిస్ వరల్డ్ (ప్రపంచ సుందరి) కిరీటం నుంచి మొదలైన ఆమె ప్రయాణం ఇప్పటికీ కొనసాగుతోంది. ఆమె కేవలం బాలీవుడ్‌లోనే కాదు. సౌత్ ఇండియన్ సినిమాల్లోను ఇంపార్టెంట్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ముఖ్యంగా, 'పొన్నియిన్ సెల్వన్' సిరీస్‌లో ఆమె పోషించిన నందిని పాత్ర ఆమెకు మరింత క్రేజ్ తెచ్చిపెట్టింది.

50 ఏళ్లు దాటినా, మాధురీ దీక్షిత్ జోరు ఏమాత్రం తగ్గలేదు. డ్యాన్స్, ఎమోషన్స్, యాక్టింగ్ స్కిల్స్‌లో ఈ తరం యంగ్ హీరోయిన్స్‌ని సైతం డామినేట్ చేసే సత్తా ఆమె సొంతం. 90ల్లో ఆమె ఇన్ఫ్లుయెన్స్ ఒక రేంజ్‌లో ఉండేది. ఇప్పటికీ మాధురీ సిల్వర్‌స్క్రీన్‌పై, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లో తన టాలెంట్‌ను ప్రూవ్ చేసుకుంటూనే ఉంది.

52 ఏళ్ల టబు, ఇప్పటికీ బాలీవు డ్‌లో మంచి డిమాండ్ ఉన్న నటి. లేడీ ఓరియెంటెడ్ రోల్స్ సైతం ఆమెను వెతుక్కుంటూ వస్తాయి. ముఖ్యంగా, హిందీ 'దృశ్యం 2' సినిమాలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి.

40ల్లో ఉన్న ప్రియాంక చోప్రా కెరీర్ గ్రాఫ్ ఇంకా పైకి ఎగురుతూనే ఉంది. హాలీవు డ్‌లో ఇప్పటికే చాలా సక్సెస్‌ఫుల్ ప్రాజెక్ట్స్ చేసింది. ఆమె ప్రొఫెషనల్ జర్నీ ఇంకా పీక్‌కి చేరలేదనే ఆమె అభిప్రాయం. గ్లోబల్ స్టార్‌గా ఆమె పేరు మారుమోగుతోంది.

47 ఏళ్ల వయసులోనూ సుస్మితా సేన్ స్క్రీన్ అట్రాక్షన్ తగ్గలేదు. మిస్ యూనివర్స్ (విశ్వ సుందరి) కిరీటం గెలిచిన ఆమె, వ్యక్తిగత జీవితంలో హెల్త్ ఇష్యూస్‌తో, రిలేషన్‌షిప్ సమస్యలతో పోరాడినా, ఆమె తన నటనతో, ఆటిట్యూడ్‌తో ఎప్పుడూ ఆకట్టుకుంటూనే ఉంటుంది. 'ఆర్య' వెబ్ సిరీస్ ఆమె కెరీర్‌కి కొత్త టర్న్ ఇచ్చింది.

90ల్లో స్టార్ హీరోయిన్‌గా అలరించిన రాణీ ముఖర్జీ ఇప్పటికీ తన పవర్ ఏంటో చూపిస్తోంది. ఆమె నటించిన 'మిసెస్ చటర్జీ వర్సెస్ నార్వే' సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది. కథలో ఉండే ఎమోషనల్ గ్రిప్‌ను తన నటనతో చాలా బాగా చూపించారని విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె చిరునవ్వుకు అభిమానులు ఇప్పటికీ ఫిదా అవుతూనే ఉన్నారు.

42 ఏళ్ల వయసులోనూ కరీనా కపూర్ చాలా వైబ్రెంట్‌గా ఉంది. కెరీర్ చాలా బాగా సాగుతోంది. పెద్ద స్క్రీన్‌పై అద్భుతమైన నటనతో పాటు, సోషల్ మీడియాలో తన వర్కౌట్ వీడియోలను పంచుకుంటూ ఫిట్‌నెస్ ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తుంది.

50 ఏళ్లకు చేరువైనా శిల్పా శెట్టి సినిమాల్లో, కొత్త ప్రాజెక్ట్‌లోనూ నిలకడగా ఉంది. త్వరలో వెబ్ సిరీస్‌ల ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి రెడీ అవుతుంది. ఆమె విజయం, ఉత్సాహం వయసుతో పాటు తగ్గకపోవడం ఆమె డైనమిజాన్ని చెబుతోంది. ఫిట్‌నెస్ విషయంలో ఆమె ఒక బెంచ్‌మార్క్ సెట్ చేసింది.

# 6నెలలు కనిపించని ప్రభాస్... అసలు ట్విస్ట్ ఇదే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పుడు పలు భారీ సినిమాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. తన చేతిలో ప్రస్తుతం 'కల్కి 2898 ఎడి', 'రాజా సాబ్' వంటి బడా ప్రాజెక్టులు ఉన్నాయి. అయితే, ఈ మధ్యనే అభిమానులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ 'స్పిరిట్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో అధికారికంగా అనౌన్స్ అయ్యింది. ఈ కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటి నుంచీ సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. మరి ఈ సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తుండగా, ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభాస్ ఒక షాకింగ్ స్టెప్ తీసుకున్నట్టు ఇప్పుడు సినీ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది.

వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం, 'స్పిరిట్' సినిమాలోని తన పాత్రకు సంబంధించిన లుక్ కోసం ప్రభాస్ సుమారు 6 నెలల పాటు బయట కనిపించకూడదు అని నిర్ణయించుకున్నారట. ఈ వార్త బయటకు రాగానే అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. సాధారణంగా హీరోలు సినిమా షూటింగ్‌ల మధ్య ఇతర ఈవెంట్లలో, ప్రైవేట్ వేడుకల్లో కనిపిస్తుంటారు. కానీ, ఒక పాత్ర కోసం ఏకంగా 6 నెలల పాటు ప్రజా సమక్షంలో కనిపించకుండా ఉండటం అనేది చాలా అరుదైన, కఠినమైన నిర్ణయం.

ఈ నిర్ణయం వెనుక ప్రధానంగా సందీప్ రెడ్డి వంగా విజన్ ఉందని అందరికీ తెలిసిందే. సందీప్ తన సినిమాల్లో హీరోలను చాలా ప్రత్యేకమైన, మునుపెన్నడూ చూడని విధంగా చూపించడంలో దిట్ట. 'స్పిరిట్' కోసం కూడా ప్రభాస్ లుక్‌ను చాలా స్పెషల్‌గా, విభిన్నంగా డిజైన్ చేశాడని, ఆ లుక్ పర్ఫెక్షన్ కోసం ప్రభాస్ ఈ త్యాగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా గత సినిమాలు చూస్తే.. ఆయన తన హీరోలకు ఇచ్చే మేకోవర్ ఎంత ప్రత్యేకంగా ఉంటుందో అర్థమవుతుంది. 'అర్జున్ రెడ్డి'లో విజయ్ దేవరకొండ, 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్స్‌ను వంగా డిజైన్ చేసిన తీరు అద్భుతం. ఇప్పుడు ప్రభాస్‌కు కూడా ఒక స్పెషల్ లుక్‌ను లాక్ చేశాడట. ఆ లుక్‌కు సంబంధించిన సస్పెన్స్, దాని కోసం ప్రభాస్ తీసుకున్న ఈ స్టెప్ అభిమానుల్లో సినిమాపై మరింత ఉత్కంఠను పెంచుతోంది.



ప్రభాస్ తన కెరీర్ ప్రారంభం నుంచీ పాత్రల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతారని తెలిసిందే. 'బాహుబలి' కోసం ఏళ్ల తరబడి ఒకే సినిమాకు అంకితమవ్వడం, దాని కోసం దేహాన్ని మార్చుకోవడం చూశాం. ఇప్పుడు 'స్పిరిట్' కోసం 6 నెలల పాటు బయట కనిపించకుండా ఉండాలనే నిర్ణయం అతని పాత్ర పట్ల డెడికేషన్, వృత్తి పట్ల అంకితభావానికి నిదర్శనం.

'స్పిరిట్' సినిమా ఒక పూర్తిస్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఒక పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. సందీప్ రెడ్డి వంగా మార్క్ ఇంటెన్స్ మేకింగ్, ప్రభాస్ స్టార్‌డమ్ కలిస్తే, ఈ సినిమా ఒక సరికొత్త అనుభూతిని అందిస్తుందని భావిస్తున్నారు. ఈ '6 నెలల అజ్ఞాతవాసం' అనే వార్త సినిమాకు సంబంధించిన క్రేజ్‌ను మరింత పెంచింది. ప్రభాస్ లుక్ ఎలా ఉండబోతోంది, సందీప్ రెడ్డి వంగా విజన్ ఏంటి అనే దానిపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# క్యూట్ లుక్స్‌లో ఇస్మార్ట్ బ్యూటీ



హిట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆమె లేటెస్ట్ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ సోషల్ మీడియాను షేక్ చేయడంలో ముందువరుసలో ఉంటుంది ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్. ఎంతో అందంగా రెడీ అయి లేలేత ప్రాయాన్ని కెమెరాలో బంధించి ఆ ఫోటోలను తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేస్తూ నిత్యం ట్రెండ్ అవుతూ ఉంటుంది. అలా ఆమె షేర్ చేసిన ఫొటోల్లో అందాల నిధిని చూసి కుర్రకారు రెచ్చిపోతుంటారు. ఈ అందాన్ని, లేలేత ప్రాయాలు చూసి ఎంజాయ్ చేసేవారు బోలెడంత మంది. ప్రస్తుతం ఆమె ఫొటోస్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమా ఛాన్సుల కోసం తెగ కష్టపడుతున్న ఈ అందాల నిధి.. రీసెంట్ గా పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన హరిహర వీరమల్లు సినిమాతో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ప్రస్తుతం మారుతీ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రాబోతున్న రాజాసాబ్ సినిమాలో కూడా నటిస్తోంది. మోడలింగ్ ద్వారా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత సినిమాల్లో అడుగుపెట్టింది నిధి అగర్వాల్. 2017లో 'మున్నా మైఖేల్' అనే హిందీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆ తర్వాత 'సవ్యసాచి' సినిమాతో టాలీవుడ్ గడప తొక్కింది. నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమా ఆశించిన ఫలితం రాబట్టనప్పటికీ నిధి అందం, అభినయానికి తెలుగు ప్రేక్షక లోకం ఫిదా అయింది. దీంతో దర్శకనిర్మాతల కన్ను ఆమెపై పడింది. ఆ తర్వాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసి ఊహించని రేంజ్ లో క్రేజ్ కొట్టేసింది ఈ సోయగాల బుట్ట. ఈ మూవీ సక్సెస్ తో నిధి ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది. అయితే ఆ తర్వాత సినీ ఆఫర్స్ వచ్చినప్పటికీ ఆమె కెరీర్ పెద్దగా టర్న్ తీసుకోలేదు. దీంతో కెరీర్ పట్ల చాలా శ్రద్ధ తీసుకుంటూనే.. సోషల్ మీడియాలో కూడా తన అందాలతో హంగామా చేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది నిధి. నిధి అందాల ప్రవాహానికి సోషల్ మీడియా షేక్ అవుతోంది. అమ్మడి ఫొటోస్ వచ్చాయంటే చాలు నెటిజన్లు తెగ షేర్ చేసుకుంటున్నారు. అలా సినిమాల్లో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది ఈ ఇస్మార్ట్ బ్యూటీ. ఇప్పుడైతే ఈ భామ ఆశలన్నీ రాజాసాబ్ సినిమాపైనే ఉన్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044